ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 17, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- IV నంబరు --4

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 26

## FRIDAY, THE 17th MARCH, 2006

**12 L.A. VI S. VOL-- IV No. - 4**

**26 - Phalgun, 1927 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా.(శ్రీమతి) కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**( ఆరవ సమావేశము : ఇరవైరెండవరోజు )**
**శుక్ర వారము, మార్చి 17, 2006**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** స్వల్ప వ్యవధి ప్రశ్నలు

**4.** జీరో అవర్

**5.** అర్జీల సమర్పణ

**6.** సంతాప ప్రతిపాదన

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కాసుగంటి లక్ష్మీనరసింహా రావు గారి మృతి పట్ల

**7.** సభాసమక్షంలో ఉంచిన పత్రము

**8.** ప్రభుత్వ బిల్లులు

**1.** **2006,** ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయాధార సహకార సంఘాల (సవరణ) బిల్లు

**2.** **2006,** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకారసంఘాల (తాత్కాలిక నిబంధనలు) సవరణ బిల్లు

**3.** **2006,** ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి (రెండవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

**9.** సభా కార్యక్రమము

**10.** లఘు చర్చ

శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపై (కొనసాగింపు)


----------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri Ch. Rajeswara Rao Garu and others regarding failure of the Government in providing infrastructure to deliver speedy justice to the common man with particular reference to comments made by the Hon'ble Court is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the problems of anganwadi workers in the State is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the suicides of farmers due to lack of remunerative prices to the agricultural produce is disallowed.

4. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the steps to be taken for opening the toddy shops in municipal areas for the benefit of toddy tappers in the light of judgment of High Court quashing the G.O. 767 is disallowed and the last

5. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding renovation and repairs of all bus stands and providing 30 new buses to Koratla and Metpalli Bus depots of Metpalli Constituency is also disallowed.

We will go on to the question hour.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్సుకు సంబంధించిన సమస్య. ఆ అమ్మలే అధికారం ఇచ్చింది. మాటలలో అంటున్నారు పైసలు పెంచుతామని. పైసలలో మాత్రం పెంచడం లేదు.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): టమేటాకు సంబంధించింది. అది చాలా పండి పోయింది. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారు నష్టపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): గీత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. హైకోర్టు షాపులను తెరిపించమని తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ మీరు వినిపించుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ : సమస్యలు అన్నీ బాగానే ఉన్నాయి. కానీ అందరూ సంయమనం పాటించాలి. All the Adjournment Motions have been disallowed. Members are requested to kindly cooperate. Nomula Narsimhaiah Garu, Chada Venkat Reddy Garu, Today is Non Official day. Do not waste time. Every minute is precious for you.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : సభ స్పందించడం లేదు. దయచేసి తమరు ప్రభుత్వానికి ఆదేశించండి. ఈ అంశాలపై చర్చ పెట్టమనండి.

MR. SPEAKER : All the issues are important. Five Adjournment Motions have been given. After question hour, we will sort it out.

(INTERRUPTIONS)

You can raise the matter in Zero Hour. Chada Venkat Reddy Garu, you raise the matter in Zero Hour.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, రాబందులు, కొండంచిలువలుగా నిద్రపోతున్నారు. చట్ట సభలను తప్పు పట్టే పరిస్థితి రాకూడదు. కాబట్టి సమస్యలను చర్చించి వాటిని పరిష్కరించాలి.

మిష్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డి గారూ ఈ రోజు శుక్ర వారం, నాన్ అఫిషియల్ డే. ఎన్నో ఇష్యూలు ఉన్నాయి. మీరు క్వశ్చన్ అవర్ పూర్తి కానీయండి. మీరు చెప్పే అంశాలన్నింటినీ జీరో అవర్‌లో మెన్షన్ చేయండి.

(అంతరాయం )

( తెలుగు దేశం పార్టీ సభ్యులు సభలో తమ సీట్లలో నిలబడి ఈ కింది ప్ల కార్డులు ప్రదర్శించారు.
మన బడా బాబులు రాబందులు . విచారణలో ఉన్న కేసులపై తప్పు వ్యాఖ్యానాలా? )

MR. SPEAKER : All the Adjournment Motions have been disallowed. We have to complete that. . There are lot of issues. Yes, Minister for Municipal Administration.

(INTERRUPTIONS CONTINUED)

Kindly cooperate now. Today we have lot of agenda. First hour is question hour. Nothing more.

( అంతరాయం)

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, మాకు చర్చించేందుకు అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER : You give me a notice under different rule. I will examine it.

Five Adjournment Motions have been disallowed. Chada Venkat Reddy Garu, Nomula Narsimhaiah Garu, you can raise it in the Zero Hour. Keshav Garu, you give me a notice under different rule. I will examine it. Kishan Reddy Garu, you raise it in Zero Hour. Komireddi Ramlu Garu, you can raise that matter in Zero Hour.

That I will ensure. Kindly cooperate. You have already lost ten minutes' time.

MR. SPEAKER : You can raise the matter through a notice or in Zero Hour. You give me a notice under different rule. I will examine it.

Keshav Garu, you please come and meet me. You give me a notice. I will definitely examine it.

(INTERRUPTIONS CONTINUED)

ఉ.8.40

(అంతరాయం)

ఇది ఏమి లేదని కాదు కదా మీకు, you can bring it to the notice of the House under a different rule, under a different form and under a different provision. చెప్పాను కదా మీకు , జీరో అవర్, మీకు దీనిపైన చర్చ కావాలంటే, I request all of you to kindly cooperate. మీరు ఇక్కడకు వచ్చారు, మాట్లాడడానికి , చర్చించడానికి, You

can make a mention in the zero hour. తప్పనిసరిగా మీకు మార్గాలు చూపించాను కదా? నేను చెప్పాను మీకు, అడ్జెర్నమెంటు మోషన్సు డిస్‌ఎలౌ అయిన తరువాత ఇప్పుడు అది టేకప్ చేయమంటే ఎలా వుంటుంది, you give me a notice. మీరు ఈ విధంగా సమయాన్ని కోల్పోతారు. Zero Hour is your option. I will allow it. మీరు చెప్పే ఏ మాట కూడా రికార్డుకు రావడం లేదు. డిస్‌ఎలౌ చేశాము, అవునండీ మీరు ఏ అంశాన్ని అయితే మాట్లాడాలని అనుకున్నారో నేను మీకు మార్గాలు చెప్పాను. You can raise it in the zero hour. It is your time. You are losing time. ఈ విధంగా వుంటే ఏది రాదు, ఇప్పుడు మనం ఈ విధంగా సమయం కోల్పోయి మళ్లీ సమయం లేదంటే ఎలా వుంటుంది. You meet me in my chambers. I will suggest as to what are the ways out. ఫస్టు జీరో అవరో, 10,12 కొశ్చన్స్ ఇంపార్టెంటు క్వొశ్చన్స్ ఉన్నాయి. ప్రశ్నలు గురించి మాట్లాడండి మీరు, దాంట్లో అనేక సబ్జెక్ట్సు అనేక డిపార్టుమెంట్సు కవర్ అవుతాయి. I have told you the options available. Demands have already been moved. Demands are already under consideration. చంద్రబాబునాయుడుగారు సబ్జెక్టులోకి వద్దు . I request you to kindly cooperate.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు, ఫైనాన్సు మినిష్టర్‌గారు ఇక్కడ ఉన్నారు. మీ ఇద్దరు ఆలోచించవలసింది, హైకోర్టు ఫస్టు టైమ్ కాదు, చాలా సార్లు కామెంటు చేశారు. అది కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వలేదని, రిసోర్‌సెస్ ఇవ్వలేదని............................

మిస్టర్ స్పీకర్: ఒకసారి చైర్ డిస్‌ఎలౌ చేసిన తరువాత మీరు టేకప్ చేస్తే మళ్లీ చర్చగా మారుతుంది. I am sorry. I have made it very clear. All the five subjects are important. You cannot take up a discussion on that. The House has to be run through a proper forum.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రాజ్యాంగంలో కోర్టులు ఒకసారి కాదు , చాలా సార్లు , ఈ రోజు దానిని బేస్ చేసుకొని ఒక స్టేట్‌మెంటు ఇవ్వమనండి ప్రభుత్వాన్ని.

మిస్టర్ స్పీకర్: 5 అడ్జెర్న్‌మెంటు మోషన్సు వచ్చాయి, అవునండి 5 అడ్జెర్నమెంటు మోషన్సు డిస్‌ఎలౌ అయినాయి. ఒకసారి సబ్జెక్టులోకి వెళ్లకూడదని నేను చెప్పాను. మీరు మాట్లాడాలని అనుకొంటే డిఫరెంటు రూల్, డిఫరెంట్ ప్రొసీజర్లో రండి All are important. What is this? It cannot be allowed like that. Once the Chair disallows the Adjournment Motion, it cannot be allowed. It has to come under a proper rule. అల్టిమేట్‌గా డిస్కషన్‌కు రావాలి, మేము

మెన్షన్ చేసి కూర్చొంటాము అంటే ఏట్ల? We cannot go on like this. ఇప్పుడు చైర్ చెబితే కూడా సెన్సిటీవ్‌గా చూడాలండి మీరు, చైర్ నుంచి ఎంత క్లియర్‌గా చెప్పాను మీకు,మీరు సబ్జెక్టులోకి వెళ్లకూడదు, మీరు హౌస్‌లో ఆర్డర్ రిస్టోర్ అవడానికి ఏదన్నా సలహా ఇవ్వండని చెప్పాను. దాంట్లో మాట్లాడాలి కాని మీరు అడ్జెర్నమెంటు మోషన్ గురించి, you kindly understand. You are losing the direction of the whole thing. మీరు మాట్లాడాలి అంటే ఒక మెన్షన్ చేస్తే అయ్యేది కాదు కదా? దానిని చర్చించాలి, ప్రతి ఒక్క సబ్జెక్టు చర్చించాలి, చర్చలు అంటే, మీరు ఈ విధంగా చేస్తే ఇంకా 12 రోజులు అవుతుంది జనార్ధనరెడ్డిగారు అడ్జెర్నమెంటు మోషన్ డిస్‌ఎలౌ అయినాయి, ఒకసారి అడ్జెర్నమెంటు మోషన్ డిస్ అలౌ అయినది. ఆ సబ్జెక్టు మాట్లాడడానికి స్కోప్ వుండదు. స్కోప్ ఎక్కడ వుంటుంది. మీరు డిఫరెంటు నోటీస్ ఇచ్చి ఆ నోటీస్ క్రింద మాట్లాడడానికి అవకాశం వుంటుంది. ప్రతి ఒక్కరు అడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చి, మెన్షన్ చేస్తా అంటే అది ఒక రూల్ కాదు, సాంప్రదాయం కాదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ బడ్జెటు సమావేశాలు ప్రారంభమైన దగ్గర నుంచి ఒకసారి తమరు వెనక్కి వెళ్లి చూడండి. ప్రతి నిత్యం అడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చే సంపూర్ణమైన హక్కు వారికి వున్నది. పరిశీలించి తమరు ఎలౌ, డిస్‌ఎలౌ మీ పరిధిలో

ఉన్నటువంటి అంశం . మీరు డిస్‌ఎలౌ చేసిన తరువాత దానిపైన ఎదన్నా ఒక మాట ప్రస్తావన చేసి డిస్‌ఎలౌ చేశారు, అది ఇంకో రూపంలో రప్పించడానికి అవకాశం కల్పించమని కోరేటటువంటి హక్కు వారికి వుంటుంది. ప్రతి రోజు ఇది ఒక నిత్య కార్య క్రమంగా శాసన సభ సమావేశము కాగానే ప్రశ్నోతరాల సమయం . అయితే ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాలకు జవాబులకు అవకాశం లేకుండా అనేకమైనటువంటి విషయాలు ప్రస్తావన చేస్తున్నారు. ప్రస్తావనలో ఒకరిని మించి ఒకరు అవనేకమైనటువంటి అంశాలు ఉన్నాయి, ప్రజాప్రాదాన్యత కల్గిని అంశాలు ఉన్నాయి. దానిని మేము ఏమి అభ్యంతరం పెట్టడంలేదు. తమరు నోటీస్ చేస్తున్నారు. వాళ్లు అందరు ఎన్ని వ్యాఖ్యలు చేస్తున్నా ప్రతి వ్యాఖ్యకు జవాబు చెప్పేటటువంటి సమాచారం మా దగ్గర ఉన్నా ఎందుకు మౌనంగా ఉంటున్నాము అంటే సభను నడుపుకోవాలి, మాటకుమాట అంటే వేడి పెరిగి సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గుతుంది. ఇది మర్యాద కాదు. ఓ.కె. ఏదో పాపం కొంచెము ఆవేదనలో ఉన్నారు. 2 సంవత్సరాలు అయిపోయింది, మా అధికారం పోయి, కనుక ఆవేదనలో ఉండి.

(అంతరాయం)

హైకోర్టు మిమ్మల్ని కర్ర కాల్చి నిలువున, అడ్డంగా ఎన్నో వాతలు పెట్టింది. ఎన్నోసార్లు వాతలు పెట్టింది, ఆ రోజు మీరు పరిపాలనలో ఉన్నప్పుడు కర్ర కాల్చి ఒంట్లో ఖాళీ లేకుండా వాతలు పెడితే చుర్రుమని కూడా అనిపించకుండా వ్యవహరించిన మీరు, ఇవ్వాళ హైకోర్టు చెప్పిన దానికి స్పందన లేదంటారా?

ఉ8.50

ప్రతిరోజు వారికి మైకు కావాలి. రైతులపట్ల వారికి సానుభూతి లేదు, గీత కార్మికులపట్ల సానుభూతి లేదు. ప్రజా సమస్యలపట్ల చర్చ చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీసి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలనే భావన లేదు. సభకు అడ్డం తగలవద్దని వారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. వారికి అక్కర్లేకపోతే 5 నిమిషాలుచూసి సభా కార్యక్రమాలు ప్రారంభించలేకపోతే సభను ఎడ్‌జర్న్ చేయండి. మాకు సంఖ్యాబలం ఉంది కాబట్టి సభను నడుపుకుంటామని అనటంలేదు. వారు కూడా సహకరిస్తేనే నడుపుకుందాము. సభ నడవక్కర్లేదు, మా తరహా ఇంతే అంటే మమ్మల్ని ఏమి చేయమంటారు?

MR. SPEAKER : Let us go to the question hour.

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER : I have made it very clear. నేను ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ డిస్‌ఎలౌ చేసిన తరువాత మాట్లాడతామంటారు. మాట్లాడితే ఏవో ప్రొవొకేషన్స్ వస్తుంటాయి. నేను సబ్జక్ట్‌లోకి వెళ్లకూడదని చెప్పాను. అయినప్పటికీ అటువైపునుండి, ఇటువైపునుండి ఏవో అంటారు. అందుకనే restrain పాటించమని చెబుతున్నాను. This is what happens every day. I am sorry. Yes. Again, this is what is happening. ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలౌ చేసిన తరువాత ఆయా సబ్జక్ట్స్ డిస్కస్‌చేయటానికి డిఫరెంట్ ఆప్షన్స్ చూపించాను. Ultimately, it will lead to this. This cannot be allowed. మీరు లేవనెత్తే అంశాలు వేరే పద్ధతుల్లో చర్చించటానికి అవకాశం ఉన్నది. You kindly avail it.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): రోశయ్యగారు ఎట్లా మాట్లాడుతున్నారో చూడండి.

మిస్టర్ స్పీకర్: రోశయ్యగారు మాట్లాడినా, చంద్రబాబునాయుడుగారు మాట్లాడినా Chandrababu Naidu Garu, whoever goes into the subject will create pandemonium. It is not allowed. What is this? It cannot be done.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ……………………. (అంతరాయం)

MR. SPEAKER : Narsimhaiah Garu, the issue is very clear. There is no need for any opinion on this. ప్రశ్నోత్తరాల సమయం ప్రశ్నలకే వినియోగించాలి. I request the Members to kindly cooperate. We will go on to the question hour. ఇప్పుడు దీంట్లో ఏమి యాంబిగ్విటీ లేదు. I am advising the Members. No more on this. Only question hour.

(INTERRUPTIONS)

You are losing your time. Kindly cooperate. If you want question hour, I will continue. Otherwise, I will not. Shankar Rao Garu, on the question...

(INTERRUPTIONS)

First hour is meant for question hour.

DR. P. SHANKAR RAO (Shadnagar) : Is there any proposal to increase the EMD money from the present rate to at least ten times as the cost of the land is increased more than 100 times?

(INTERRUPTIONS FROM SRI NOMULA NARASIMHAIAH)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ................................ (అంతరాయం)

MR. SPEAKER : First hour is question hour. I request all the Members to go back to resume their seats. Yes, Nomula Narasimhaiah Garu, what is your appeal?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇక ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఒకవైపునుండి ఎల్లంపల్లి ఫైల్స్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. అది రావటానికి వీలుకావటంలేదు. కోర్టు ఈరోజు వారికి చెప్పారు. గతంలో ఎప్పుడూ వీరికి చెప్పనట్లుకాకుండా ప్రవర్తించకుండా ముందు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈరోజు ఫ్రైడే, నాన్ అఫిషియల్ బిజినెస్ ఉంటుంది. వారు ఒకటి అంటే వీరు నాలుగు అంటారు. వీరు, వారు అనుకుంటూ పోతుంటే సభ సజావుగా సాగదు. అందుకనే మా బాధను అర్థంచేసుకోవాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వీలైతే గవర్నమెంట్‌ను ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. గవర్నమెంట్ ముందుకువచ్చి ఒక స్టేట్‌మెంట్ ఇస్తే సంతోషం, లేకపోతే స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వమనండి. హైకోర్ట్ విషయం ఒక్కసారే కాదు చాలాసార్లు రావటం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. కనీసం ఒక్క స్టేట్‌మెంట్ లేకపోతే స్పెషల్ మెన్షన్ ఇవ్వమనండి. రెండవ విషయం ఏమంటే నోముల నర్సింహయ్యగారు చెప్పినట్లు నిన్న కూడా ఆ సమస్యను బయటే పరిష్కారం చేశారు. అదే సమస్యను సభలోనే పరిష్కరించినట్లయితే సభ సజావుగా నడిచేది. మా మెంబర్స్ మీవద్దకు వచ్చారు. రోశయ్యగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ప్రతిరోజు మీరు ఎప్పుడు వీలైతే అప్పుడు హౌస్ ఎడ్జర్న్ చేసుకుని పోతున్నారు. సమావేశాలు జరపటానికి, హౌస్ నడపటానికి మీకు ఇష్టంలేదు. మిమ్మల్ని కోరేదేమంటే మధ్యాహ్నం లంచ్ ఎరేంజ్ చేయండి, అసెంబ్లీ కంటిన్యూ చేయండి, ఎల్లంపల్లి ఇష్యూ ఈరోజు పూర్తిచేయండి. కనీసం పూర్తిచేస్తామనైనా గవర్నమెంట్‌ను చెప్పమనండి.

MR. SPEAKER: It is the responsibility of everyone. We will go to the Question Hour. Shankar Rao Garu, on the question...

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హైదరాబాదులో హుడా వారు ప్లాట్లు వేలం వేయుట

ప్రశ్న నెం. 200(4524)

సర్వశ్రీ పి. శంకర రావు, శ్రీ కె. వెంకట రెడ్డి (నల్గొండ), మల్ రెడ్డి రంగా రెడ్డి (మలక్‌పేట), శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్)–గౌరవ నీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలోని భూములను హుడా వేలం వేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, గత అయిదు సంవత్సరాలలో వేలం వేసిన ప్లాట్ల వివరాలు ఏమిటి? ఆ ప్లాట్ల నుండి వసూలు అయిన మొత్తం ఎంత?

ఇ) హైదరాబాదులోని 200 ప్లాట్లను వేలం వేయాలని హుడా అధికార వర్గాలు ఉద్దేశిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ ) అయితే, ఆ ప్లాట్లు ఉన్న ప్రాంతాల వివరాలు ఏమిటి? ఈ ప్లాట్లను వేలం వేయడానికి రూపొందించిన విధి విధానాలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగా రావు ):**

అ) అవునండీ.

ఆ) గత అయిదు సంవత్సరాలలో హుడా 827 ప్లాట్లను వేలం వేయడం జరిగింది. ఆ వివరాలు.

| | |
|---|---|
| తనషా నగర్ | 27 |
| నల్లగండ్ల | 299 |
| తెల్లాపూరి | 155 |
| నెక్‌నంపూర్ | 97 |
| చిత్రా లేఅవుట్ | 55 |
| అసిఫ్‌నగర్ న్యూ లేఅవుట్ | 07 |
| హుడా హైట్స్ అండ్ ఎన్‌క్లేవ్ | 43 |
| మియాపూర్, రామచంద్రాపురం | 49 |
| హుడా ట్రేడ్ సెంటరు | 18 |
| నందగిరి హిల్స్ | 77 |

పైన పేర్కొన్న ప్లాట్లను వేలం వేయడం ద్వారా రూ. 156.98 కోట్ల మొత్తాన్ని వసూలు చేయడమయింది. రూ. 355.44 కోట్ల మొత్తం ఇంకా అందవలసి ఉంది.

ఇ) లేదండీ.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అయితే, లోగడ కూడ వేలం వేసిన ప్లాట్లను, వేలం సీలు వేసిన కొటేషను ప్రాతిపదిక ద్వారా నిర్వహించడం జరిగింది.

DR. P. SHANKAR RAO : Is there any proposal to increase the EMD money from the present rate to ten times at least as the land rates have gone up more than 100 times in twin cities? The second one, whoever gets the auction order, they should deposit at least 25% of the total money the same day. Is there any proposal by the HUDA and the Government for the BPL people and the middle class people and for the Government employees?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో హుడా భూములు వేసిన విషయం వాస్తవమేనా? అయినచో గత 5 సంవత్సరాలలో వేలం వేసిన ప్లాట్స్ వివరాలు ఏమిటి? దీనిద్వారా వచ్చిన మొత్తం ఎంతంటే సరైన సమాధానం ఇవ్వలేదు. ఇక్కడ హుడాకు కేవలం రూ.156 కోట్లు మాత్రమే వచ్చాయనే విషయం చెప్పారు. హుడా అంటే హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి. హైదరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధిచేయటానికి ఉద్దేశించబడిన సంస్థ ఇది. రంగారెడ్డి జిల్లాలోని వేల కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను ఈ హుడాకు అప్పచెప్పటం జరిగింది. హుడాకు అప్పచెప్పినప్పటికీ అభివృద్ధిచేస్తే సంతోషపడతాము. రంగారెడ్డి జిల్లాలోని భూములన్నింటినీ ఈ హుడాకు అభివృద్ధిపేరిట ఇస్తే జరుగుతున్నది ఏమిటి? కొన్ని మునిసిపాలిటీలలో మంచినీరు కూడా లేవు, రోడ్లు లేవు, పార్క్‌లు లేవు. రంగారెడ్డి జిల్లాలోని మునిసిపాలిటీలలో అధ్వాన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. అది రోజురోజుకు పెరుగుతున్న ప్రాంతం. హుడాకు భూములు ఇవ్వటంలో మాకు అభ్యంతరం లేదు. హుడాకు వేల కోట్ల రూపాయలు పోతుంటే కనీసం వందల కోట్లు అయినా మా మునిసిపాలిటీలలో అభివృద్ధిపేరిట ఖర్చుపెట్టాలి. ఇదేదో ఒకటి, రెండు సంవత్సరాలలో జరిగింది కాదు. గత 5 సంవత్సరాలనుండి జరుగుతోంది. ఈ భూముల అమ్మకంతోపాటు సంవత్సరానికి కోట్ల రూపాయలు బెటర్‌మెంట్ ఛార్జెస్ పేరుతో వస్తున్నాయి. ఈనాడు రంగారెడ్డి జిల్లా పరిస్థితి దీపం క్రింద ఉన్న చీకటిలాగా తయారైనది. ఈ భూములన్నీ హుడాకు అప్పగించిన తరువాత కనీస అభివృద్ధి జరుగుతుందేమోనని ఆశించాము. కాని 5 సంవత్సరాలుగా ఆశించినంత అభివృద్ధి జరగలేదు.

ఉ.9.00

ఎందుకంటే సార్ ఈ హుడా అక్కడ కనీస వసతులు, మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని సంస్థగా మారిపోయింది. కేవలం వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తున్నది. ఇంత వ్యాపార దృక్పథం దీనికి అవసరం లేదు సార్. ఇది మనకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించటానికి చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది. హైదరాబాదు నగరానికి సంబంధించిన ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి ఒకవైపు భూములు అమ్మితే డబ్బులొస్తున్నాయి. మరొకవైపు కోట్లాది రూపాయలు అంటే సంవత్సరానికి దాదాపు 50, 60 కోట్ల వరకు పరిసర తొమ్మిది మునిసిపాలిటీల ద్వారా ఆదాయం వస్తున్నది. పోనీ అక్కడ ఏమైనా ఖర్చు పెట్టారా అంటే అన్నీ అర్థంపర్థం లేని పనికి మాలిన ఖర్చే. ఏదో కుంటలు డెవలప్‌మెంట్‌చేస్తున్నామనో లేకపోతే పార్కులు డెవలప్‌మెంట్ చేస్తున్నామనో అంటూ పనికి మాలిన పనులు చేస్తున్నారు. కనీసం గత ఐదు సంవత్సరాల్లో హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదు.(మైకు కట్ అయింది)

సార్ ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్........

మిస్టర్ స్పీకర్: మీరు ఇంపార్టెంట్ క్వశ్చన్ అంటున్నారు కాని ప్రశ్న అడగటం లేదు. ముందు ప్రశ్న అడగండి.......

శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి: సార్, హుడా భూములు అమ్మడం ద్వారా వచ్చిన డబ్బుతో కాని బెటర్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బుతో కాని ఆయా ప్రాంతాలు ముందుగా అభివృద్ధి చేసిన తరువాత మిగతా కార్యక్రమాలు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు. కాని మాకు మంచినీరు లేదు. రోడ్లు లేవు. మంచినీరు, రోడ్లు వంటి కనీస వసతులు కూడా లేవు. అక్కడ వచ్చిన డబ్బును వాటికి కాకుండా ఇతరత్రా ఖర్చు పెట్టడం మంచిది కాదు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన మునిసిపాలిటీల ద్వారా వచ్చిన డబ్బును రంగా రెడ్డి జిల్లాలో ఖర్చు పెట్టండి.అభివృద్ధి చేయండి. అట్లాగే హైదరాబాదు జిల్లా ప్రాంతం నుండి వచ్చిన ఆదాయాన్ని

ఆ ప్రాంతంలో ఖర్చు పెట్టండి. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి. అంతే కానిఏదో ఆదరాబాదరాగా...........(మైకు కట్ అయింది)

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, 1984 నుండి ఈ ప్లాట్లు వేలం వేయడం జరుగుతున్నది. ఒక్క రంగారెడ్డి జిల్లా నుండే కాక మెదక్ జిల్లా నుండి కూడా వేలం వేయడం జరుగుతున్నది. గత ఐదు సంవత్సరాల్లో నాలుగుసార్లు వేలం వేయడం జరిగింది. ఇంతవరకు 827 ప్లాట్లు వేలం వేయడం జరిగింది. ఈ ప్లాట్ల వలన వచ్చిన డబ్బు మొత్తం రు.512.42 కోట్లు. అట్లాగే ఇంతవరకు హుడాకు రు.156.97 కోట్లు ఆదాయంగా రావడం జరిగింది. ఇంకా రు.355.44 కోట్లు రావలసి వుంది. ఇవన్నీ కూడా వేలం టైములో ఇ ఎం డి రూపంలో చెల్లించినది. తెల్లాపూర్, నల్లగండ్ల, నడిపూర్ లే ఔట్ మొదలైన ప్రాంతాల్లో రు. 3 లక్షలు, నందగిరి హిల్స్ ప్రాంతంలో ఐదు లక్షల రూపాయల చొప్పున ఇ ఎం డి కట్టి వేలంలో పాల్గొన్నవారు సక్సెస్‌ఫుల్ బిడ్డర్స్ వేలం అయిన రెండు నుండి ఏడు రోజుల్లోపల 1/4వ వంతు మొత్తం చెల్లించాలి. వేలం అయిన 60 రోజుల్లోపల మొత్తం డబ్బు చెల్లించి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకోవలసివుంటుంది. శంకర రావు గారు అడిగినట్లు ఇ ఎం డి మొత్తాన్ని పెంచాలనే ఆలోచన వుంది. ఒకవేళ బిడ్డర్ రెండు నెలలలోపల డబ్బు చెల్లించలేని స్థితిలో వుంటే అతడు మరో రెండు నెలల్లో 13.5 శాతం వడ్డీతో సహా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చును. గత ఐదు సంవత్సరాల్లో వివిధ వేలాలలో మిగిలిపోయిన 352 ప్లాట్లను క్యాన్సిల్‌చేసి వాటితో పాటు మొత్తం 827 ప్లాట్లను ఫిబ్రవరి, 2006లో వేలం వేయడం జరిగింది. ఈ ప్లాట్ల సైజులు 250 గజాల నుంచి 2,200 గజాల వరకు వున్నాయి. అట్లాగే ఈ వేలాలకు సంబంధించిన రేట్ల వివరాలు కూడా కావాలంటే ఇస్తాను. అవి చాలా వున్నాయి. అట్లాగే వేలంలో పాల్గొన్నటువంటి వారి వివరాలు కూడా మీకు పంపిస్తాను. అట్లాగే 2004, ఫిబ్రవరి నెలలో నందగిరి హిల్స్‌లో 95 ప్లాట్లు వేలం వేయడం జరిగింది. ఆ సమయంలో రు. 16 వేల నుండి రు. 41 వేల వరకు గజం రేటు వచ్చింది. ఇందులో 53 మంది డబ్బులు చెల్లించకుండా ఇ ఎం డి కోల్పోయారు. 42 మంది డబ్బు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మరి కొంతమంది వేలం పాటలో డబ్బు ఎక్కువైందని చెప్పి ఆ పూర్తి మొత్తం చెల్లించటానికి మరి కొంత సమయం కావాలని అభ్యర్థించారు. ఈ విషయాన్ని హుడా వారు పరిశీలించి గజానికి రు. 25 వేల పైన పాడిన వారికి రేట్ పలికిన దానిలో ఒక శాతం అపరాధ రుసుము విధించి అప్పటి నుండి రెండు నెలల గడువు ఇవ్వటానికి హుడా బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయ ప్రకారం వారికి రెండు నెలల గడువు ఇవ్వటం జరిగింది. అదేవిధంగాగజానికి రు. 25 వేలకంటే తక్కువ రేట్ వచ్చిన ప్లాట్‌కి ఇ ఎం డి విషయంలో ఈ అవకాశం వర్తింపజేయలేదు. ఈ విధంగా గజానికి రు. 25 వేల పైన విలువ పలికిన ప్లాట్లు 21 వుండగా 11 మంది మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. గజానికి రు.25 వేలు పైగా ధర వున్న ప్లాట్స్ విషయంలో బోర్డు నిర్ణయం మేరకు పరిష్కరించటమైనది. రు. 25 వేల లోపు గజం ధర వున్న ప్లాట్ల కు సంబంధించి 12 మంది విషయంలో రీ ఆక్షన్ వేయడం జరిగింది. తరువాత 75 నెంబరుకు చెందిన ప్లాటు యజమాని కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్నారు. అందువల్ల దానిని వేలం వేయలేదు. ఆ విషయంలో కోర్టు డెసిషన్ వచ్చిన తరువాత వేలం వేయటం జరుగుతుంది. అట్లాగే వేలం ద్వారా సమకూరిన నిధులకు సంబంధించిన ఖర్చు వివరాల గురించి గౌరవ సభ్యులు శ్రీ రంగారెడ్డి గారు అడిగారు. ఇవన్నీ కూడా నేను మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. వేలం ద్వారా సమకూరిన డబ్బును వివిధ అభివృద్ధి పనులకు గాను రంగారెడ్డి జిల్లాలోనూ, హైదరాబాదు జిల్లాలోనూ ఖర్చు చేయటం జరిగింది. అందులో కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుపుతాను. మైత్రి విహార్ మరియు స్వర్ణజయంతి కాంప్లెక్సులను కట్టటం జరిగింది. వచ్చిన అద్దె డబ్బులను కూడా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారు. నెక్లెస్ రోడ్, ఎన్ టీ ఆర్ గార్డెన్స్, ఫ్లైఓవర్స్, కె బి ఆర్ పార్కు దగ్గర వాక్ వే కొరకు, లుంబినీ పార్కు పనులకు, సంజీవయ్య పార్కుపనులకు, ఆ పార్కుల అభివృద్ధి కొరకు కూడా ఈ డబ్బును వినియోగించటం జరిగింది. రు. 11 కోట్ల అంచనా వ్యయంతో కొండాపూర్‌లోముఖ్యమైన మూడు రోడ్డు పనులను చేపట్టటం జరిగింది. దుర్గం చెరువు నుండి ఓల్డ్ బొంబాయ్ హైవే వరకు లిడ్‌క్యాప్ ప్రక్కన గచ్చిబౌలి దగ్గర రు. 15 కోట్ల అంచనావ్యయంతో రోడ్డు పనులు చేపట్టటం జరిగింది. మాదాపూర్‌లోని కావూరి హిల్స్ నుండి స్పైనల్ రోడ్ ద్వారా శిల్పారామం వరకు మూడు కిలోమీటర్ల పొడవున రు. 12 కోట్ల అంచనా వ్యయంతో ఒక రోడ్డు నిర్మించటం జరిగింది. హైదరాబాదు మరియు రంగారెడ్డి జిల్లాలలో వివిధ మునిసిపాలిటీల

పరిధిలో పార్కుల అభివృద్ధి పనులకు రు. 10 కోట్లఅంచనా వ్యయంతో అభివృద్ధి చేయటం జరుగుతోంది. ఇప్పుడు ఈడబ్బును ఔటర్‌రింగ్ రోడ్డు పనులకు కూడా మేము ఖర్చుచేయటం జరుగుతున్నది. ఈ ఆదాయం ద్వారా వచ్చిన డబ్బుతో ఇంకా వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టాలన్న నిర్ణయంతో వున్నాము. డబ్బుసక్రమంగా ఖర్చు అవుతున్నదని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డిః స్పీకర్ సర్, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమంటే హుడా పరిధిలోలోని ఆక్షన్స్‌కు సంబంధించి ఇ ఎం డి తక్కువగా వుండటం మూలాన ల్యాండ్ బ్రోకర్స్ ఆచుట్టు ప్రక్కల కొన్నిప్లాట్లను ఆక్రమణ చేసుకొని ఆ తరువాత ఆక్షన్‌లో పాల్గొని రేట్లు పెంచడం జరుగుతున్నది. నేను కోరేదేమంటే గతంలోఎవరెవరు ఆక్షన్‌లో పార్టిసిపేట్ చేశారో మీ దగ్గర ఆక్షన్‌లో పాల్గొన్న వారి లిస్టు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఉదాహరణకు నందగిరి హిల్స్ లే ఔట్‌లో ఇంకా 50 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని చెప్పారు.

వారు ఆక్షన్‌లో అంత ఇంట్రెస్ట్‌తో అప్పుడు రు. 40వేల చొప్పున గజానికి పాట పాడిన వారు ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడానికి కారణమేమిటి? హుడా లే ఔట్‌కు సంబంధించి హయ్యస్ట్ బిడ్ లిస్ట్ కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే దీనిలోఈ విధంగా ల్యాండ్ బ్రోకర్లు ప్రవేశించడం వల్లరేట్లు విపరీతంగా పెరిగిపోయి మిడిల్ మ్యాన్‌కి కనీసం 10, 20 గజాల స్థలం కూడా దొరకని పరిస్థితి వుంది. అంతే కాకుండా మాదాపూర్ హైటెక్‌సిటీలో రు. 84 వేల చొప్పున గజం రేటు వచ్చిందంటే అక్కడ అంత రేటు లేదు. అట్లాగేనందగిరి హిల్స్ లాంటి చోట కూడా ప్లాట్ల లెవెల్ కూడా సరిగా లేదు అయినప్పటికీ అక్కడ అంత ధర పలకడానికి కారణం ల్యాండ్ బ్రోకర్సే. ల్యాండ్ బ్రోకర్సే అక్కడ వాటిని తీసుకున్నారు. ఇలాంటి వాటి వల్ల తప్పుడు మీనింగ్ పోతుంది కాబట్టి నేను మంత్రి గారిని కోరేదేమంటే వాళ్లకు రిజిస్ట్రేషన్‌చేయించుకోవడానికి రెండు నెలలు కాకుడా లిమిటెడ్ టైం ఇవ్వండి. వాళ్లు కేవలం 15 రోజులు, 20 రోజుల టైం మాత్రమే ఇస్తే సరిపోతుంది.
ఉ. 9.10

ఇఎమ్‌డి ఎక్కువ పెంచండి. 500 గజాలు యావరేజ్ రేటు తీసుకుని 10 శాతం అలా ఫిక్స్ చేయండి.

శ్రీ పి.జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, హుడా ఉద్దేశ్యమేమిటి? 1976లో హుడా యాక్ట్ వచ్చింది. అప్పటి నుండి 1984 వరకు వనస్థలిపురం, చందానగర్‌లో, లింగంపల్లిలో మిడిల్‌క్లాస్‌వారికి ఇళ్లు కట్టించడం జరిగింది. 84లో ఆక్షన్ పెట్టడం జరిగింది. హుడా రియల్ ఎస్టేట్ బిజినెస్ పనా? లేక హౌసింగ్ బోర్డుదా? లేక సామాన్య ప్రజానీకానికి ఇళ్లు కట్టి లాటరీ తీసి మామూలు రేటుకు నో ప్రాఫిట్ నో లాస్‌కు ఇళ్లు కట్టించే ఉద్దేశ్యము ఉందా? 877 ప్లాట్సు ఆక్షన్ చేశామని అన్నారు. రు.156.96 కోట్లు ఆదాయం వచ్చిందని అంటున్నారు. మాదాపూర్‌లో, కొండాపూర్‌లో, ఫ్లైఓవర్‌లు ఇవన్నీ కట్టిన వాటికి రు.156 కోట్లు అయిందా? రు.156.98 కోట్లు వచ్చింది. రు.245.75 కోట్లు డబ్బులు కట్టాలి. డబ్బు కట్టకుండా ఎలా వదిలివేస్తారు? రేట్సు ఇప్పుడు బాగా పెరిగిపోతున్నాయి. హుడా అధికారులతో కుమ్మక్కై పెంచుతున్నారు. బోర్డుకు ఒకడే ఛైర్మన్ ఉన్నాడు. దీనిని ఇష్టారాజ్యంగా పరిపాలిస్తున్నాడు. రియల్ ఎస్టేట్ చేసినవారు డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ దగ్గర గజం రు.1.8 లక్షలకు పోయింది. అది ఇవ్వలేదు. వీటిని హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో పదిహేను మంది కొంటున్నారు. ఎక్కడైనా ఆక్షన్ అయినా వారే కొంటున్నారు. మిడిల్‌క్లాస్ పీపుల్ వెళ్లకుండా అవుతుంది. రు.355 కోట్లు బాకీ ఉన్న వారిని క్యాన్సిల్ చేయండి. ఇలా ఆక్షన్ పెడుతూ పోతే మిడిల్‌క్లాస్, పేద ప్రజలకు ఇళ్లు రావు. అందరూ డబ్బు గలవారే కొంటున్నారు. హుడా నుండి రు.50 కోట్లు విజయవాడ డెవలప్‌మెంట్ అథారిటీకి ఇచ్చిన విషయం వాస్తవమా? దీని మీద ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుంటుంది? మిడిల్‌క్లాస్ వారికి, పేద వారికి ఇళ్లు కట్టించే ఉద్దేశ్యం ఉందా?

శ్రీ కోనేరు రంగారావు: వెంకటరెడ్డిగారు అడిగినట్లు ఇఎమ్‌డి పెంచాలని ఆలోచన చేస్తున్నాము, పెంచుతాము. గట్టి చర్యలు తీసుకుంటాము. పిజెఆర్ గారు అడిగినట్లు వీకర్‌సెక్షన్సుకు సాహెబ్‌నగర్‌లో అన్ని ప్రాంతాల్లో ఇళ్లు కట్టాలని ప్రపోజల్ తయారు చేశాము. ఇళ్లు కట్టిన తరువాత ఆక్షన్ రూపంలో కాకుండా లాటరీ సిస్టమ్ ద్వారా పేదవారికి వారి అర్హతను బట్టి చేయాలని చూస్తున్నారు. వారు రు.156.98 లక్షలు వచ్చాయి. మిగతా డబ్బు అంటే ఆక్షన్ నిబంధనల ప్రకారం రు.158.98 కోట్లు వసూలైంది. మిగతాది వసూలు చేయడానికి టైము ఉంది. ఆ టైము లోపల రు.355.44 కోట్లు వసూలు చేస్తాము. వాటిని వదలి పెట్టే సమస్య లేదు. ఈ కార్యక్రమాలు హుడా ఆక్షన్ నుండి వచ్చిన డబ్బులతో వీకర్‌సెక్షన్సుకు సర్వీసు చేయాలని ప్రపోజల్ తయారు చేశాము. అది అమలు జరుగుతుంది. మేము లాటరీ ద్వారా పేద వారికి ఇస్తాము. పిజెఆర్‌గారు అక్కడ డబ్బులు ఇక్కడ ఎందుకు ఖర్చు పెట్టాలన్నారు? ఇది సమిష్టి రెస్పాన్సిబిలిటీ. రాష్ట్రంలో అవసరమైనప్పుడు హుడా పరిధిలో ఉన్న ప్రాంతంలో ఒక చోట ఎక్కువ, ఒకచోట తక్కువ వస్తుంది. అవసరాన్ని బట్టి ప్లాన్ చేసి ఖర్చు చేస్తాము. ఎక్కడ అవసరం ఉంటుందో, ఎక్కడ సర్వీసు చేయవలసి ఉంటుందో ఆ సర్వీసు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. మీ సలహాలను తీసుకుని ఆ ప్రకారం హుడా ద్వారా మంచి సర్వీసు ప్రజలకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): మా జిల్లా ఏర్పడినప్పుడు 15 లక్షలు జనాభా ఉంటే ఇప్పుడు సుమారు 40 లక్షలకు చేరింది. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని హుడా ఏర్పాటు కొన్ని ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. వారు ఆక్షన్ పెడుతున్నారు. మిగతాది గవర్నమెంట్ ఆక్షన్ పెడుతున్నారు. గవర్నమెంట్ ఆక్షన్‌లో డబ్బులు స్కూలు బిల్డింగ్సుకు ఇవ్వాలి. జిల్లాపరిషత్ అంతటా సుమారు 50 ఆఫీసులు, కలక్టరేటు కట్టుకున్నాము. జిల్లాపరిషత్తు ఆఫీసు కార్యక్రమాలకు ఖర్చుపెట్టాలి. ఆడబ్బులు ఇవ్వమంటే ఇవ్వడం లేదు. అవి నేరుగా ట్రెజరీస్‌కు వెళుతున్నాయి.ఏ ప్రాంతంలో ఆక్షన్ పెడుతున్నారో అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాలి. హుడా ఆ విధంగా జిల్లాలో మౌలిక సదుపాయాలకు పెట్టవలసినడబ్బు ఖర్చు పెట్టలేదు. కనీసం యాభై శాతం పెడుతున్నాము. వచ్చే ఆదాయం రంగారెడ్డి సరౌండింగ్సులో పెరుగుతుంది. అక్కడ ఆ డబ్బులు ఖర్చు పెట్టాలి. ఉన్న ల్యాండ్సును పేద ప్రజలకు సంబంధించిన అవసరాలు తీర్చి ఇంకో అవసరాలు అనలైజ్ చేయాలి తప్ప ట్రాన్స్‌ఫర్ చేస్తాము, ఆ డబ్బు ట్రెజరీలో వేసి ప్రాజెక్ట్సుకు తీసుకువెళతామని ప్రభుత్వం చూస్తుంది. ఆ విధంగా కొన్ని ఆర్డర్సు ఇచ్చారు. వెనెవ్వర్ యు ఆర్ వెనెవ్వర్ యు ఆర్ సెల్లింగ్ యాన్ ఎసెట్ ఇన్ యాన్ ఏరియా యు షుడ్ క్రియేట్ యాన్ అసెట్ ఇన్ దట్ ఏరియా.ఇవన్నీ ఖచ్చితంగా పాటించాలని, పాటిస్తారని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్) : హైదరాబాదు నగరంలో జూబ్లీహిల్స్, నందగిరి హిల్స్ లో వారం రోజులలో రు.583 కోట్లు వచ్చింది. రిజిస్ట్రేషన్సుకు 32కోట్లు వచ్చింది. సామాన్య మానవుడికి వాయిదా పద్ధతిలో కొనడానికి లేదు. మున్సిపల్ మినిస్టరుగారు, అందరు ఎమ్.ఎల్.ఎలు పిలిచారు. పాత నిజాం కాలం నాటి పైప్‌లైన్ చేంజ్ చేయాలంటే చేయడం లేదు. పేద ప్రజలకు డ్రెయినేజ్ లేదు. ఎంత వరకు కేటాయిస్తారు?

శ్రీ కోనేరు రంగారావు: గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్‌గారు కొన్ని విషయాలు అడిగారు. మా హుడాకు సంబంధించిన నిబంధన ప్రకారం వచ్చిన నిధులను చాలా సక్రమంగా అభివృద్ధి కోసం పని చేస్తున్నాము. అది ఒక ప్రాంతానికి ఎక్కువ, ఒక ప్రాంతానికి తక్కువ అయినా అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నాము. అధికారులను ఆదేశించి పరిశీలన చేసి సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రయత్నం చేస్తాము.

ఉ.9.20

ఏవో కొన్ని హైస్కూల్స్, అవీ ఇవీ అన్నారు, మాకున్న అవకాశాలను బట్టి అధికారులను ఆదేశిస్తున్నాం . అటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడానికి మేము ప్రయత్నం చేసాం . ప్రధానంగా హుడాను మొట్టమొదటి రోజుల్లో ఒక వ్యాపారసంస్థగా, కమర్షి

యల్‌గా పరిగణిస్తూ, ప్లాట్లు వేసి తద్వారా వారి పరిధిలో వున్న కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం తప్ప పేదవారికి తీసుకున్న భూములను పంచిపెట్టాలని లేదు అప్పుడు . ఇప్పుడు మేము ఏమి చేస్తున్నామంటే, తప్పకుండా పేదవారికి కూడా ఇళ్లు కట్టించే కార్యక్రమం చేసి వారికి చాలా సులభ వాయిదాలతో ఇళ్లు అప్పగించే కార్యక్రమాలు తీసుకుంటున్నాం . అలాగే గౌరవ సభ్యులు సాయన్నగారు మాట్లాడుతూ, హుడాలో వున్న డబ్బులను డ్రైనేజీ వ్యవస్థకు ఖర్చు చేయడం, లేదా దేనికైనా ఖర్చు చేస్తారా అని అడి గారు. అధ్యక్షా, ఆ పనులు చేయడానికి సంబంధిత సంస్థలున్నాయి, వాటర్ బోర్డు వుంది, పబ్లిక్ హెల్త్ వుంది, అలాగే మున్సిపల్ కార్పోరేషన్ వుంది. వారికున్న నిధులతో వారి పరిధిలో అక్కడ వుండే కార్యక్రమాలు చేస్తారు. ఒక సందర్భంలో ముఖ్యమంత్రి గారు కులీకుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీకి డబ్బులు లేకపోతే, దాని ప్రాముఖ్యతను బట్టి హుడా ద్వారానే దానికి నిధులను అప్పు ద్వారా ఇప్పించే కార్యక్రమం చేశారు. అవసరమైన చోట ఏదో ఒక పద్ధతిలో హుడా దగ్గర డబ్బులుంటే అభివృద్ధి కార్యక్రమా లకు ఖర్చు పెట్టడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు పి.జనార్ధన్ రెడ్డిగారు అడిగిన విషయం నాకు గుర్తు లేదు. అయినా నేను అన్ని విషయాలను వివరంగా చెప్పాను. వచ్చే ఆదాయం, ఎంత ఖర్చు పెడుతున్నామనే విషయాలను కూడా చాలా వివరంగా చెప్పాను. ఏఏ కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నామో కూడా చెప్పాం . ఇంత డీటెయిల్డ్‌గా చెప్పిన తర్వాత కూడా ఇంకా ప్రశ్నలు వేస్తే చెప్పిందే చెప్పడం తప్ప మరొకటి వుండదు. మీ అందరి సలహాలను తీసుకుని ఈ హుడా ద్వారా వచ్చే నిధులను ఈ పట్టణాభివృద్ధికి మేము చేయగలిందేమైనా వుంటే అధికారులు మేము కూర్చుని మాట్లాడి చేస్తాం . గౌరవ ముఖ్యమంత్రి గారు హుడా ద్వారా వచ్చే ఆదాయాన్ని ఈ నగరాభివృద్ధికి వినియోగించి దాన్ని ఇంకా మహానగరంగా అభివృద్ధి చేయాలనే ఆలోచి స్తున్నారే తప్ప మరొకటి కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మేము అడిగిన విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు, ఇది చాలా ముఖ్యమైన విషయం.

MR. SPEAKER : That's enough. This is Question Hour. If you want anything more, you can take it up in demands. మినిష్టర్‌గారు వివరంగా చెప్పారు కదా !

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మినిష్టర్‌గారు ఏమి చెప్పారంటే, గతంలో హుడా ముఖ్యోద్దేశ్యం వ్యాపారం చేయడం తప్ప మరొకటి లేదని చెప్పారు. ఇప్పుడు ఈ మంత్రిగారు వచ్చిన తర్వాత వారి దయాదాక్షిణ్యాలతో పేద వారికి ఇళ్లు ఇస్తున్నామనే మాట చెప్పారు. గత చరిత్ర ఒకసారి తీయండి, వెంగళరావు, చెన్నారెడ్డి, అంజయ్యలు ముఖ్యమంత్రులుగా వున్నపుడు చందాన గర్, వనస్థలిపురం, హైదరాబాదు చుట్టుప్రక్కల ప్రాంతాలలో పేద ప్రజలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం జరిగింది. అధికారులు ఇచ్చిన సమాచారంతో జవాబు చెప్పడం సరైనది కాదు. మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పుడు హుడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. రూ. 355 కోట్లు ఏవైతే వచ్చేవి వున్నాయో, అవి లెక్క ప్రకారం వస్తలేవని అంటున్నారు. నేను ప్రూవ్ చేస్తాను సార్, డేటు అయిపోయిన తర్వాత కట్టాలన్నా కూడా వాళ్లు కట్టలేదు. అదే విధంగా విజయవాడకు రూ. 50 కోట్లు హుడా అథారిటీ నుంచి పంపించడం జరిగింది, ఇది వాస్తవమా కాదా? ఈమధ్యన జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ దగ్గర ఆక్షన్ అయిన భూమికి సంబంధించి ఒక గజం ఎంత రేటు పోయింది? ఎన్ని ఎకరాలు అమ్మారు? దాంట్లో కొన్న వారెవరు? ఇప్పుడు సీల్డ్ టెండర్స్ అంటున్నారు, అక్కడ ఆక్షన్ అయిందా, లేక సీల్డ్ టెండర్స్ ద్వారా ఆ కార్యక్రమం నిర్వహించారా? వీటికి సరైన జవాబు చెప్పాలని కోరుతున్నాను. మంత్రిగారు ఏదో చెప్పేసి వివరంగా చెప్పానంటే ఎలా?

మిష్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్‌లో వీలైనంత వరకు సమాచారం ఇస్తారు, అంతేగాన డిబేటు క్రింద మార్చడానికి వీలు లేదు. You cannot convert it into debate.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ప్రతి లేఅవుట్ లో కూడా పేద వారికి కొంత అవకాశం కల్పించాలని, వీరికి ఇళ్లు కట్టించే ఏర్పాటు చేయాలని ఇటీవల కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. అది అమలవుతోంది. రూ. 50 కోట్లు హుడా నుంచి విజయవాడకు ఇచ్చారన్నారు, అది నూటికి నూరుపాళ్లు నిజం కాదు. మేము ఒక్క రూపాయి కూడా ఎవ్వరికీ హుడా నుంచి ఇవ్వలేదు. మేము ఇచ్చిందల్లా కులీకుతుబ్‌షా డెవలప్‌మెంటు అధారిటీకి. ఏదో అర్జంటుగా కావలసిన పనులు చేసిన దానికి బిల్లు చెల్లించవలసిన పరిస్థితి వస్తే గౌరవ ముఖ్యమంత్రిగారు హుడా నుంచి కుడాకు కొంత డబ్బును లోను రూపంలో కేటాయించడం జరిగిందే తప్ప హుడా నుంచి ఎవ్వరికీ ఒక్క నయాపైసా కూడా ఇవ్వలేదు, ఖర్చుపెట్టలేదు. హుడా లిమిట్స్‌లోనే ఈనిధులను ఖర్చు పెడుతున్నాం . ఆవిధంగా ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యం కూడా వుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు, పెద్దలు జనార్ధన్ రెడ్డిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, జూబ్లీహిల్స్ ఆక్షన్ విషయం మంత్రిగారు చెప్పలేదు. ఇది చాలా ఇంపార్టెంటు క్వశ్చన్. అక్కడ జరిగిన టెండర్ సిస్టం ఏమిటి?

MR. SPEAKER : Janardhan Reddy garu, all Questions are important. This is not the only important Question. Minister garu, any thing more to add?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, జూబ్లీహిల్స్ దగ్గర ఆక్షన్ వేసిన భూమి హుడాది కాదు, అది ప్రభుత్వ భూమి. మేముఆక్షన్ చేసిన తర్వాత వచ్చిన డబ్బును ప్రభుత్వానికి జమ కట్టడం జరిగింది. మాకు ఏమీ సంబంధం లేదు. ఆక్షన్ ద్వారా వచ్చిన రూ. 336 కోట్లను ప్రభుత్వానికి జమ కట్టాం, దాన్ని అవుటర్ రింగ్ రోడ్డుకు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

## ఎత్తిపోతలతో నిర్వహించే ప్రాజెక్టులు

ప్రశ్న నెం.201(5418)

సర్వశ్రీ పి. కేశవ్, నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూల్), ఎస్. మారుతి (చొప్పదండి), కె. సుబ్బారాయుడు (నర్సాపురం), డి. నరేంద్రకుమార్ (పొన్నూరు), ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులలో ఎత్తిపోతలతో నిర్వహించాల్సిన ప్రాజెక్టుల సంఖ్య ఎంత? ఆ వివరాలు ఏమిటి?

ఆ) ఆ ఎత్తిపోతలను నిర్వహించడానికి కావలసిన స్థాపిత విద్యుత్ సామర్థ్యం ఎంత?

ఇ) ఒక పంటను వేయడానికి మిలియన్ యూనిట్లలో ప్రాజెక్టు వారీగా కావలసిన విద్యుత్ ఎంత?

ఈ ) కావలసిన విద్యుత్‌ను ఏవిధంగా సమకూరుస్తారు?

**భారీ, మధ్య తరహా సాగునిటి శాఖమంత్రి( శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) ఎత్తిపోతల ద్వారా నిర్వహించవలసిన ప్రాజెక్టుల సంఖ్య (14) పధ్నాలుగు .

1. తాడిపూడి ఎల్ఐఎస్
2. పుష్కరం ఎల్ఐఎస్
3 . గురు రాఘవేంద్ర ఎల్ఐఎస్
4 . హెచ్ ఎస్ ఎస్ ఎస్(ఫేజు–1)
5. జె. చొక్కారావు జి ఎల్ఐఎస్ ( ఫేజ్– I, ఫేజ్ – II)
6. శ్రీపాదసాగర్ ఎల్ఐఎస్(ఎన్‌టిపిసి కి నీటి సరఫరా, లిఫ్ట్ -I(స్టేజ్ – II, ఫేజ్– I )
7 . దుమ్ముగూడెం – ఎ ) రాజీవ్ ఎల్ఐఎస్ , బి) ఇందిర ఎల్ఐఎస్
8. అలీసాగర్ ఎల్ఐఎస్
9 . గుత్ప ఎల్ఐఎస్
10 . ఎఎంఆర్‌పి ఎల్ఐఎస్
11. రాజీవ్‌సాగర్ ఎల్ఐర్(భీమా)
12. మహాత్మాగాంధీ ఎల్ఐఎస్(కల్వకుర్తి)
13. జవహర్‌లాల్ ఎల్ఐఎస్(నెట్టెంపాడు)
14. కోయిల్‌సాగర్

ఆ) ఈ పథకాలను నిర్వహించడానికి కావలసిన స్థాపిత విద్యుత్ సామర్థ్యం :

1. తాడిపూడి ఎల్ఐఎస్ .......... 28 .00 MW
2. పుష్కరం ఎల్ఐఎస్ .......... 30.00 MW
3 . గురు రాఘవేంద్ర ఎల్ఐఎస్ ........... 2.72 MW
4 . హెచ్ ఎస్ ఎస్ ఎస్(ఫేజు–1) ............ 146.00 MW
5. జె. చొక్కారావు జి ఎల్ఐఎస్ ఫేజ్– I, ...... 52.00 MW
ఫేజ్ – II ..........120.MW
6. శ్రీపాదసాగర్ ఎల్ఐఎస్ – ఎన్‌టిపిసి కి నీటి సరఫరా ......9.00 MW
లిఫ్ట్ -I(స్టేజ్ – II, ఫేజ్– I ).......... 102.00 MW
7 . దుమ్ముగూడెం – ఎ ) రాజీవ్ ఎల్ఐఎస్ ......... 120. 00 MW
బి) ఇందిర ఎల్ఐఎస్.......... 153.00 MW
8. అలీసాగర్ ఎల్ఐఎస్ .................. 25.48 MW
9 . గుత్ప ఎల్ఐఎస్ ................. 18.00 MW
10 . ఎఎంఆర్‌పి ఎల్ఐఎస్ .................. 84.00 MW
11. రాజీవ్‌సాగర్ ఎల్ఐర్(భీమా)............ 96.00 MW
12. మహాత్మాగాంధీ ఎల్ఐఎస్(కల్వకుర్తి)....450.00 MW
13. జవహర్‌లాల్ ఎల్ఐఎస్(నెట్టెంపాడు)...119.00 MW
14. కోయిల్‌సాగర్ ................ 30.00 MW

మొత్తం 1585.70 ఎండబ్ల్యు

ఇ. ఒక పంటను వేయడానికి మిలియను యూనిట్లలలో ప్రాజెక్టు వారీగ కావలసిన విద్యుత్‌ను దిగువ చూపడమయింది.

1. తాడిపూడి ఎల్ఐఎస్ ... 53.76 MU
2. పుష్కరం ఎల్ఐఎస్ ....57.60 MU
3 . గురు రాఘవేంద్ర ఎల్ఐఎస్ ....5.22 MU
4 . హెచ్ ఎస్ ఎస్ ఎస్(ఫేజు–1) ....280.32 MU
5. జె. చొక్కారావు జి ఎల్ఐఎస్ ( ఫేజ్– I, ఫేజ్ – II) .....99.84, 231.36 MU
6. శ్రీపాదసాగర్ ఎల్ఐఎస్(ఎన్‌టిపిసి కి నీటి సరఫరా, లిఫ్ట్ -I(స్టేజ్ – II, ఫేజ్– I ) ....17.28 MU, 195.84 MU
7 . దుమ్ముగూడెం – ఎ ) రాజీవ్ ఎల్ఐఎస్ , బి) ఇందిర ఎల్ఐఎస్ ........ 230.40 MU, 293.76 MU
8. అలీసాగర్ ఎల్ఐఎస్ .... 293.76 MU
9 . గుత్ప ఎల్ఐఎస్ .... 48.92 MU
10 . ఎఎంఆర్‌పి ఎల్ఐఎస్ .... 34.56 MU
11. రాజీవ్‌సాగర్ ఎల్ఐర్(భీమా) .... 161.28 MU
12. మహాత్మాగాంధీ ఎల్ఐఎస్(కల్వకుర్తి) .... 184.32 MU
13. జవహర్‌లాల్ ఎల్ఐఎస్(నెట్టెంపాడు) .... 864.00 MU
14. కోయిల్‌సాగర్ .... 228.48 MU

మొత్తం 3044.54 ఎం యు

ఈ. ఇందిరా సాగర్ ప్రాజెక్టు (960 MW) దుమ్ముగూడెం (320 MW) సింగరెడి పల్లి (320 MW) పులిచింతల ప్రాజెక్టు నుండి (90 MW) ఉత్పత్తి అయ్యే విద్యుత్ నుండి అవసరమైన విద్యుత్‌ను సమకూర్చడమవుతుంది.
ఉ. 9.30

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్. రాష్ట్రప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున నీళ్లు ఇచ్చేటువంటి కార్యక్రమం చేపడుతున్నామని చెబుతున్నారు. మంత్రి గారు మెన్షన్ చేసినది చూస్తే, దాదాపు నలభై లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చేపట్టిందని తెలుస్తుంది. ఇంకా మూడు సంవత్సరాలలో ఈ నలభై లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దీనికి చాలా పెద్దఎత్తున విద్యుత్ అవసరమైన పరిస్థితి ఉంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్న విద్యుత్ పరిస్థితి మనకు అర్థం అవుతుంది. ఉన్న పంటలను కాపాడుకోడానికి తలకిందులయ్యే పరిస్థితులలో ప్రభుత్వం ఉంది. కనీసం ఏడు గంటలు ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. మరి, నలభై లక్షల ఎకరాలకు మూడు వేల మిలియన్ యూనిట్లు అంటే కన్సంప్షన్‌లో తీసుకుంటే దగ్గర దగ్గర 304 కోట్ల యూనిట్లు అవసరం అవుతాయి. ఇన్‌స్టాల్డ్ కెపాసిటీలో తీసుకుంటే ఇప్పుడు ఉన్నదాంట్లో 20 శాతం, 25 శాతం అవసరమయ్యేటట్లు ఉంది. ఇంతవరకు రాష్ట్రప్రభుత్వం అదనంగా పెట్టుబడి పెట్టినట్లు ఎక్కడా సమాచారం లేదు. మొన్న ముఖ్యమంత్రి గారు 350 మెగావాట్లు ఎన్.టి.పి.సిలో వస్తుందని ప్రకటన చేశారు. 1500 మెగావాట్లు ఇక్కడ అవసరమవుతున్నాయి, 3004 మిలియన్ యూనిట్లు అవసరం అవుతున్నాయి, ఏ రకంగా పవర్ సమకూర్చగలుగుతున్నారని అడిగితే, సమధానం ఏమి చెప్పారంటే power to be generated from Indira Sagar that is our Polavaram, దుమ్ముగూడెంకి 320 మెగాయూనిట్లు, అన్నారు. దాని గొప్పతనం ఏమిటంటే, స్టార్ట్ చేస్తే నీళ్లు ఇవ్వవచ్చుని, రెండవ వైపు టై అప్

చేస్తున్నటువంటిది పేపర్లకే పరిమితం అయ్యినటువంటి ప్రాజెక్టులను తీసుకొచ్చి, వాటిని కడతాము, కట్టి దాంట్లో నీళ్లు నిలబెడతాము, దాని ద్వారా పవర్ జనరేట్ చేస్తాము, పవర్ జనరేట్ చేసింది లిఫ్ట్ ఇరిగేషన్‌కి ఇస్తామంటే ఎట్లా సార్? అసంబంధంగా మంత్రిగారు మాట్లాడుతూ తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదు. ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ అడిషనల్‌గా ఎంత క్రియేట్ చేయదలచుకున్నామో చెప్పాలి. పోలవరం గురించి మాట్లాడారు. With all the due respects నేను ఒకటే చెప్పదలచుకున్నాను. పోలవరం ప్రాజెక్టు మీద సి.పి.ఐ(యం) పార్టీ స్టాండ్ ఒకటి. వేరే పార్టీలకు ఇంకొక స్టాండ్ ఉంది. కాలువలు త్రవుతున్నారు, డ్యాం కట్టలేదం ంటే, డ్యాం కడతాము పదేళ్లు పడుతుంది అంటున్నారు. పవర్ జనరేషన్ ఎప్పుడు స్టార్ట్ అవుతుంది సార్? లిఫ్ట్ ఇరిగేషన్ రెండేళ్లలో స్టార్ట్ అవుతుంది. చెప్పకపోతే మంచిది దానిని రెక్టిఫై చేసి చెప్పవచ్చు. దాని మీద చాలా ప్రకటనలు వచ్చాయి. స్పష్టత ఇస్తే మాకు మంచిది. రెండవది సార్, దుమ్ముగూడెం ఏ స్టేట్‌లో ఉంది? కేవలం రిపోర్ట్ పిలిచారు, ఏదో ఆస్ట్రియా అన్నారు, అమెరికా అన్నారు. దాని మీద స్పష్టత లేదు. దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్‌కి టెండర్ పిలిచారు, పవర్ ప్రాజెక్టులకు ఇంతవరకు టెండర్ పిలవలేదు. ఎప్పుడు ప్రాజెక్టులు కడతారు? సింగారెడ్డి పల్లి కాన్సెప్ట్ స్టేజ్‌లో ఉంది. సచివాలయం దాటి ఫీల్డ్‌కి పోయిందని నేను అనుకోలేదు. ఫీల్డ్ లెవల్‌లో ఇన్స్‌పెక్షన్ జరగలేదు. దాని మీద ప్రాజెక్టు రిపోర్ట్ రడీ కాలేదు, టై అప్ కాలేదు, టెండర్లు పిలవలేదు, ఫైనాన్షియల్ క్లోజర్స్ లేవు వాటి నుండి పవర్ జనరేట్ చేసి మేము ఏదో టై అప్ చేస్తామనడం కాదు. చాలా స్పష్టంగా చెబుతున్నారు సార్ మిత్రులు, ఈ ప్రభుత్వం వారు ఫీల్డ్‌కి పోరు, గెస్ట్‌హౌజులలో కూర్చొని అన్ని చేస్తారని చెబుతున్నాయి. క్లారిటి చాలా మందికి వచ్చింది రాష్ట్రప్రభుత్వ పని తీరు మీద. ప్రస్తుతం ఉన్నటువంటి పంటలకు సరఫరా చేయడమే చాలా ఇబ్బంది అవుతుంది. ముఖ్యమంత్రి గారు చాలాసార్లు చెబుతూ ఉంటారు. పనిచేస్తున్నాము మాకు ప్రచారం తక్కువ లభిస్తుందని కాని ఇక్కడ ప్రచారం ఎక్కువ ఉంది పని తక్కువ ఉంది. ఇది చాలా స్పష్టంగా ఎస్టబ్లిష్ అవుతుంది. వాటర్‌ని ఏ రకంగా యుటిలైజ్ చేసుకోబోతున్నారని అడుగుతున్నాను. ఒక వైపు ప్రాంతాల మధ్య ఏ రకంగా వాటి గురించి మనం యుటిలైజ్ చేసుకోబోతున్నాము. రెండవది, ఉన్న వాటర్‌ను హైడల్ పవర్ జనరేట్ చెసుకొని క్రిందికి ఏ రకంగా వదలబోతున్నాము. పోలవరం తరువాత ఏ రకంగా కూడా యుటిలైజ్ చేసుకోలేరు. ఆ రకంగా హైడల్ పవర్‌కి ఎంత యుటిలైజ్ చేసుకుంటున్నారు, అగ్రికల్చర్ డిమాండ్‌కి ఎంత యూజ్ చేస్తున్నారు, ఏ సీజన్‌లో ఎంత డివైడ్ చేస్తారనేది వాటర్ పాలసీ మీద చర్చ పెడతాము పెడతాం అన్నారు. 30 రోజులు గడచిపోయింది. వాటర్ పాలసీ మీద చర్చ జరగలేదు. ఈ లిఫ్ట్ ఇరిగేషనకి టై అప్ ఉందా అనినేను స్పష్టంగా అడుగుతున్నాను. ఇరిగేషన్ మీద వినడానికి వారికి సంసిద్ధత లేకపోతే ఎట్లా? వాస్తవాలు ప్రజలకు తెలియకూడదు, వారి భ్రమల్లో ఉండాలని అనుకొంటున్నారు. సింగారెడ్డి పల్లి ప్రాజెక్టు కేవలం ప్రతిపాదనల దశలో ఉంది. దాని నుండి 320 మెగావాట్లు మూడు సంవత్సరాలలో రావడం అనేది సాధ్యం కాదు. పులిచింతలలో 90 మెగావాట్లు అంటున్నారు. శ్రీశైలంలో నీళ్లు ఉన్నాయి. యూటిలైజ్ చేసుకోడానికంటే పీక్ డిమాండ్ సరిపోదు అంటున్నారు. పులిచింతలను ఎంతమేరకు జనరేట్ చేయగలుగుతారు. వుయ్ హ్యావ్ అవర్ ఓన్ లిమిటేషన్స్. హైడల్ పవర్‌ని పూర్తిగా అగ్రికల్చర్ యూజ్‌కి వాడడం అనేది సాధ్యం కాదు. రాష్ట్రంలో గ్యాస్ నిక్షేపాన్ని యుటిలైజ్ చేసుకుంటారా లేక థర్మల్ పవర్‌ని అడిషనల్‌గా జనరేట్ చేసుకుంటారా ఇవన్నీ ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వాన్ని రెండు మూడు స్పష్టంగా అడుగుతున్నాను. 24 గంటలు ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ప్రభుత్వం ఫ్రీగా ఇస్తుందా, ఇస్తే వాటికి అయ్యే ఖర్చు ఎంత? వాటర్ పాలసీ నిర్ణయం లేకుండా, హైడల్ కి ఎంత యూజ్ చేయబోతున్నారు, అగ్రికల్చర్‌కి ఎంత యూజ్ చెయ్యబోతున్నారు అనేది చెప్పాలి. వాటర్ పాలసీలో పవర్ జనరేషన్ కోసం వాటర్‌ను ఏ రకంగా వాడుకోబోతున్నారు, అగ్రికల్చర్ ప్రాయారిటీనా లేక హైడల్ పవర్ జనేషన్ ప్రయారిటీనా అనేది చెప్పాలి. లిఫ్ట్ ఇరిగేషన్‌కి పవర్ టైఅప్ ఎవరితోనైనా తీసుకున్నారా? ప్రస్తుతం ట్రాన్స్‌కో, జెన్కో ఉంది వాటితో టై అప్ గాని అగ్రిమెంట్స్ ఏమైనా ఉన్నాయా, వారు ఫలానా తేదీకి ఇంత పవర్‌ను మేము ఇవ్వగలుగుతాము అనే అగ్రిమెంట్స్ ప్రభుత్వానికి ఇచ్చారా? గ్యాస్ బేస్డ్ గాని థర్మల్ బేస్డ్ గాని ప్లాంట్స్ అడిషినల్‌గా పెడుతున్నారా? ఒక ఎకరానికి అడిషనల్ కాస్ట్ ఎంత అవుతుంది? ప్రస్తుతం ఉన్న అగ్రికల్చరల్ డిమాండ్ ఎంత? భవిష్యత్తులో ఎంత వస్తుంది? లిఫ్ట్ ఇరిగెషన్స్ ఎప్పటికి కంప్లీట్ అవుతాయి, హైడల్ జనరేషన్ ప్రాజెక్టులు ఎప్పటికి కంప్లీట్ అవుతాయని స్పష్టంగా అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, మొదటిగా పధ్నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్స్‌లో సుమారుగా 27 లక్షల 8 వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమానికి 3044 యూనిట్ల విద్యుచ్ఛక్తి, స్థాపిత సామర్థ్యం 15 వందల 85 మిలియన్ యూనిట్లు అవసరం అవుతుంది. ప్రాజెక్టు వారీగా ఇవ్వడం జరిగింది. హైడల్ పవర్ చాలా సంవత్సరాల నుండి జల విద్యుత్ ఉత్పాదనకు అవకాశం ఉన్నా, దానిని దృష్టిలో పెట్టుకోలేదుకాబట్టి, ఇప్పుడు జల విద్యుత్ ఉత్పాదన ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్స్‌కి చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నటువంటి మెట్ట ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ శరణ్యం.

ఉ.9.40

కరవు ప్రాంతాలకు, ఎగువ ప్రాంతాలకు నీరందించే కార్యక్రమాలతోబాటు నిర్లక్ష్యానికి గురైన జలవిద్యుత్ ఉత్పాదనపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి జలవిద్యుతుద్పాదనవల్ల వచ్చే విద్యుత్‌ను డెడికేటెడ్‌గా ఈ లిఫ్ట్ ఇరిగేషన్లకే ఇవ్వాలనే సూత్రప్రాయమైన, సిద్ధాంతపరమైన అంశాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునప్పై. అందులో భాగంగా ఇందిరాసాగర్ ప్రాజెక్టులో 960 మెగావాట్లు. Already tenders have been floated. That is in process. ఎందుకంటే ఈ పది సంవత్సరాలు అనే దానిలో వాస్తవం లేదు. ఆ రిపోర్టు మరి ఎక్కడినుండి వచ్చిందో నాకు తెలియదు కాని, అవకాశం దొరికితే ఈ రకంగా చెప్పే అలవాటు ఉన్నవాళ్లు కొద్దిగా మానుకొని దయచేసి టెండర్లు పూర్తిచేసి రెండు, మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామనే విషయాన్ని కూడా ప్రజలకు తెలియజేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. అదే విధంగా దుమ్ముగూడెం ప్రాజెక్టుకు సంబంధించి గతంలో రెండు ఫారిన్ కంపెనీలకు కన్సల్టెన్సీ ఇచ్చారు. రెండవ ఫారిన్ కంపెనీనుండి రిపోర్టు ఇటీవలనే వచ్చింది. దానిని క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీ.ఈ., సి డి .ఒ, డైరక్టర్, జెన్‌కో they are meeting and discussing about the report. The decision will be taken soon and tender process will go on. As far as Singareddipally is concerned - ఈ మధ్యనే కన్సల్టెన్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ , న్యూఢిల్లీవారిని ఐదు మాసాల లోపల రిపోర్టును ఇవ్వమని కోరడం జరిగింది. అదే విధంగా పులిచింతలలో ప్రస్తుతం జరుగుతున్న పనులకు అనుగుణంగా హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్లకు టెండర్లు పిలిచే అవకాశాన్ని మేము పరిశీలిస్తున్నాము. Civil works are already included therein. మీ అనుమానాలకు, ఆందోళనలకు తావు లేకుండా ప్రభుత్వం ఈ నాలుగు ప్రాజెక్టులద్వారా సుమారు 1690 మెగావాట్ల విద్యుదుత్పాదనకు కృషి చేస్తున్నది . టెండర్ ప్రాసెస్‌లో ఉంది కాబట్టి త్వరలోనే టెండర్లు పూర్తి చేసి డెడికేటెడ్‌గా ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ఇవ్వాలనే మాట కూడా చెబుతున్నాము. అదే విధంగా వాటర్ పాలసీ గురించి ప్రస్తావించాను . జల విధానం మీద ఈ హౌస్‌లోనే చర్చకు గత కొన్ని రోజులుగా అంశం పెండింగ్‌లో వుంది ఈ సందర్భంగా డిస్కస్ చేస్తామని చెబుతున్నాను. అదే విధంగా హైడల్ పవర్. ట్రాన్స్‌కో ప్రెజెంట్ డిమాండ్ ఎంతని అడిగారు. నా దగ్గర ఉన్న సమాచారం ఇస్తే మళ్లీ సరిపోకపోతే మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అంటారు కాబట్టి ట్రాన్స్‌కోవాళ్లకు ఈ ప్రశ్నవేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అదే విధంగా వచ్చే రోజులలో మొదటి దఫాగా వచ్చిన లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ప్రాజెక్టులు మొదలుపెట్టడంతోబాటుగా ట్రాన్స్‌కో, జెన్‌కోలను కన్‌సల్ట్ చేసే మా వివరాలను వారికిచ్చి, కరెంటు సరఫరా జరుగుతుందనే విషయాన్ని ధృవీకరించి ఈ ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది అధ్యక్షా . ఇంకొక విషయం ఏమంటే జల విద్యుత్ ఉత్పాదన లిఫ్ట్ ఇరిగేషన్‌లకు కూడా ఈ వర్షాకాల సమయంలోనే సుమారు 120 రోజులు వరుసగా లిఫ్ట్ చేసే అవకాశాలున్నాయి కాబట్టి ప్రస్తుతం నా అంచనా మేరకు ఖరీఫ్‌లో డిమాండ్ రబీలో ఉన్నంతగా ఉండదు కాబట్టి ప్రస్తుతం తీసుకొనే వాటికి సమస్య ఉత్పన్నం కాదనే ఉద్దేశంతోటే ట్రాన్స్‌కో, జెన్‌కోలను సంప్రదించిన తర్వాతనే ఈ కార్యక్రమాలను తీసుకున్నామని కూడా నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః సుబ్బారాయుడుగారూ,

శ్రీ కె. సుబ్బరాయుడుః అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని నేను కోరేది ముఖ్యంగా ఈ రోజున బోరుబావుల కింద మనకు రబీలో 21 లక్షల ఎకరాలు, ఖరీఫ్‌లో 50 లక్షల ఎకరాలకు మనం బోరుబావుల కింద వాటర్ ఇస్తే సగటున గంటకు 1610

మిలియన్ల యూనిట్లు ఖర్చు అవుతుంది అధ్యక్షా . అంటే ఇక్కడ 50 లక్షల ఎకరాలకు మనం యావరేజ్‌న తీసుకుంటే గంటకు 1610 మిలియన్ల యూనిట్లు ఖర్చు అవుతుంటే గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో రమారమి 30 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని చెప్పడం జరిగింది. గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా 30 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చినపుడు మంత్రిగారి రిపోర్టు ప్రకారం 3044 మిలియన్ల యూనిట్లు సరిపోతుందని చెప్పడం జరిగింది. ఈనాడు సప్లై చేస్తున్నటువంటి సరఫరాను దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను. కొత్తగా వచ్చేటటువంటి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ మీద ఇంత వ్యత్యాసం ఎలా ఉంటుంది? గంటకు 1610 మిలియన్లు ఉంటే ఈనాడు కేవలం మూడువేల మిలియన్ యూనిట్లు అనేది ఆచరణలో కరెక్టు కాదంటే ఇంకా ఎక్కువ డిమాండే ఉంటుంది. మనం ఈనాడు సరఫరా చేస్తున్నటువంటి పద్ధతులను బట్టి చెప్పాను. నా అవగాహన మీద చెప్పినటువంటి విషయం . దానిమీద గౌరవ మంత్రిగారు క్లారిటీ ఇవ్వాలి. ఇప్పటివరకు గౌరవముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మొదటి రెండు సంవత్సరాలలో 11, 12 ప్రాజెక్టులు వస్తాయని చెప్పారు. 5 సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో కంప్లీట్ చేస్తున్నామని చెప్పారు అయితే ఇందిరాసాగర్‌గాని, దమ్ముగూడెంగాని, సింగిరెడ్డిపాలెంగాని, పులిచింతలగానీ, ఇవన్నీ కూడా ఇంకా స్టార్టింగ్ స్టేజ్‌లో ఉన్నాయి. టెండర్లు కూడా పిలవలేదు. అంటే ఇప్పటివరకు రెండు సంవత్సరాలలో ఎంత ఆయకట్లు అదనంగా వచ్చింది ? ఈ లిఫ్టులకు ఏ విధంగా పవర్ జనరేట్ చేస్తున్నారు? మీరు ఇచ్చినటువంటి లెక్కల ప్రకారం ఏవిధమైన ప్రాజెక్టు కూడా ఇంతవరకు జనరేట్ కాలేదు కాబట్టి ఎప్పటివరకు వస్తుందనేది గౌరవ మంత్రిగారు చెప్పాలి . అంటే రెండు పంటలకా? ఒక పంటకా? 24 గంటలు సప్లై చేస్తారా, 5 గంటలు సప్లై చేస్తారా, 6 గంటలు సప్లై చేస్తారా, 9 గంటలు సప్లై చేస్తారా గౌరవ మంత్రిగారు మీద్వారా సమధానం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: Yes, Narendra Kumar garu

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా , నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఎత్తిపోతల ద్వారా ఏ 14 ప్రాజెక్ట్సు అయితే తీసుకున్నారో , అవి ఏ సంవత్సరంలో ఏ ఏ ప్రాజెక్ట్సు పూర్తి చేయాలనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ? అంటే సంవత్సరంలోపు ఎన్ని ఎత్తిపోతలు పూర్తిచేస్తారు? రెండు సంవత్సరాలలోపు ఎన్ని చేస్తారు? మూడు సంవత్సరాలలోపు ఎన్ని పూర్తి చేస్తారనేది చెప్పాలని కోరుతున్నాను . అలాగే వాటికి కావలసిన విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని పోలవరం నుండి, దు మ్ముగూడెంనుండి, సింగిరెడ్డిపల్లె ప్రాజెక్టునుండి, పులిచింతలనుండి ఇస్తామని చెప్పారు. ఇందిరాసాగర్ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తిచేయాలని ప్రభుత్వం అనుకొంటుంది ?దు మ్ముగూడెం గురించి చెప్పారు. ఒక కంపెనీ వచ్చిందని ప్రస్తుతానికి చెప్పారు. అలాగే సింగిరెడ్డిపల్లె గురించి కనీసం మంత్రిగారు ఇక్కడైతే చెప్పారు గాని మాటల్లో దాని గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వుందనే దానిలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే పూర్తయ్యే ఎత్తిపోతల ప్రాజెక్టులకి జల విద్యుత్‌కి, ఈ రెండింటికీ కూడా అనుసంధానం లేదని మంత్రిగారి సమాధానంలో స్పష్టమవుతూ ఉంది. అందుకే మేము మంత్రిగారిని ఖచ్చితంగా చెప్పాలని కోరుతున్నాము. ఏ సంవత్సరం ఎన్ని ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేస్తారు? ఏ సంవత్సరంలోపు జల విద్యుత్ ప్రాజెక్టు పూర్తి చేస్తారో ఖచ్చితంగా చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్: స్పీకర్ సార్, దయచేసి తమరిని కూడా ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. మంత్రులు సమాధానాలు చెప్పేటప్పుడు మా ఉపప్రశ్నలకు సమాధానాలు వస్తున్నాయా, లేదా అని తమరు చూసి....

మిస్టర్ స్పీకర్: మీ ప్రశ్నకు అనుబంధం ఉంటే వస్తుంది , లేకపోతే రాదు.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, నేను ఏ ఒక్కటీ డీవియేట్ కాలేదు. ఈ గవర్నమెంటులో ముఖ్యంగా ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఎట్లా తయారయ్యారు అంటే దానికి చిన్న ఉదాహరణ చెబుతాను. చిన్నప్పుడు ఏ ప్రశ్న అడిగినా కూడా ఆవు మీద వ్యాసానికే వచ్చి చెబుతారు. రెండేళ్లు, ఐదేళ్లు అంటున్నారు. ఆ రెండేళ్లు అయిపోయింది. ఇక మీకు మిగిలింది మూడేళ్లు . అయినా అదే రిపీట్ చేస్తున్నారు. ఇప్పుడు మీకు స్పష్టంగా ఒకటి చెబుతున్నాను హైడల్ జనరేషన్. ఈ లిఫ్ట్ ఇరిగేషనలో కేవలం 27 లక్షల ఎకరాలుగా అన్నారు . ఈ ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం నేను ఇప్పటికిప్పుడు రాసుకుంటే 40 లక్షల ఎకరాలు వచ్చింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం తాడిపూడి 2 లక్షల ఎకరాలు, పుష్కరం 2 లక్షల ఎకరాలు, గురు రాఘవేంద్ర 50 వేల ఎకరాలు, హెచ్ఎన్ఎస్ ఎల్ఐఎస్(ఫేజ్ 1) 6 లక్షల ఎకరాలు, చొక్కారావు ఎల్ఐఎస్ 6 లక్షల 50 వేల ఎకరాలు , శ్రీపాదసాగర్ 5 లక్షలు, దుమ్ముగూడెం 4 లక్షలు, ఆలీసాగర్ 60 వేలు, గుత్ప 30 వేలు, ఎఎంఆర్‌పి 2 లక్షల యాభైవేలు, రాజీవ్‌సాగర్ 2 లక్షల యాభైవేలు, మహాత్మాగాంధీ ఎల్ఐఎస్ (కల్వకుర్తి)6 లక్షలు, జవహర్ ఎల్ఐఎస్ (నెట్టెంపాడు) 2 లక్షల యాభై వేలు మొత్తం కలిపితే రమారమి 40 లక్షల ఎకరాలు వచ్చింది . మంత్రిగారు ఏమో రిప్లైలో 27 లక్షల ఎకరాలు అని చెప్పారు. ఈ ప్రభుత్వం ఒకవైపు హంద్రి నీవా స్టేజ్ఐఐ కు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది. మళ్లీ ఇందులో హెచ్ఎస్ఎన్ఎస్ ఫేజ్ఐ అంటుంది. సర్ ఇట్లా తక్కువ చేసి చూపించి రేపు ఈ కొశ్చన్ దాటి ముందుకు పోదామని ఆలోచన ప్రభుత్వానికి ఉంది . మేము ఆల్ ది ఫెయిర్‌నెస్ అడుగుతున్నాము. అవసరమైతే ఈ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇద్దామని అంటే మమ్ములను తప్పుదోవ పట్టిద్దామని చేస్తున్నారు. మేము మంత్రిగారిని అడుగుతున్నాము 40 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి విద్యుత్ అవసరం . రెండవది ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు 14లో 12 ప్రాజెక్టులను రెండేళ్లలోనో, మూడేళ్లలోనో కంప్లీట్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. స్టార్ట్ చేయబోయే ప్రాజెక్టులన్నీ మూడేళ్ల తర్వాతే. మంత్రిగారు నాతో ఏకీభవించారు. సార్, ఈ రిపోర్టులు కేవలం కాగితలకే పరిమితమైనవని నేను చెప్పినపుడు మంత్రిగారు ఒప్పుకున్నారు . దుమ్ముగూడెం రిపోర్టు స్టేజ్‌లోనే ఉందని చెబుతున్నారు. సంతోషం, వాటికి ఇంకా టెండర్లు పిలవలేదు. మరి అట్లానే ఈ సింగిరెడ్డిపల్లె కాన్సెప్ట్ స్టేజ్‌లో ఉందన్నారు. అది కూడా అదే స్టేజ్‌లోనే ఉంది. ఏది ఏమైనా మూడేళ్లలోపు హైడల్ జనరేషన్ సాధ్యం కాదు. మనం ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే కనీసం ఆరేళ్లో, ఏడేళ్లో పట్టే అవకాశం ఉంది.
ఉ. 9.50

ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే కనీసం ఆరేళ్లు ఏడేళ్లు పట్టే అవకాశం ఉంది. ఏ రకంగా లిఫ్ట్ ఇరిగేషన్‌కు టై అప్ ఇవ్వబోతున్నారు? అగ్రిమెంట్ ఉందా ట్రాన్స్‌కోతో అంటే సంప్రదింపులు చేస్తున్నాము, వారికి తెలిపాము అంటున్నారు. ఇది ఏ రకంగా ఉందో నేను చెప్పకూడదు. నేను క్యాటగారికల్‌గా అడిగాను. వాటర్ పాలసీ ఏమిటి? అగ్రికల్చర్ ప్రయారిటీనా, హైడల్ జనరేషన్ ప్రయారిటీనా? ఏ.పి ట్రాన్స్‌కో నుండి గాని జెన్కో నుండి గాని పవర్ ప్రాజెక్టులకు, పవర్ సప్లైకి అగ్రిమెంట్స్ చేసుకున్నారా? హైడల్ పవర్ జనరేషన్స్ ఎప్పటి లోగా వస్తాయి, లిఫ్ట్ ఇరిగేషన్ ఎప్పటి నుండి స్టార్ట్ అవుతుందో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యులు సుబ్బారాయుడు గారు, రబీ, ఖరీఫ్ స్టాటిట్‌టిక్స్ అంతా ఇస్తూ 1610 MU అని చెప్పారు. వారు గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు కాబట్టి వారికి తెలుసు. ప్రభుత్వం ప్రకటించిన డీటెయిల్స్ ఏవైతే ఉన్నాయో, Electricity for Agriculture 13,394 MU consumption ఉందని ఇచ్చారు. సంవత్సరానికి ఉన్న అగ్రికల్చర్ డిమాండ్ 2004-05 లో 13 వేల 394 యూనిట్లని నేను తీసుకున్న సమాచారం. ఈ 14 లిఫ్ట్ ఇరిగేషన్లకు మూడు వేల 44 యూనిట్లని స్పష్టంగా చెప్పడం జరిగింది. This is also around 22.46 or something less than 23% total present demand for the year for agriculture sector. అనేది గమనించవలసిందిగా కోరుతున్నాను. రెండు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో, తాడిపూడి, పుష్కరం ఈ రెండింటికి కలిపి 111 మిలియన్ యూనిట్లు. చొక్కారావు ఫేజ్.1 దాదాపు 99.84 మిలియన్ యూనిట్లు, అలీ సాగర్,గుత్పా 48.92 మిలియన్ యూనిట్లు, 34.57 మిలియన్ యూనిట్లు. ఇవి ప్రస్తుతం ఖరీఫ్‌కి ఆపరేషన్‌లోకి రాబోయే ఇరిగేషన్స్. మిగతావన్నీ కూడా కాంట్రాక్ట్ ఒప్పందాల మేరకు రెండు , మూడు

సంవత్సరాల వరకు ఉన్నాయి. ఎప్పుడు పూర్తవుతాయనే డీటెయిల్స్ కావాలంటే ఇస్తాను. ఇకపోతే AMRP ఆల్‌రెడీ వర్కింగ్. దానిగురించి ప్రత్యేకంగా చెప్పనక్కరేదు. ట్రాన్స్‌కో పవర్ సరఫరా చేస్తుంది. అదే విధంగా నరేంద్ర కుమార్ గారు ఇదే ప్రశ్న అడిగారు. రెండు సంవత్సరాలని చెప్పాను. పోలవరం, సింగారెడ్డి పల్లి కాగితాలకే పరిమితం అన్నారు. కాదు అధ్యక్షా, పోలవరంకి టెండర్లు పిలవడం జరిగింది. 2008-09 సంవత్సరాంతానికి పూర్తి చెయ్యాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. సింగారెడ్డి పల్లి పై కన్సెల్‌టెన్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్, న్యూఢిల్లీ వారికి ప్రాజెక్టు రిపోర్ట్ పంపించాము. ఇది 5 మాసాలలో పూర్తి చెయ్యాలని , ఈ నెల 8వ తేదీన వారికి అప్పజెప్పడం జరిగింది. దుమ్ముగూడంకి సంబంధించి it is in the final stages and the CE, CDO, GENCO is yet to give his final note and after that we we will go for tenders. అదే విధంగా ఇప్పుడు చేపట్టిన, చేపడుతున్న వాటికి కన్సెంట్ ఉందా అని ప్రస్తావించారు. మేము స్పష్టంగా చెబుతున్నాము. ట్రాన్స్‌కో, జెన్కోలతో సంప్రదించి వారికి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి ఈ కార్యక్రమాలు మొదలు పెట్టిన సంగతి సభ ద్వారా వారి దృష్టికి తెస్తున్నాను. మిగతా లిఫ్ట్ ఇరిగేషన్‌కి డీటెయిల్డ్ రిపోర్ట్ ఇస్తాను. ఇందులో ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంలో 58 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో 111.36 మిలియన్ యూనిట్లు కావలసిన అవసరం ఉంది తాడిపూడి పుష్కరానికి. రాయలసీమ ప్రాంతంలో 142 మెగావాట్స్ 285.54 మిలియన్ యూనిట్లు, అదే విధంగా తెలంగాణా ప్రాంతానికి 1378 మెగా వాట్ల అవసరంతో 2647 మిలియన్ యూనిట్లు అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, అధ్యక్షా, ...............

MR. SPEAKER: That is enough. స్పెసిఫిక్‌గా ప్రశ్నలకు ఆన్సర్ అయ్యాయి.

Question No. 4880 has been post posed at the request of the Member.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, అధ్యక్షా, ...............

MR. SPEAKER: You were given ample time. ఇరిగేషన్ డిమాండ్స్‌లో మాట్లాడండి.

(అంతరాయం)

ఒక క్వశ్చన్, రెండు క్వశ్చన్లని కాదండి. మీకు అరగంట ఇచ్చాను. ఇరిగేషన్ డిమాండ్స్ ఈరోజే ఉన్నాయి. Kindly cooperate with the Chair. I am sorry, this is not proper. 3 Members have been given the opportunity to speak. Neither it is an Half an Hour Discussion nor Short Discussion. In spite of that, ample time has been given to you. In spite of the fact that the Minister concerned has answer, some flexibility has been adopted. It is enough now.

(Interruptions)

మీరు అడిగిన దానికి ఆన్సర్ వచ్చింది. What is this? ఈ విధంగా చేస్తే ఎట్లా?

డా.ఎన్. జనార్ధన రెడ్డి: మంత్రి గారు సమాధానం చెబుతూ ఇందిరా సాగర్ ప్రాజెక్టు, దుమ్ముగూడెం, పులిచింతల, సింగారెడ్డి పల్లి ప్రాజెక్టుల గురించి చెబుతున్నారు. జూరాల పనులు అక్కడ జరుగుతున్నాయి. విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ప్రభుత్వానికి అది కూడా తెలియదు. ఎవరితో టై అప్ చేస్తున్నారంటే సరిగ్గా సమాధానం చెప్పడం లేదు మినిస్టర్ గారు. సరిగ్గా సమాధానం చెప్పనందుకు మేము నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు జూరాల విషయం ప్రస్తావించారు. ఏ రకంగా విద్యుత్ సప్లై చేస్తారని అడిగారు. డెడికేటెడ్ పవర్ ద్వారా జల విద్యుత్ ఉత్పత్తి నీటిపారుదల శాఖ ద్వారా చేస్తామనే విషయాన్ని గత అఖిలపక్ష సమావేశంలో, ఇక్కడ కూడా చెప్పడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, ఇదేమి పద్ధతి? డెడికేటెడ్ పవర్ సప్లై విషయంలో నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ఏ రకంగా ఉపాయోగిస్తాము, ఏ రకంగా తయారుచేస్తామో చెప్పడం జరిగింది. గౌరవసభ్యులు జూరాల విషయం ప్రస్తావించారు. This is already taken by the GENCO. Unnecessary they are making complaints.

## చేర్యాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు

ప్రశ్న నెం. 203(5354)

శ్రీ కె. ప్రతాపరెడ్డి (చేర్యాల) – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. వరంగల్లు జిల్లాలోని చేర్యాల మండలం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించే ప్రత్తిపాదన ఏదైనా ఉందా,

ఆ. అయితే, ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, చేర్యాల నియోజకవర్గం వరంగల్ జిల్లాలో మారుమూల ప్రాంతం. చుట్టుప్రక్కల ఉన్న మూడు జిల్లాలైన కరీంనగర్, మెదక్, నల్లగొండ ఈ జిల్లాలకు కూడా మారుమూల ప్రాంతం. ఇటువంటి పరిస్థితులలో మూడు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలు, 5 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు అయిదు వేల నుండి ఆరు వేల మంది పదవ తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. రెండు వేల విద్యార్థులు దాదాపు ప్రతిసంవత్సరం ఇంటర్మీడియేట్‌లో ఉత్తీర్ణులవుతున్నారు. డిగ్రీ చదవడానికి డిగ్రీ కాలేజి లేక చాలా మంది విద్యను మానేస్తున్నారు. ...కం ..

ఉ 10.00

అంతేకాకుండా ఇక్కడ రైతుల ఆర్థిక పరిస్థితి కూడా బాగాలేదు. అందువల్ల పై చదువుల గురించి రాష్ట్రంలో ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేదు. దాదాపు 5 శాతం మాత్రమే జిల్లాకు దగ్గరలో ఉన్న కాలేజెస్‌లో చదువుతున్నారు. మిగతా వారు చదువు మానేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఇక్కడ డిగ్రీ కాలేజ్ అవసరమని 2002 సంవత్సరంలో ఆనాటి కమిషనర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేశన్ ప్రభుత్వానికి రికమెండ్ చేశారు. చేర్యాలలో డిగ్రీ కాలేజ్ అవసరం ఉందని లెటర్ నెంబర్ 139/Admn.1-2/2001, 18.10.2001 ద్వారా గవర్నమెంట్‌కు కమిషనర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రికమెండ్ చేశారు. కానీ దురదృష్టవశాత్తు అప్పటి ప్రభుత్వం మంజూరు చేయలేదు. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకు మంజూరు చేయలేదు. 4.11.2004 లో గౌరవ ముఖ్యమంత్రిగారిని కలసి చేర్యాలలో డిగ్రీ కాలేజ్ అవసరం ఉందని తప్పకుండా మంజూరు చేయాలని కోరడమయింది. అదే విధంగా ఉన్నత విద్యాశాఖామంత్రి గారిని కూడా కోరడమయింది. ప్రైవేట్ కాలేజ్ పెట్టుకోవడానికి గతంలో ఒకసారి అడ్వర్టయిజ్ చేసినా ఎవరూ కూడా సాహసించి ముందుకు రాలేదు. మొన్న కూడా 28.2.2006 లో మళ్లీ A.P. State Council of Higher Education వారు చేర్యాలలో డిగ్రీ కాలేజ్ కొరకు ప్రైవేట్ యాజమాన్యం నుంచి

దరఖాస్తు కోరడం జరిగింది. ఇది చాలా వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ ఫీజులు కట్టి పిల్లలను చదివించే స్థితిలో తలిదండ్రులు లేరు. పేద రైతులు. అందుకని ప్రైవేట్ వారు ముందుకు రావడం లేదు. కనుక ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఉంది కాబట్టి, అవసరం ఉంది కాబట్టి మేము కోరుతున్నాము. ప్రైవేట్ యాజమాన్యం ఎవరైనా ఒకవేళ ముందుకు వచ్చినా ఫీజులు కట్టి చదివే పరిస్థితిలో పిల్లలు లేరు. విద్య యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని మాకు వెంటనే వచ్చే సంవత్సరం నాటికి డిగ్రీ కాలేజ్ ఇవ్వాలని కోరుతున్నాను. జూనియర్ కాలేజెస్ కూడా ఈ మంత్రి గారి సబ్జక్టే కాబట్టి మాకు నాలుగు మండలాలు ఉంటే మూడు మండలాలకే జూనియర్ కాలేజెస్ ఉన్నాయి. నర్సన్నపేట మండలంలో జూనియర్ కాలేజ్ లేదు. మంత్రి గారు ఇస్తాము అన్నారు. చేర్యాలలో డిగ్రీ కాలేజ్, నర్సన్నపేటలో జూనియర్ కాలేజ్ రాబోయే సంవత్సరంలో ఇవ్వాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు:- ప్రభుత్వం కొత్తగా డిగ్రీ కళాశాలలు శాంక్షన్ చేసే అవకాశం లేదు.

(అంతరాయం)

(శ్రీమతి పి. అరుణ, శ్రీమతి ఎల్. లలిత కుమారి, శ్రీమతి ఎ. శ్రీదేవి తమకు అవకాశం ఇవ్వాలంటూ కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:- After 9.30 only single supllementary. Even ladies are not exumpted. దీనిలో అందరికీ ఒకే రూల్ ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ పి. వెంకటేశ్వర రావు:- ఇంతకు ముందు 2000-2001 లో జగిత్యాలలో డిగ్రీ కాలేజ్ స్టార్ట్ అయింది. ఆ తరువాత డిగ్రీ కాలేజ్ స్టార్ట్ చేయలేదు. అప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మేము ప్రారంభించము. ప్రైవేట్ కాలేజెస్‌ను ప్రోత్సహిస్తాము అని చెబుతూ వచ్చారు. అదే ప్రయత్నంలో ఈ రోజు కూడా ప్రభుత్వం కంటిన్యూ చేస్తున్నది. దాదాపు 300 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగినట్లు చేర్యాల కాన్‌స్టిట్యుయన్సీలో ఇంతకు ముందు ఆల్‌రెడీ ఒక ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ డిగ్రీ కాలేజ్ ఉంది. కానీ అక్కడ కేవలం 24 మంది మాత్రమే చేరారు. గవర్నమెంట్ నాలుగు పోస్టులకు మాత్రమే పర్మిషన్ ఇచ్చింది. ఆ కాన్‌స్టిట్యుయన్సీలో ఆ పర్టిక్యులర్ కాలేజ్‌లో 24 మంది మాత్రమే చేరారు. కాబట్టి అక్కడ కాలేజ్ లేదన్న మాట వాస్తవం కాదు. ప్రైవేట్ కాలేజ్ ఉంది కానీ స్టూడెంట్స్ లేరు. ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలు వచ్చే పరిస్థితి లేదు. గవర్నమెంట్ కళాశాల ప్రారంభించే ఆలోచన ప్రభుత్వానికి లేదు.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ):- స్పీకర్ సర్,

MR.SPEAKER; After 9.30 no exemption.

శ్రీ కె. ప్రతాప్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు చెప్పిన విధంగా చేర్యాలలో ప్రైవేట్ యాజమాన్యం వారు కాలేజ్ స్టార్ట్ చేశారు. కానీ ఆ కాలేజ్‌కు సరిపోయే అకామడేషన్ లేదు. అందుకని ఎవరూ చేరడం లేదు. ఫీజులు కూడా చాలా ఎక్కువ పెట్టారు. నేను ముందే చెప్పాను. మాది చాలా వెనుకబడిన ప్రాంతం. గత పది, పన్నెండు సంవత్సరాల నుంచి వర్షాలు లేక రైతులు వలసపోతున్నారు. కాబట్టి అక్కడ ఫీజు కట్టె పరిస్థితులు లేవు. కాబట్టి ఆ కాలేజ్‌లో ఎవరూ జాయిన్ కాలేదు. కూలీ చేసుకుంటూ బతుకుతున్నారు. ఉన్న కాలేజ్‌కు వసతి లేక, అకామడేషన్ లేక, లెక్చరర్స్ లేక అక్కడ ప్రైవేట్ యాజమాన్యం సక్సెస్ కాలేదు. కాబట్టి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కావాలి. మొత్తం మనం రాష్ట్రంలో 178 గవర్నమెంట్ డిగ్రీ కాలేజెస్ ఉన్నాయి. వరంగల్ జిల్లాలో ఆరు మాత్రమే ఉన్నాయి. అదే విధంగా 179 ప్రైవైట్ ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:– మీరు స్పెసిఫిక్‌గా అడిగారు. మంత్రి గారు చెబుతారు. కూర్చోండి.

శ్రీ కె. ప్రతాప్ రెడ్డి:– యావరేజ్ తీసుకుంటే ప్రతి జిల్లాలో 10 నుంచి 13 ఉన్నాయి. వరంగల్ జిల్లాలో ఆర్.ఇ.సి ఉంది. ఎంతో మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్నారు.

MR. SPEAKER; Anything related to the main question Minister garu if you want to add anythjing more.

శ్రీ పి. వెంకటేశ్వర రావు:– ఇంతకు ముందు చెప్పినట్లు ప్రభుత్వం మటుకు కొత్తగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు స్థాపించే ఆలోచన లేదు. గౌరవ సభ్యులకు రీజియన్‌వైజ్ చెప్పమంటే చెబుతాను. ఆ మెటీరియల్ నా దగ్గర ఉంది. చదవమంటే మొత్తం చదువుతాను. ఏ ఏ జిల్లాలో ఏ ఏ కాన్‌స్టిట్యుయన్సీలో లేవు అన్నది చెబుతాను. ఆంధ్రకు సంబంధించి 134 కాన్‌స్టిట్యుయన్సీస్ ఉంటే 84 కాన్‌స్టిట్యుయన్సీస్‌లో కాలేజెస్ లేవు. రాయలసీమలో 17 కాన్‌స్టిట్యుయన్సీస్‌లో డిగ్రీ కళాశాలలు లేవు. తెలంగాణా రీజియన్‌కు సంబంధించి 107 కాన్‌స్టిట్యుయన్సీస్ ఉంటే 52 కాన్‌స్టిట్యుయన్సీస్‌లో కాలేజెస్ లేవు. పర్సెంటేజ్‌వైజ్ తీసుకుంటే మొట్టమొదట ఆంధ్ర ప్రాంతంలో తక్కువ. ఆ తరువాత తెలంగాణా. ఆ తరువాత రాయలసీమ ప్రాంతంలో డిగ్రీ కాలేజీలు లేని పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో దేశంలో కనుక చూస్తే ఆంధ్ర ప్రదేశ్ అన్ని రాష్ట్రాలకంటే కూడా మన రాష్ట్రంలో ఎక్కువ అని మనవి చేస్తున్నాను. కంపారిటివ్‌గా చూస్తే కేరళలో 38, కర్నాటక 166, ఒరిస్సా 50, మహారాష్ట్ర 26, తమిళనాడులో 67, మనరాష్ట్రంలో 178 గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఈ రకంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉండవలసిన దానికన్నా ఎక్కువగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి అని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

**భవనాల క్రమబద్ధీకరణ పథకం క్రింద వసూళ్లు**

ప్రశ్న నెం.204 (5080)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) భవన క్రమబద్ధీకరణ పథకం (బిఆర్ఎస్) ద్వారా హైదరాబాదులో 2004, జూన్ వరకు ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం ఎంత?

ఆ) ఆ మొత్తంలో ఖర్చు చేసిన పైకం ఎంత? అందుకు సంబంధించిన వ్యయం వివరాలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ః**

అ) భవన క్రమబద్ధీకరణ పథకం క్రింద, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను/ స్థానిక సంస్థలు క్రమబద్ధీకరణ మొత్తాలను వసూలు చేసేందుకు సమర్థ అధికారం కలిగి ఉన్నాయి. 1998 నుండి 2004 వరకు గల కాలంలో భవన క్రమబద్ధీకరణ సధకం (బిఆర్ఎస్) క్రింద హైదారాబాదు మునిసిపలు కార్పొరేషన్ రు.40.24 కోట్ల మొత్తాన్ని వసూలు చేసింది.

ఆ) భవన క్రమబద్ధీకరణ (బిఆర్ఎస్) పథకం క్రింద వసూలు చేసిన మొత్తాన్ని రోడ్ల విస్తరణ, పార్కులు ఆటస్థలాలు మున్నగువంటి అభివృద్ధికర పనుల కోసం ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, బిఆర్ఎస్ స్కీమ్ అన్నది 1998 లో జి.ఒ తీసుకు రావడం జరిగింది. దాని మీద మంత్రి గారు రు.40.24 కోట్లు వసూలు అయిందని చెబుతున్నారు. ఇప్పుడు ఎవరికైనా క్రమబద్ధీకరణ చేయాల నప్పుడు మునిసిపల్ కార్పొరేషన్ కానీ స్థానిక మునిసిపాలిటీలకు కానీ ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? మీరు ఎన్ని రెగ్యులరైజ్ చేశారు? మీకు ఎన్ని అప్లికేషన్స్ రెగ్యులరైజ్ చేయమని ఎంతమంది అప్లికేషన్స్ పెట్టుకున్నారు? వారు చెప్పిన లెక్క ప్రకారం 1988 నుంచి 2004 వరకు మీకు ఎంతమంది అప్లికేషన్స్ పెట్టుకున్నారు? అప్లికేషన్స్ పెట్టుకున్న వారు ఎంతమంది డబ్బులు కట్టారు? ఎంతమందివి పెండింగ్‌లో పెట్టారు? ఎంతమందికి రిజెక్ట్ చేశారు?
ఉ.10.10

కావున నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, రెగ్యులరైజేషన్ కొరకు డబ్బులు కట్టిన వారికి రెగ్యులరైజేషన్ చేశామని మున్సిపల్ కార్పొరేషన్, అటువంటి వారికి మీరేమైనా లెటర్లు ఇచ్చారా? 1998 సంవత్సరం తరువాత కూడా చాలా unauthorised constructions వచ్చాయి. దీనికి ఎక్కడో ఒక చోట ఫుల్‌స్టాప్ పెట్టండి. అనాథరైజ్డ్‌గా కట్టుకున్న తరువాత కొన్ని రోజులకు రెగ్యులరైజ్ చేసేసి వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. అన్ని పర్మిషన్లు ఉన్న వారికి కల్పించడం లేదు. నిబంధనల్ని డీవియేట్ చేస్తూ పెద్ద పెద్ద బిల్డర్లు అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ చేస్తున్నారు. అటువంటి వారికి మున్సిపల్ చట్టం ప్రకారం భారీ మొత్తంలో పెనాల్టీలు విధించాలి. కాని మీరు నాలుగైదు వందల రూ.ల మాత్రమే పెనాల్టీ వేస్తున్నారు. అది పెద్ద పెద్ద బిల్డర్లుకు పెద్ద కష్టమేమి కాదు. ఈజీగా కట్టేస్తున్నారు. అదే పేద వాళ్లు కట్టుకున్న ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం లేదు. అంతేకాకుండా బిల్డర్లకు అయితే తొందర తొందరగా రెగ్యులరైజ్ చేయడం జరుగుతోంది. రెగ్యులరైజేషన్ కింద రూ.40 కోట్లు వచ్చాయని మంత్రిగారు చెప్పారు. ఈ విధంగా వచ్చిన మొత్తాన్ని రోడ్ల అభివృద్ధికి కాని, లైటింగ్ కొరకు కాని ఖర్చు పెట్టాలి. ఈనాడు హైదరాబాద్ సిటీలో రోడ్లు వెడల్పుగా లేక చాలా ఇబ్బంది అవుతోంది. మెట్రో రైల్ లైన్ వేయాలని అందరం కలిసి చెప్పినా ఏమి కాలేదు. మీకు తెలుసు గత సంవత్సరం వర్షాలు బాగా పడిన సందర్భంగా బ్యాంకులో పనిచేసే భార్యాభర్తలు స్కూటర్ మీద వెళ్లుతుండగా, భార్య Manhole లో పడి, ఎక్కడో మూసీ నదిలో తేలింది. అదే విధంగా కవాడీగూడలో ఒక విద్యార్థి స్కూల్‌కు పోతుంటే Manhole లో పడి చనిపోయాడు. ఈ విధంగా ఇంత సీరియస్‌గా పరిస్థితి ఉంటే గవర్నమెంట్ ఎక్కడ ఖర్చు పెడుతున్నది? ఇందాక హుడా గురించి అడిగినా సరిగా జవాబు రాలేదు. ఆక్షన్ ద్వారా భూములను అమ్మి, గవర్నమెంట్‌కు ఆ డబ్బును జమ చేస్తున్నామని ఇందాక మంత్రిగారు చెప్పారు. అసలు హుడాకు ఎక్కడ స్వంతంగా భూములున్నాయి? అవన్నీ ప్రభుత్వానివే కదా ! ఇప్పుడు ఈ ప్రశ్న విషయానికి వస్తే, రెగ్యులరైజేషన్ కింద వచ్చిన మొత్తాన్ని జీతాల కొరకు ఖర్చు పెట్టకూడదు అని ఉంది. కాబట్టి మీకు వచ్చిన 42 కోట్ల రూ.లను మీరు దేనికి ఎంత ఖర్చు పెట్టారో కొద్దిగా డిటేల్స్ ఇస్తే, తరువాత మళ్లీ అడుగుతాను.

Mr.Speaker : You are never satisfied.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, క్రమబద్దీకరణ కోసం 26,029 అప్లికేషన్లు వచ్చాయి. అందులో 12,145 ను క్రమబద్దీకరణ చేయడమయింది. 3585 తిరస్కరించబడ్డాయి. అర్హత ఉండి, ఫీజులు చెల్లించని కారణంగా పరిష్కారం కానివి 10 వేల అప్లికేషన్లు ఉన్నాయి. బిఆర్ఎస్ పథకం కింద రెగ్యులరైజేషన్ కొరకు పెనాల్టీ రూపంలో వసూలు చేసింది రూ. 40.25 కోట్లు . ఈ విధంగా వచ్చిన మొత్తం నుండి రోడ్ల వెడల్పు కార్యక్రమానికి రూ.25 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.12 కోట్లు, ఆట స్థలాలకు రూ. 4 కోట్లు, మొత్తం రూ.41 కోట్లు ఖర్చు పెట్టాము.

అధ్యక్షా, మన గౌ.సభ్యులు అడిగిన దానికి, వాలంటరీగా ముందుకు వచ్చి రెగ్యులరైజ్ చేయమని అడిగిన వారికి మాత్రమే చేయాలంటూ జి.ఓ. ఇష్యూ చేయడమయింది. అందుచేత వాలంటరీగా ముందుకు వచ్చిన వారందరికీ రెగ్యులరైజ్ చేశాము. కంపల్సరీగా చేసుకోవాలనే ఆదేశం లేనందు వల్ల చాలా మంది ముందుకు రాలేదు. అదే విధంగా ఎక్కువుగా ఫీజులు వసూలు

చేయాలని గౌ.సభ్యులు సూచించారు. డీవియేషన్‌లో పది శాతం కంటే ఎక్కువ ఉంటే రెగ్యులరైజ్ చేయడానికి వీల్లేదని గౌ.హైకోర్టు ఒక ఆదేశం ఇవ్వడం జరిగింది. వారి ఆదేశానుసారం, 10 శాతం కంటే ఎక్కువ డీవియేషన్ ఉంటే అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడం జరుగుతోంది. గౌ.సభ్యులు చెప్పినట్లుగా 30-6-1998వ తేదీన జారీ చేసిన జి.ఓ. ద్వారా బిఆర్ఎస్ స్కీమ్ అమల్లోకి వచ్చింది. ఇది రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీలకు, కార్పొరేషన్లకు వర్తిస్తుంది. ఈ పథకం కింద అక్రమ కట్టడాల నిర్మాణ వివరాలను తెలియచేస్తూ, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, వాలంటరీ డిక్లరేషన్ ఇచ్చిన వారికే మాత్రమే అవకాశం ఇచ్చాము. పెనాల్టీ విషయానికి వస్తే, రెసిడెన్షియల్ అయితే 15 శాతం డీవియేషన్ ఉంటే, చ.అ.కు రూ.15 చొప్పున జరిమానా విధిస్తున్నాము. హాస్టళ్లు, స్కూళ్లు, కాలేజీలు అయితే చ.అ.కు రూ.25 లు వసూలు చేస్తున్నాము. కమర్షియల్ అయితే చ.అ.కు రూ.60 నుండి 100 వరకు విధిస్తున్నాము. అపార్టుమెంట్లకు అయితే, ప్రతి ఫ్లాట్‌కు నాలుగు నుండి అయిదు వేల రూ.ల చొప్పున పెనాల్టీ వేసి, వసూలు చేయడం జరుగుతోంది. పర్మిషన్ లేని ప్లాట్లకు అయితే 8 నుండి 10 వేల రూ.ల వరకు రెగ్యులరైజేషన్ కొరకు పెనాల్టీ విధిస్తున్నాము. చిన్న చిన్న గుడిసెలు కాని, పెంకుటిళ్లు కాని పర్మిషన్ లేకుండా కట్టుకుంటే రూ.750 నుండి రూ. 1000 లు వరకు విధిస్తున్నాము. అయితే వేర్వేరు మున్సిపాల్టీల్లో వేర్వేరు రేట్లు ఉన్నాయి. హైకోర్టు ఆదేశాలకు లోబడే రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము తప్ప వేరే ఆలోచన ఏమి లేదని చెప్పి గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి : సార్, మంత్రిగారు జవాబు బాగానే ఉంది. కాని పంజాగుట్టలో గోల్డ్‌స్పాట్ బిల్డింగ్ ఉంది. అది పూర్తిగా అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్. దానికి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పర్మిషన్ ఇవ్వలేదు. ఎవరూ ఇవ్వలేదు. మరి అక్కడ అంత పెద్ద బల్డింగ్ ఎట్లా కట్టారు? ఎవరు రెగ్యులరైజేషన్ కొరకు పర్మిషన్ ఇచ్చారు? అదే విధంగా పంజాగుట్ట వద్ద హైదరాబాద్ సెంట్రల్ ఉంది. అది మొత్తం డీవియేషనే. 100 గజాల్లో , 50 గజాల స్థలంలోనే నా నియోజకవర్గంలో పెద్ద పెద్ద మాల్స్ కడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్‌లో అయితే ఈ మధ్యనే థియేటర్ల నిర్మాణానికి కూడా పర్మిషన్ ఇచ్చారు. థియేటర్‌లో నుండి బయటకు రావాలంటే కష్టమవుతోంది. దాని మీద ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? ఈమధ్యనే హైకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ అన్నింటికి కరెంట్ కనెక్షన్, వాటర్ కనెక్షన్ ఇవ్వవద్దని హైకోర్టు ఆదేశించిన మాట వాస్తవమేనా? ఇటువంటి అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ గురించి మూడు నెలల్లో రిపోర్టు ఇవ్వమని ఆదేశించిన మాట కూడా వాస్తవమేనా? వీటి మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, పర్మిషన్ లేకుండా కట్టే ఏ భవనానికి అయినా పర్మిషన్ ఇచ్చే సమస్యే లేదు. పెద్దలు గౌ.సభ్యులు హైదరాబాద్ సెంట్రల్ భవనాన్ని పర్మిషన్ లేకుండా కట్టారని చెప్పారు. ఇటీవలనే క్యాబినెట్ ఒక డెసిషన్ తీసుకున్నది. దాని ప్రకారం, నిబంధనల్ని చాలా స్ట్రిక్ట్‌గా అమలు జరుపుతున్నాము. మీకు కూడా తెలుసు అధ్యక్షా, పర్మిషన్ లేకుండా, డీవియేషన్‌తో బిల్డింగులు కట్టినట్లుగా మా నోటీసుకు రాగానే, మా అధికారులు వెళ్లి దానిని dismantle చేస్తున్నారు. ఒకవేళ పర్మిషన్ లేకుండా కడితే, పొరపాటున కూడా మేము రెగ్యులరైజ్ చేయడానికి వీల్లేదు. హైకోర్టు ఆదేశం ఉంది. హైకోర్టు ఆదేశాన్ని మేము తప్పకుండా అనుసరిస్తాము.

ఉ.10.20

పర్మిషను లేకుండా కట్టిన ఏ భవనాన్నీ రెగ్యులర్ చేసే అవకాశం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి : గోల్డుస్పాట్ వద్ద పంజాగుట్ట వద్ద without permission కట్టేరు. కట్టేరా లేదా? హైదరాబాదు సెంటర్లో డీవియేషన్సు ఉన్నాయి. ఇంతకు ముందు మునిసిపల్ కార్పొరేషను వారు నోటీసు ఇచ్చారు. అధ్యక్షా, వారు సరైన జవాబు ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్ : వారు చెప్పారు. He has already told you.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ట్రాఫిక్ పోలీసు అడిషనల్ కమిషనర్ హైదరాబాదు సెంట్రల్‌లో సినిమా థియేటర్‌లకు పర్మిషన్ ఇవ్వడానికి అభ్యంతరం చెప్పిన మాట వాస్తవమా? కోఠిలో మల్టీప్లెక్స్ అనాథరైజ్డ్‌గా కట్టేరు, అది తగులబడిపోయింది. జాగా కొన్నవారికి నష్టం వచ్చింది. ప్రాణాలు పోతున్నాయి. గోల్డుస్పాట్ గురించి చెప్పమనండి. హైదరాబాదు సెంట్రల్ గురించి చెప్పమనండి. డీవియేషన్సు ఉన్నాయా లేవా?

శ్రీ కోనేరు రంగారావు : గోల్డుస్పాట్ వద్ద సెంట్రల్‌లో కట్టిన భవనానికి మా మునిసిపల్ పర్మిషనుతో నిర్మాణం చేశారు. ఫైర్ సర్వీసెస్ వారు ఫైర్ ఫైటింగ్ లేదని పర్మిషను ఇవ్వలే దు. అందుచేత, దానికి ఎన్ఓసి రావలసి ఉంది. భవనానికి మేము పర్మిషను ఇచ్చాము. ల్యాండు సీలింగ్ వాళ్లు, ఫైర్ ఫైటింగ్ పర్మిషన్సు ఇవ్వాలి. మేము రెగ్యులర్ చేయలేదు. భవన నిర్మాణానికి మేము పర్మిషను ఇచ్చాము. కాని కావలసిన ఎన్ఓసిలు డిపార్టుమెంట్సు ఇవ్వలేదు. అది మా బాధ్యత కాదు. అది తెచ్చుకున్నపుడు రెగ్యులర్ చేయడం గురించి ఆలోచిస్తాము.

శ్రీ పి. జనార్దన రెడ్డి : హైదరాబాదులోనే ఇట్లా చేస్తే ఎలాగ?

SRI AKBARUDDIN OWAISI : Speaker Sir, the scheme could be revised. We will get more than Rs. 500 crores.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ మీరేమైనా చెబుతారా?

శ్రీ కోనేరు రంగారావు : హోం మినిస్టరు గారికి, నాకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. అధికారులను కూర్చోబెట్టుకుని ఈ విషయంలో చర్చించమని అన్నారు. వారు చెప్పినట్లు, హైదరాబాదు సినిమా థియేటర్ల విషయంలో పోలీసు కమిషనరు గారు కూడా అంగీకరించారు. పర్మిషను ఇవ్వడానికి, ఎన్ఓసి ఇవ్వడానికి. ఎన్ఓసి వచ్చేక రెగ్యులర్ అవుతుంది.

( శ్రీ పి. జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఆల్‌రెడీ మీటింగు కన్వీన్ చేస్తున్నారు కదా. A Meeting will be convened, అని చెప్పారు. Minister for Municipal Administration along with the Home Minister will convene a meeting.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఎవరితో?

మిస్టర్ స్పీకర్ : వారు చెబుతున్నపుడు వినాలి మీరు. It is a departmental meeting. When the Minister replies, you have to listen. వారు ఏం చెప్పారు, హోం మినిస్టరు గారితో కలిసి సంబంధిత అధికారులతో మీటింగు పెడతామన్నారు. సమస్య పరిష్కారం కావాలి కదా. It is not proper.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఆఫీసర్సు కొల్యూడ్ అవుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఏదైనా ఉంటే రాయవచ్చు. రాయండి.

## గంగవరం ఓడరేవు నిర్వాసితులు

ప్రశ్న నెం.205(5396)

సర్వశ్రీ ఎం.ఎ. గఫూర్, నోముల నర్సింహయ్య, టి. వీరభద్రం (ఖమ్మం), పాటూరు రామయ్య (నిడుమోలు), సున్నం రాజయ్య (భద్రాచలం), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్), కె. లక్ష్మణ మూర్తి (నాగూరు), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం) గౌరవనీయులైన రోడ్లు, భవనాలు, పోర్టుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. గంగవరం పోర్టు నిర్మాణంలో గంగవరం, దిబ్బపాలెం గ్రామాల మత్స్యకారులు, నిర్వాసితులైన ఇతర ప్రజలను ప్రభుత్వం గుర్తించిందా?

ఆ. అయితే, ఏదైనా పునరావాస ప్యాకేజిని ప్రకటించడం జరిగిందా? దాని వివరాలేమిటి?

ఇ. దిబ్బపాలెం గ్రామానికి ప్యాకేజిని కుదుర్చుకోగా గంగవరం గ్రామానికి పునరావాస ప్యాకేజిని ప్రకటించకపోవడానికి కారణాలేమిటి?

**రోడ్లు, భవనాలు, పోర్టుల శాఖ మంత్రి (శ్రీ జక్కంపూడి రామమోహన రావు):**

అ. గంగవరం పోర్టు నిర్మాణం వల్ల దిబ్బపాలెం గ్రామం ఒక్కటే నిర్వాసితమయింది.

1. దిబ్బపాలెం గ్రామంలో 1038 కుటుంబాలను నిర్వాసిత కుటుంబాలుగా గుర్తించడం జరిగింది. వీరిలో 550 కుటుంబాలు మత్స్యకారుల కుటుంబాలు. వారికి పునరావాస ప్యాకేజిని అందజేయడమయింది.

2. గంగవరం గ్రామం సముద్ర తీరానికి 2 కి.మీ. లకు పై బడిన దూరంలోఉంది. గంగవరం పోర్టు నిర్మాణం వల్ల ఇది నిర్వాసితం కాలేదు.

ఆ. దిబ్బపాలెం నిర్వాసిత కుటుంబాలకు ఈ క్రింది ప్యాకేజిని అందజేయడమయింది.

1. ఉచిత ఇంటి స్థలాలు.
2. రూ.44,500ల ఏక మొత్తం.
3. ఇంటి నిర్మాణానికి ఇంటి రుణం.
4. రూ.6.00 కోట్ల అంచనా వ్యయంతో పెదగంట్యాడ, గాజువాక లే అవుట్‌లలో రోడ్లు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్సు మొదలైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడం. పాఠశాలలు, కమ్యూనిటీ హాల్సు మొదలైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడం.
5. రూ.4.55 కోట్ల పెట్టుబడి వ్యయంతో యారాడ సముద్రతీరం వద్ద చేపలు పట్టుకునేందుకు వీలు కల్పించడం కోసం '' ఫిష్ ల్యాండింగ్ సెంటర్'' ను ఏర్పాటు చేయడం, హిల్టాప్ రోడ్డుకు కనెక్టివిటీని ఇవ్వడం.

6. పోర్టులలో లభ్యంగా ఉన్న ఉద్యోగ అవకాశాలలో సమారు 300 ఉద్యోగాలను ప్రాజెక్టు వలన నష్టపోయిన కుటుంబాలకు వారి అర్హత, యోగ్యతల ఆధారంగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఇ. గంగవరం గ్రామం, గంగవరం పోర్టును అభివృద్ధి పరచడం మూలంగా నిర్వాసితం కాలేదు. అయితే, కొంతమంది మత్స్యకారులు దిబ్బపాలెం సముద్రతీరంలో వేట కార్యకలాపాన్ని నిర్వహించుకొంటున్నారు. దిబ్బపాలెం మత్స్యకారులతో సమానంగా యారాడ సముద్ర తీరాన్ని గంగవరం గ్రామానికి కూడా అందుబాటులో ఉంచడమయింది. 91 బోట్లు, 429 మంది కార్మికులను గుర్తించి, ఆ వివరాలను గ్రామంలో ప్రచురించడం జరిగింది. పునరావాస ప్యాకేజి కింద గుర్తించబడిన దిబ్బపాలెం గ్రామంలో 1038 కుటుంబాలలో 550 కుటుం బాలు మత్స్యకారులకు చెందిన వారు.

వారికి ఈ క్రింది ప్యాకేజిని అందజేయడమయింది :

i. బోట్లను దిబ్బపాలెం నుండి యారాడ సముద్ర తీరానికి తరలించుకోవడం కోసం రూ.15000లు.

ii. నిర్వహణ ఛార్జీల నిమిత్తం నెలకు ఒక్కో బోటుకు రూ.3,000లు.

iii. కార్మికులు పోర్టులో లేదా సంబంధిత యూనిట్లలో శాశ్వత/తాత్కాలిక జీవనోపాధి దొరికేంతవరకూ లేదా యారాడ ఫిష్ ల్యాండింగ్ సెంటర్, హిల్‌టాప్ రోడ్డు నిర్మించేంత వరకూ ఈ రెండింటిలో ఏది ముందు అయితే అంత వరకు నెలకు ఒక్కో బోటు మీద కార్మికునికి రూ.3000లు.

iv. కుంటా నెట్లు గల ఒక్కో కార్మికునికి రూ.2000 లు.

v. విసురు నెట్లు గల ఒక్కో కార్మికునికి రూ.1500లు.

vi. మహిళా మత్స్యకారులకు ఎస్.జి.ఎస్.ఆర్.వై. రుణాలకు సమకూర్చడ మవుతుంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం ఎంత నిర్దయగా ఉందంటే అభివృద్ధి పేరుతో మత్స్యకారుల గొంతులను నిశ్శబ్దంగా కోస్తామనే పద్ధతిలో మంత్రి గారు చెబుతున్నారు. దిబ్బపాలెం, గంగవరం రెండు గ్రామాలు గంగవరం పోర్టు వల్ల ఎఫెక్టు అవుతున్నాయి. అయితే దిబ్బపాలెం మాత్రం సీషోరులో ఉంది. గం గవరం కోస్తాతీరంలోఉంది. గంగవరంలో మత్స్యకారులు విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు కడుతున్నపుడు అక్కడ సముద్ర తీరంలో ఉన్న వారికి స్టీల్‌ప్లాంటు కోసం 2 కిలోమీటర్ల దూరంలో మార్చారు. ఇక్కడ మొత్తం కుటుంబాలను మంత్రి గారు పోయి చూసి రండి. మొత్తం కుటుంబాలన్నీ కూడా మత్సకారులవే. వారికి వేరే ఆస్తులు ఉండవు. వ్యాపారాలు ఉండవు. ఈ మత్స్యకారుల జీవితం సముద్రం మీద ఆధారపడి ఉంటుంది. పోర్టులు కట్టి, మత్స్యకారులకు స్థలాలు ఇస్తే గొడవ పెద్దగా ఉండదు. పోర్టుకు మేము వ్యతిరేకం కాదు. పోర్టు రావాలని మొట్టమొదటి నుంచి చెబుతున్నాము. గత ప్రభుత్వం హయాములో ప్రైవేటు పార్టనర్‌షిప్ ఇస్తామంటే వ్యతిరేకించాం. ఈ రోజు ఈ ప్రభుత్వం వచ్చేక ప్రభుత్వరంగంలో డెవలప్ చేయాలంటే , వారిచ్చిన దానికే తందానా అంటున్నారు. పోర్టుకు మేము వ్యతిరేకం కాదు. అభివృద్ధి పేరుతో వేలాది మత్స్యకారుల జీవితాలను నాశనం చేసే పద్ధతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. పెద్ద ఆందోళన జరుగుతోంది. ఈ ఆందోళనను లాఠీలతో అణచివేయాలనే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారితో మాట్లాడాలనే వైపుకి ప్రభుత్వం పోవడం లేదు. గంగవరంలో 2000 మత్స్యకారుల కుటుం బాలున్నాయి. రిపోర్టులున్నాయి. పోర్టు డెవలప్‌మెంటు అథారిటీ వాళ్లు స్టడీ చేసి గవర్నమెంటుకు రిపోర్టు ఇచ్చారు. దిబ్బపాలెంలో 1050 మంది ఉన్నారు. గంగవరంలో 2000 ఉన్నారు. ఈ కుటుంబాలు ఎఫెక్టు అవుతున్నాయి. పోర్టులు పెట్టిన చోట ఈ కుటుంబాలను ఆదుకోడానికి దేశంలో అనేక విధానాలున్నాయి. ఉదాహరణకు మహరాష్ట్రలో జెఎన్‌జెబి పోర్టు కట్టినపుడు నిర్వాసితులకు ఉద్యో గాలు ఇవ్వడమే కాకుండా నష్టపరిహారం చెల్లించిన మాట ఉంది. వారి జీవితాలు పోతున్నాయి. ఈ మత్స్యకారులకు సంబంధించి రిహాబిలిటేషన్ చేయడానికి గం గవరం దిబ్బపాలెంతో సహా అన్నీ ఒక యూనిట్‌గా తీసుకుని, రిహాబిలిటేషన్ ప్యాకేజిని ప్రకటిస్తారా లేదా?

ఎందుకంటే, ఆర్ఆర్ ప్రాజెక్టులో మత్స్యకారులకు సంబంధించి లేదు. ఈ ప్రాజెక్టు కోసం ఆర్ఆర్ ప్రాజెక్టు ఇచ్చారు. మత్స్యకారులకు ప్యాకేజీ లేదు. వారిని రిహేబిలిటేట్ చేయాలి. స్పెషల్ ప్యాకేజిని వర్కవుట్ చేసి, అనౌన్సు చేస్తారా లేదా?

రెండవది, నష్టపరిహారం ఇవ్వాలని మేము అడిగితే, ఇప్పుడు ఇంటి రుణం ఇస్తామని, ఎస్‌జెఎస్ఆర్‌పై కింద రుణం ఇస్తామని అంటున్నారు.

ఉ 10 .30

సార్ . ముసలివాళ్లకు పెన్షన్లు ఇస్తామనే విధంగా మీరు మాట్లాడుతున్నారు . గవర్నమెంట్ లో స్ఫూర్తి ఉందా ? . మత్స్యకారుల పట్ల సానుభూతి ఉందా ? మానవత్వంతో ఆలోచించండి . కాబట్టి ఈ మత్స్యకారులకు నష్టపరిహారం, ఇతర పోర్టులకు ఇస్తున్నవిధంగా ఒక్కొక్క కుటుంబానికి రు . 3 లక్షలు ఇస్తారా లేదా ? మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి . మూడవది కలక్టరుగారు ఒక ప్యాకేజ్ ఖరారు చేశారు . దిబ్బపాలెం గ్రామానికి సంబంధించి ప్యాకేజ్ వర్కవుట్ చేసిన సందర్భంలో పత్రికలలో కూడా వచ్చింది . మంత్రిగారికి తెలుసు . 250 నుండి 300 మంది వరకు పర్మినెంట్ ఉద్యోగాలు వారికి ఇస్తామని చెప్పారు . పోర్ట్ నిర్మాణంలో కూడా వారి అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు . ఇప్పుడు 30 ఉద్యోగాలు అంటారు . కలక్టరుగారు సంతకం చేసి గ్రామస్థులను మోసం చేశారా ? ఈ సభద్వారా మంత్రివర్యులు మత్స్యకారులను మోసం చేస్తున్నారా ? దిబ్బపాలెం, గంగవరం గ్రామాలలో అర్హులైన వారికి పోర్ట్‌లో అన్ని ఉద్యోగాలు క్వాలిఫికేషన్ బట్టి రిహ్యాబిలిటేషన్ చేయడానికి కమిట్‌మెంట్ ఇస్తారా లేదా అని ప్రభుత్వం చెప్పాలి . కమిటీ వాళ్లు హిల్‌టాప్ రోడ్ ఉంటే అప్పికొండ దగ్గర బోట్ ఫెసిలిటీ కల్పించి చేపలు పట్టిస్తామని అన్నారు . అక్కడ స్టీల్ ప్లాంట్ వలన వచ్చే విషపదార్థాలు చేరుతున్నాయి . చేపలు చచ్చిపోతున్నాయి . యారాడ దగ్గర చేస్తామని అంటే, వాళ్లు ప్రతిరోజూ ఈ 7 కిలోమీటర్లు, అక్కడ పెద్ద కొండ ఉంది . ఆ హిల్‌టాప్ ఎక్కి దిగి, చేపలు పట్టుకోవాలా ? 7 కిలోమీటర్లు ఎక్కి, దిగేప్పటికి అలిసి పోతాడు, చేపలు పట్టడం కాదుగానీ అక్కడే చనిపోతాడు . వారు చెప్పేది ఏమిటంటే, నల్లమారెమ్మ పాత్ర అనే చోట జట్టి ఏర్పాటుచేయాలనీ, అక్కడ ఒక 15 అడుగుల మేర కట్ చేసే అవకాశం ఉంది . ఈ 5 పాయింట్లకు స్పెసిఫిక్‌గా చెప్పాలి .

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : అధ్యక్షా, ప్రభుత్వానికి దిబ్బపాలెం నుండి పరిహారం కోసం ప్రత్యేకంగా దిబ్బపాలెం, గంగవరం గ్రామాలకు రు . 33 కోట్లు కేటాయించడం జరిగింది . పూర్తిగా నష్టపోతున్న దిబ్బపాలెం గ్రామస్థులతో కలక్టరుగారు మాట్లాడి వారిని సంతృప్తిపరచే విధంగా సెటిల్ చేశారు . టాక్స్ నడుస్తున్న దశలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ రావడం వలన చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము . త్వరగా పరిశీలిస్తాము . వారికి న్యాయం జరుగుతుంది . ఇందులో ఏమీ అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదతు . ఎన్నికల ప్రణాళిక దృష్ట్యా కొన్ని హామీలు ఇచ్చే పరిస్థితిలో లేము .

శ్రీ ఎం . ఏ . గఫూర్ : సార్, ఇక్కడ విశాఖ ఎన్నికల గురించి చర్చించడంలేదు . మత్స్యకారులను రిహ్యాబిలిటేట్ చేయాలని అంటున్నాము . దిబ్బపాలెంలో సంతృప్తి పడ్డారు అంటున్నాము . అయితే వాళ్లు ఎందుకు ఆందోళన చేస్తున్నారు ? పోలీసులు ఎందుకు లాఠీచార్జి చేశారు ? 39 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తునారు . అరెస్ట్ చేస్తున్నారు, వారిపై కేసులు పెడుతున్నారు . కొడుతున్నారు . వారు సంతృప్తి పడ్డారు అంటే ఈ సభద్వారా తప్పుడు సంకేతాలు ఇస్తున్నారు . ఇప్పుడు రిహ్యాబిలిటేషన్ ప్యాకేజ్ మత్స్యకారులతో సంప్రదింపులు జరిపే ఐక్యవేదిక ఉంది . నాలుగుపార్టీలతో అఖిలపక్షంగా ఏర్పడి ముఖ్యమంత్రిగారిని కూడా కలిశారు . ఈ మధ్య ముఖ్యమంత్రిగారు అక్కడ సమావేశం ఏర్పాటుచేసి

రిహ్యాబిలిటేషన్ ప్యాకేజ్ చర్చిస్తారా ? వాళ్లు సంతృప్తిపడే విధంగా ఐక్యవేదికతో చర్చిస్తారా లేదా ? అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేస్తారా లేదా ?

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : దిబ్బపాలెం గ్రామస్థులు గంగవరం పోర్ట్ వలన నష్టపోతున్నారు . కలక్టరుగారు కలుగజేసుకుని కావలసిన ఏర్పాట్లుచేశారు . సంతృప్తి కలిగింది . గంగవరం, విశాఖ ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్ క్రిందకు రావడం వలన కొంత వెయిట్ చేయవలసి వచ్చింది . ఎన్నికల ప్రణాళిక ముగిసిన వెంటనే వారికి సెటిల్ చేయడం జరుగుతుంది .

శ్రీ ఎం . ఏ గఫూర్ : ఎలక్షన్ తరువాత ఆల్‌పార్టీ మీటింగ్ పెడతారా ?

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : మ్యాటర్ సెటిల్ కాకపోతే , అవసరమైతే అఖిలపక్షంతో మీటింగ్ పెడతాము .

శ్రీ నోముల నర్సింహయ్య : మ్యాటర్ సెటిల్ అవడానికి, దీనికి సంబంధం లేదు . అఖిలపక్ష సమావేశం పెట్టమనండి .

మిస్టర్ స్పీకర్ : పిలిపిస్తానని చెప్పారు .

## ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పదవుల భర్తీ

ప్రశ్న నెం . 206(4715)

సర్వశ్రీ సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట), జి . కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్), సిహెచ్ బాబూ రమేష్ (ఎల్లవరం), కె . అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), వి . నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), శ్రీమతి పి . సుజాత (ఆచంట) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి క్రింద సమాచారం తెలియజేస్తారా :

అ. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ని టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి ?

ఆ. ప్రస్తుతం ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు వున్నాయా ?

**పాఠశాల విద్యా శాఖమంత్రి (శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి):**

అ. 14,242 .

ఆ. ఈ ఖాళీలను భర్తీ చేయడానికి వీలైనంత త్వరగా డి . ఎస్ . సి నిర్వహించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది .

డా. వంశీకృష్ణ : అధ్యక్షా, మంత్రిగారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచరు పోస్టులు 14,242 అన్నారు . ఎప్పటిలోగా భర్తీ చేస్తున్నారు అంటే సమాధానంగా వీలైనంత త్వరగా డిఎస్‌సి నిర్వహించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు . త్వరగా డిఎస్‌సి నిర్వహించి ఖాళీపోస్టులను భర్తీ చేస్తామని చెప్పినందుకు రాష్ట్రప్రజల తరపున మీద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . ఈ ఖాళీపోస్టులు భర్తీ చేసేప్పుడు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో , అదేవిధంగా రూరల్ ఏరియాలలో ఉన్న పాఠశాలలకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి . క్రాఫ్ట్, పిఇటి, వొకేషనల్ టీచర్ పోస్టులు వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను . ఎన్ని ఎయిడెడ్ స్కూల్స్ ఉన్నాయి, అందులో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నాయి ? ఖాళీలు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు తెలియజేయాలని కోరుతున్నాను . ఉర్దూ, కన్నడ స్కూల్స్‌లో చాలావరకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి . వీటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు ?

నాలుగుమాసాల క్రితం సింగిల్ సబ్జక్టు టీచర్స్ కు కౌన్సిలింగ్ జరిగితే ఇప్పటివరకు పోస్టింగ్ ఇవ్వలేదు. మహబూబ్ నగర్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం నాలుగు జిల్లాలో ఈ పరిస్థితి ఉంది. ముఖ్యంగా మా మహబూబ్ నగర్ జిల్లాలో సింగిల్ సబ్జక్టు టీచర్స్ పోస్టింగ్ ఇవ్వలేదు. ఎప్పటిలోగా ఇస్తారు ? తెలియజేయాలని కోరుతున్నాను. రేషనలైజషన్‌లో ఈ మధ్య మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం వలన ఒక స్కూల్‌లో 200 మంది విద్యార్థులు ఉంటే 10 మంది ఉపాధ్యాయులు, వేరే మండలంలో 200 మంది విద్యార్థులకు గాను 4 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ఈ రకంగా కాకుండా జిల్లాను యూనిట్‌గా తీసుకుని ఏర్పాటుచేస్తే టీచర్స్, స్టూడెంట్స్ రేషియో సక్రమంగా ఉంటుందని మనవిచేస్తూ, దీనిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఇది చాలా రోజులుగా పరిష్కారం కాని సమస్య. ఈ రోజు రాష్ట్రంలో ప్రభుత్వం పరంగా 65,376 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 2,56,991 మంది రెగ్యులర్ టీచర్లు పనిచేస్తున్నారు. వారికి అదనంగా విద్యా వాలంటీర్లను ఇచ్చాము. రాష్ట్రంలో ఉపాధ్యాయుల, విద్యార్థుల సగటు నిష్పత్తి 1:40 గా ఉండాలి. మనకు 1:32 ఉంది. విద్యా వాలంటీర్ల సంఖ్య కలుపుకుంటే ఈ నిష్పత్తి 1:28 ఉంది. చాలామంది సభ్యులలో ఉపాధ్యాయుల పోస్టులు చాలా తక్కువ చూపిస్తున్నారు అనే అనుమానం ఉంది. ఇది సరికాదు అని తెలియజేయడానికి ఈ లెక్క చెప్పాను. రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీసు నిబంధనలలో ఏర్పడిన ప్రతిష్టంభన కారణంగా కొంత కాలంగా ఉపాధ్యాయుల నియామకం చేపట్టలేకపోయిన మాట వాస్తవం. డిఎస్‌సి 2003 ఎంపిక జరిగినా, నియామకాలు పూర్తిచేయడానికి దాదాపు రెండు సంవత్సరాలు పట్టింది. సర్వీసు నిబంధనలు, కోర్టుకేసులు, కారణంగా ఇంకా 6 జిల్లాల్లో డిఎస్‌సి 2003 నియామకాలు జరగలేదు. త్వరలో ఈ నియామకాలు పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తాము.
ఉ.10.40

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటికి ప్రాథమిక విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు, చిక్కుముడులు ఉన్నాయి. వాటిని ఒక్కోటి పరిష్కరించుకుంటూ విద్యార్థులకు ఇక్కడ ఉపాధ్యాయులకు మేలు జరగాలి. ఆ చర్యలు తీసుకోవాలనే ప్రయత్నంలో మా ప్రభుత్వం ముందుకు పోతోంది. డిఎస్‌సి.,2003లో అర్హత సాధించిన మొత్తం అభ్య ర్థులతో మొత్తం 16,449 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. అలాగే కొంత రేషనలైజేషన్‌ని ప్రారంబించాము. దీని ద్వారా 18,201 మంది టీచర్స్‌ని గుర్తించి వీరందరిని అవసరమైన పాఠశాలల్లో నియమించడం జరిగింది. ఈనాడు రేషనలైజేషన్ తరువాత జిల్లాలవారీగా ఇంకా ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయె, వాటి లెక్కలు తెప్పించడం జరిగింది. దీని ప్రకారం వివిధ క్యాటగిరిలకు సంబంధించి 15,470 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తేలింది. అయితే కొన్ని సంవత్సరాలుగా అప్‌గ్రేడ్ అవుతున్న పాఠశాలల అవసరం మేరకు పోస్టులు మంజూరు కావలసి ఉంది. గిరిజన శాఖకు చెందిన ఉపాధ్యాయులు తమను కూడా ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉమ్మడి శాఖకు మార్చాలని కోరుతున్నారు. అలాగే మున్సిపల్ టీచర్స్ తమనూ ఉమ్మడి సర్వీస్‌లో చేర్చాలని కోరుతున్నారు. ఈ విషయాలన్నింటిని పరిశీలిస్తున్నాము. త్వరలో ఎస్.ఎస్.సి., పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. పరీక్షలు ముగిసిన తరువాత అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకొని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సాధ్యమైనంత త్వరలో డిఎస్‌సి., నిర్వహిస్తాము. సింగిల్ సబ్జక్ట్ విషయం కోర్టులో ఉంది. తీర్పు వచ్చిన తరువాత ఈవిషయంలో తప్పకుండా చర్యలు తీసుకుంటాము. రేషనలైజేషన్ విషయంలో గౌరవ సభ్యుల సూచనను తప్పకుండా పరిశీలిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

పి.ఇ.టి పోస్టులు ఈ రోజు 300 ఖాళీలు ఉన్నాయి. డ్రాయింగ్ టీచర్ పోస్టులు 102 ఖాళీలు ఉన్నాయి. ఎయిడెడ్ స్కూల్స్ రేషనలైజేషన్ విషయం కోర్టులో ఉంది. కోర్టు తీర్పు వచ్చిన తరువాత ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటాము. వీటన్నింటిని వీలయినంత త్వరలో చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ సి. వంశీకృష్ణః మండల లెవెల్‌లో యం.ఆర్.పి., యం.ఎల్.ఓస్ కొన్ని పోస్టులు ఉన్నాయి. వాటిని కొన్ని స్కూల్సులో సింగిల్ టీచర్స్ ఉన్న పోస్టులలో వీరిని తీసుకుంటారు. కొన్ని స్కూల్స్‌లో ఇద్దరు టీచర్స్ ఉంటే యం.ఆర్.పి., యం.యల్.ఓసి తీసుకొని ఆ స్కూల్స్‌లో టీచర్స్ లేకుండా ఇబ్బంది ఉంది. వాటిని కూడా త్వరలో అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః వాటన్నింటి మీద త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. డి.ఎస్.సి తేది ఎందుకు డిలే అవుతోందో ఇప్పుడు తీసుకుందామని చెప్పడం జరిగింది. ఇవన్నీ లెక్కలు తెప్పించుకొని త్వరలో నోటిఫికేషన్ ఇవ్వదలచుకున్నాము.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నెంః207(4952) సభ్యుల కోర్కె మేరకు పోస్ట్‌పోన్ చేయడం జరిగింది.

## హంద్రీ నది కాలుష్యం

ప్రశ్న నెంః 208(4747)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌ.న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కర్నూలు పట్టణం నడిబొడ్డు నుండి ప్రవహిస్తున్న హంద్రీనది కాలుష్యానికి గురియైన విషయం వాస్తవమేనా?

ఆ) కర్నూలు పట్టణం చుట్టు ప్రక్కల ఏర్పాటు చేసిన కొన్ని పరిశ్రమలు నదిలోకి వ్యర్ధ పదార్ధాలను విడుదల చేస్తున్నందున అనేక సమస్యలు ఏర్పడుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) కాలుష్య నియంత్రణ బోర్డు నామ మాత్రపు చర్యలవల్ల నది మొత్తం ప్రాంతం కాలుష్యమవుతున్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, నది కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న సత్వర కఠిన చర్యలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ శాఖ మాత్యులు ( శ్రీ ఎస్. విజయ రామరాజు ):**

అ) అవునండి

ఆ) అవునండీ, కల్లూరు పారిశ్రామిక ఎస్టేటు నుండి వెలువడే పారిశ్రామిక వ్యర్ధ పదార్ధాలే కాకుండా కర్నూలు పట్టణం నుండి పెద్ద పరిమాణంలో వెలువడే మురుగునీరు హంద్రీ నది కాలుష్యమవడానికి ప్రధాన కారణం.

ఇ) లేదండి

ఈ) హంద్రీ నదిలోకి శుద్ధి చేయని వ్యర్ధ పదార్ధాలను విడుదల చేస్తున్న ఆరు కాటన్ సీడ్ డీలింటింగ్ యూనిట్లకు క్లోజర్ ఉత్తర్వులను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఇప్పటికే జారీ చేసింది. హంద్రీ నదిలోకి వ్యర్ధ పదార్ధాలను విడుదల చేస్తున్న ఇతర చిన్న తరహా పారిశ్రామిక (ఎస్.ఎస్.ఐ)యూనిట్లపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చర్యను ప్రారంభిస్తున్నది.

శ్రీ ఎం.ఏ. గఫూర్ః నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: గఫూర్‌గారూ మాట్లాడండి. కానీ మళ్లీ దీని మీద ప్రొటెస్ట్‌అని పెట్టకండి.

శ్రీ యం.ఏ. గఫూర్: హంద్రీనివ త్రాగునీరు మొత్తం కలుషితమయింది. అక్కడ ఇసుక కూడా లేకుండా అయింది. ఈ పారిశ్రామిక ఎస్టేట్‌లో వారికి కూడా త్రాగడానికి నీరు లేదు. ఈ నీరంతా తీసుకుంటున్నారు. నది అంతా కలుషితమయింది. ఒకటి, రెండు కొత్త పరిశ్రమలు ఆక్కడ వచ్చాయి. అక్కడ కూడా నదిని కలుషితం చేస్తున్నాయి. ఇప్పుడు ఉండేది సరిపోదు. ఇంకా కొంచెం స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోవాలి. ఎందుకంటే అక్కడ ఫారెస్ట్ ఉంది. హంద్రీ నివను కాపాడాలని కోరుతున్నాను. అక్కడ ఫారెస్ట్ కూడా ఉంది క్రింద ఉన్న ప్రాంతాలన్నీ త్రాగు నీటి కొరకు ఇబ్బంది పడుతున్నాయి. అది కాపాడడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యస్. విజయరామరాజు : ఇదివరకు మనవిచేసాను. ఇప్పటికే ఆరు పరిశ్రమలను మూసివేసాము. ఇంకా మరొక ఆరు పరిశ్రమలు ఉన్నాయి . అల్యూమినియంకి సంబంధించి ఉంది. నోటీస్ ఇచ్చాము. వెంకటేశ్వర జిన్నింగ్ మిల్ ఉంది. వారికి నోటీస్ ఇచ్చాము. 13.3.06న మళ్లీ నోటీస్ ఇచ్చాము. వారూ క్లోజ్ చేస్తారు. ఇప్పుడు ముఖ్యంగా దాదాపు రోజుకు 1.40 లక్షల లీటర్ల మురుగునీరు మునిసిపాలిటి నుండి వస్తోంది. దానికి సంబంధించి సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కట్టాలని చెప్పాము. కాలుష్య నియంత్రణా మండలి నుండి నోటీస్ ఇదివరకే ఇప్పించడం జరిగింది. మళ్లీ నోటీసు ఇప్పిస్తాము. దీనికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మున్సిపల్ కార్పొరేషన్, సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కి కావలసిన ఆర్థిక సహాయం అందచేయవలసి ఉంది.దీని మీద గౌరవ ముఖ్యమంత్రిగారికి లేఖ వ్రాసి ప్రత్యేకించి నిధులు అందచేయాలని కోరుతున్నాము.

## పాతపట్నం – మెళియా పుట్టి ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తు

ప్రశ్న నెం: 209 (5425)

శ్రీ కె. మోహనరావు (పాతపట్నం)– గౌరవ రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) శ్రీకాకుళం జిల్లా, పాత పట్టణం నియోజక వర్గంలో పాతపట్నం – మలియపుట్టిఆర్ అండ్ బి రోడ్డు అధ్వాన స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తు పనులకు టెండర్లను దాఖలు చేయడానికి హాట్ మిక్సర్ ప్లాంటు కలిగి ఉన్న వారు మాత్రమే అర్హులు అనే విషయం వాస్తవమేనా?

ఇ) అట్టి యజమానులు టెండర్లను సమర్పిస్తున్న విషయం, సబ్ కాంట్రాక్టర్లకు పనులను అప్పగిస్తున్న విషయం, సదరు రోడ్ల మరమ్మతు పనులను సబ్ కాంట్రాక్టర్లు పూర్తిచేయని విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రోడ్లు, భవనాలు, ఓడిరేవుల శాఖ మంత్రి ( శ్రీ జక్కంపూడి రామమోహనరావు ) ః**

అ) అవునండీ సాధారణ మరమ్మతుల క్రింద గుంతలను పూడ్చే పనిని శాఖ చేపడుతున్నది. ప్రత్యేక మరమ్మతుల కార్యక్రమం క్రింద ఉపరితల భాగాన్ని మెరుగుపరిచే పనులను మంజూరు చేయడమయింది.

ఆ) లేదండి

ఇ) లేదండి

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడుః గత సమావేశంలో కూడా మంత్రిగారిని కోరాను. శ్రీకాకుళం జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్స్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. దయచేసి ఒకసారి మా జిల్లాకు వచ్చి కొన్ని రోడ్లను పరిశీలిస్తే స్వయంగా చూస్తే, కొంత వరకు మేలు జరుగుతుందని మంత్రిగారిని కోరుతున్నాను. గత సమావేశంలో కోరితే చీఫ్ ఇంజనీర్‌గారిని పంపిస్తామన్నారు. ఈ రోజు ఈ ఒక్క రోడ్డు ఉదాహరణకి అడిగాము. పాత పట్నం నుండి మలియపుట్టి వెళ్లాలన్నా, పాత పట్నం నుండి టెక్కలి రావాలన్నా, పాత పట్నం నుండి కళింగపట్టణం వెళ్లాలన్నా, ఈ పాత పట్నానికి ఈ మూడూ ముఖ్యమే. ఏ రోజు కూడా ఎప్పుడూ లేని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వర్షాలు పడ్డాయి. రోడ్లన్నీ చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. నేను ఒకసారి చెప్పాను. పూర్తి స్థాయిలో బాగు చేయాలన్నా ప్రభుత్వానికి సాధ్యం కాదు. కనీసం పాట్ హోల్స్ కప్పమని ఆ రోజు చెబితే ఆ పనులు జరుగుతున్నాయని సమాధానం ఇచ్చారు. మంత్రి గారు ఎవరైనా పెద్ద ఆఫీసర్‌ని పంపిస్తే, వెంట పెట్టుకొని తీసుకువెళ్లి చూపిస్తాము. ఏ రోడ్డు మీద కూడా ఇంతవరకూ పాట్ హోల్ పెట్టిన పరిస్థితి లేదు. జిల్లా అధికారులను అడిగితే తారు రేట్లు పెరిగాయి కాబట్టి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. నిబంధనలు కూడా బాగా ఎక్కువ పెట్టారు. దాని వల్ల రిపేరు చేయడానికి ఏ కాంట్రాక్టరు ముందుకు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. మంత్రిగారు ఆ పనులు జరుగుతున్నాయని చెప్పారు. పూర్తి స్థాయిలో రోడ్డు పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయడానికి అన్నారు. ఇవన్నీ కూడా అవాస్తవాలు. ఇది విమర్శ కాదు. జిల్లాలో ఉన్న ఆర్ అండ్ బి, రోడ్ల పరిస్థితి అదే విధంగా ఉంది. గత సంవత్సరం ఎప్పుడూ లేని వర్షపాతం శ్రీకాకుళం జిల్లాలో నమోదు అయింది. గత సంవత్సరం పడిన వర్షాలకు ఒక్కపైసా కూడా అదనంగా శ్రీకాకుళం జిల్లాకు కేటాయించ లేదు.

ఉ.10.30

అధికారులు నిధులు రాని కారణంగా పనులు చేయడానికి వీల్లేదని స్పష్టంగా చెపుతున్నారు. డబ్బులేకుండా పనులు ఎలా జరుగుతాయి. భారీ వర్షాల వల్ల జిల్లలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు అతలాకుతలమైపోయాయి. ఈ రోడ్ల నిమిత్తం ఎంత సొమ్ము కేటాయించారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- అధ్యక్షా, మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లు పాడైపోయిన విషయం వాస్తవం. వీటిని సీజనల్‌గా పనులు పూర్తి చేయడం జరుగుతోంది. వీరు చెప్పిన రోడ్ల విషయంలో మేము పూర్తిగా భాధ్యత తీసుకొని వెంటనే పనులు జరిగేట్లు చేస్తాము.

శ్రీ కె.అచ్చన్నాయుడు :- అధ్యక్షా, మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పడం లేదు. గత రెండు సంవత్సరాలుగా జరిగిన పనుల నిమిత్తం కాంట్రాక్టర్లకు సొమ్ము చెల్లించలేదు. అందువల్ల వారు ఈ పనులుచేయడానికి ముందుకు రావడం లేదు. మొన్న సంభవించిన తుఫాను వల్ల రోడ్లకు భారీ స్థాయిలో నష్టం జరిగింది. ఏ జిల్లాకు ఎంతెంత కేటాయించారో చెప్పండి. మీరు మా జిల్లాకి రండి, రోడ్లు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుంది.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- తారు రేట్లు విపరీతంగా పెరిగిన మాట వాస్తవం. ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకొని పెరిగిన రేట్ల ప్రకారం జి.ఓ. జారీ చేయడం జరిగింది. జిల్లాల వారిగా కేటాయింపులు చేయడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా పనుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నిధులను ఇచ్చింది. వాటిని ఖర్చు చేసి రేపేర్స్ పూర్తి చేయించడం జరిగింది. వారు చెప్పిన రోడ్డుని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు :- ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారి దగ్గర అధికార పార్టీ ఎమ్.ఎల్.ఏ.లు డబ్బుని ఇరిగేషన్‌కి ఇవ్వాలని చెప్పారు. రోడ్ల పైన ఇవ్వడం లేదు. చాలా ఇబ్బంది ఉంది. ఇది నేను ప్రభుత్వాన్ని విమర్శించడానికి చెప్పడం లేదు. మా జిల్లా మొత్తం రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. మీరు మా జిల్లాకి రండి నాలుగు రోడ్లను చూపిస్తాను. ఇదే పరిస్థితి రాష్ట్రమంతా ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- తప్పనిసరిగా శ్రీకాకుళం జిల్లాకి వెళ్లి రోడ్లను పరిశీలించి అవకాశం ఉన్న మేరకు బాగు చేస్తామని తెలియజేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## నెల్లూరు జిల్లా జొన్నవాడ కామాక్షిమల్లిఖార్జున దేవస్థానంలో నిధుల దుర్వినియోగం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.209 -ఎ(5330-ఎక్స్)

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి (కోవూరు) - పంచాయితీరాజ్, దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) నెల్లూరు జిల్లా జొన్నవాడ గ్రామంలోని కామాక్షి మల్లికార్జున దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు లక్షలాది రూపాయల దేవాలయ నిధులను దుర్వినియోగపరచిన విషయం వాస్తవమేనా :

(ఆ) ఆ విషయంపై విజిలెన్సు విచారణకు నెల్లూరు జిల్లా కలెక్టరు ఆదేశించిన విషయం వాస్తవమేనా :

(ఇ) అయినచో, ఆ విషాయమై ప్రభుత్వం తీసుకొన్న చర్యలెవ్వి ?

**పంచాయితీరాజ్, దేవాదాయ శాఖమంత్రి ( శ్రీ జె.సి. దివాకరరెడ్డి ):**

(అ) అవునం డి. ప్రస్తావనలోని దేవాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఆ దేవాలయ నిధులను దుర్వినియోగం చేసిన విషయం వాస్తవం.

(ఆ) అవునండి. నెల్లూరు జిల్లా కలెక్టరు ఉత్తర్వుల ప్రకారం, రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ అథారిటి విజిలెన్సు ఎంక్వయిరీని చేపట్టిన విషయం వాస్తవమే. నివేదిక అందవలసి ఉంది.

(ఇ) ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, ఒక సీనియర్ అసిస్టెంటు, ఇద్దరు అటెండర్లను సస్పెండు చేయడమయింది. సంబంధిత సిబ్బంది పై బుచ్చిరెడ్డిపాలెం పోలీసు స్టేషను, స్టేషను హౌజ్ అధికారికి ఒక క్రిమినలు ఫిర్యాదును దాఖలు చేయడమయింది.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి :- అధ్యక్షా, నెల్లూరు జిల్లా జొన్నవాడ లోని కామాక్షిమల్లిఖార్జున దేవ స్థానంలో నిధులు దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి గారు చెప్పినందుకు మంత్రి గార్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రీజనల్ ఎన్‌ఫోర్సుమెంట్ అథారిటి యిన్క్వైరీ చేశారని, నివేదిక అందాల్సి ఉందని చెప్పారు. ప్రాథమిక నివేదిక ప్రకారం ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, ఒక సీనియర్ అసిస్టెంటు, ఇద్దరు అటెండర్లను సస్పెండ్ చేసి బుచ్చిరెడ్డి పాలెం పోలీసు స్టేషన్‌లో కేసులు పెట్టడం జరిగిందని చెప్పారు.

పెన్నా నది తీరాన జొన్నవాడ గ్రామంలో వెలసిన కామాక్షిమల్లిఖార్జున స్వామి దేవస్థానం పవిత్రమైనది. జనవరి 24వ తేదీన అక్కడ పెద్ద ఎత్తున దేవాలయానికి సంబంధించిన రసీదు బుక్స్ పడిపోయాయన్న విషయాన్ని స్థానికులు గమనించి పత్రికల వారికి చెప్పడం జరిగింది. ఆ బస్తాలకొద్ది పుస్తకాలు తీసుకువెళ్లడం స్థానికులు గమనించి, ఆ టికెట్స్ గురించి చెప్పడం జరిగింది. జిల్లా కలెక్టర్‌కి ఈ విషయమై తెలియజేయగా, ఆయన విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. ఆ పరిస్థితుల్లో దాదాపు ఐదారు కోట్ల రూపాయల అమ్మవారికి వచ్చిన కానుకల ఆదాయం అక్కడ ఉన్న సిబ్బంది స్వాహా చేసిన విషయాన్ని విజిలెన్స్ విచారణ జరిపిన వారు గౌరవ మంత్రిగారి దృష్టికి తెచ్చే ఉంటారు. ఆ పరిస్థితుల్లో అక్కడ ఉన్న దేవాలయం ఇ.ఓ. ముగ్గురు జూనియర్ అసిస్టెంట్స్‌ని, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్స్‌ని, ఇద్దరు అటెండర్లను సస్పెండ్ చేయడం జరిగింది. కోట్లాది రూపాయల కుంభకోణం జరిగితే క్రింది స్థాయి వారి హస్తమే ఉందా. గత పది సంవత్సరాలుగా కుంభకోణం జరుగుతోంది. ప్రతి పర్యాయం పిర్యాడికల్ యిన్క్వైరీకి వెళ్లి చేయాల్సిన పని ఉంది. అక్కడ ఉన్న అసిస్టెంట్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్, రీజనల్ జాయింట్ కమీషనర్స్ ఇంత పెద్దఎత్తున కుంభకోణం జరుగుతుంటే ఎందుకు పట్టించుకోలేదని అడుగుతున్నాను. ఆనాడు ఉన్న ఎండోమెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, కొంత మంది ఉద్యోగులను రాష్ట్ర వ్యాప్తంగా నియమించారు. అనంతరం ప్రభుత్వం ఆయన చేసిన నియామకాలను రద్దు చేసింది. కానీ ఈ దేవాలయంలో రద్దు చేయలేదు. ఈ దేవాలయంలో25 కేజీల బంగారము, 500 కె.జీల వెండి ఉంది. ఇది ఇప్పుడు ఎక్కడ ఉంది. వీటి విషయంలో కూడా మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్న వేయండి.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి :- అధ్యక్షా, కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింది. అక్కడ ఉన్న అసిస్టెంట్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్, రీజనల్ జాయింట్ కమీషనర్స్ అనేక పర్యాయాలు దేవాలయాన్ని సందర్శించి విచారణ జరిపారు. ఇంత పెద్ద కుంభకోణం అక్కడ ఎట్లా జరిగింది. ఆడిట్ జరిగి ఎన్ని సంవత్సరాలైంది. అన్నదానానికి రూ. 20, 30 వేల చొప్పున దానాలు ఇస్తే, వారికి ఒకే నెంబరు కలిగిన పుస్తకాలు ముద్రించి రిసీట్స్ నకిలీవి ఇచ్చారు. ఉద్యోగస్థుల జేబుల్లో ఈ పుస్తకాలు పెట్టుకొని కోట్లాది రూపాయల కుంభకోణం చేశారు. ఈవిషయంలో కూడా మంత్రి గారు సమాధానం చెప్పాలి. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొంటారా? అక్కడ ఉన్న అసిస్టెంట్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్, రీజనల్ జాయింట్ కమీషనర్స్ పై ఏమి చర్యలు తీసుకొంటారో తెలియజేయాలి.

ఉ.11.00

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి (రాపూరు) : అధ్యక్షా, కోస్తా జిల్లాలలో విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం అత్యంత ప్రాశస్త్యం గలిగిన చాలా ప్రాచీనమైన పవిత్ర దేవస్థానం . అలాగే నెల్లూరు జిల్లాలో కామాక్షీతాయి దేవస్థానం చాలా ప్రాశస్త్యమైంది. పెన్నా నదికి ఉత్తరంలో ఈ కామాక్షీతాయి దేవాలయం ఉంది. గత 10, 15 సంవత్సరాలుగా ఇక్కడ టికెట్లు అమ్మకాలలో గోల్‌మాల్ జరుగుతున్నదని వెలుగులోకి వచ్చింది. ఎలా వచ్చింది అంటే అధికారులు కానుకలను తీసుకునే టికెట్లు పుస్తకాలు కాకుండా, బయట తయారు చేసినవి, ఒకే సీరియల్ నెంబర్ గల టికెట్ పుస్తకాలను, బినామీల పేరిట , దేవస్థానం బోర్డుకు సంబంధం లేకుండా తయారు చేసివి అమ్ముకుని డబ్బు దుర్వినియోగం చేసుకునేందుకు వాటిని

ఉపయోగించడం జరిగింది. ఆ పుస్తకాలన్నిటినీ కూడా కట్టకట్టి గుడికి వెనుక ఉన్న పెన్నా నదిలో పారవేశారు. అయితే , ఆ పారవేసిన పుస్తకాలన్నీ నదిలో నీటి ప్రవాహం, వరద ప్రవాహంలో తోబాటు పయనించి భక్తులు స్నానాలు చేసే ఘట్టం వద్దకు వచ్చి మళ్లీ భక్తులకు దొరకడం జరిగింది. కొన్ని లక్షల కోట్ల రూపాయల విలువ గల ఆ పుస్తకాలను భక్తులు తీసుకు వచ్చి బహిరంగంగా ప్రజల ముందు పెట్టడం, ఈ విధంగా దోపిడీ జరుగుతున్నదని చెప్పడంతో అక్కడ జరిగిన దోపిడీ బైటకు రావడం జరిగింది.

అక్కడి పరిస్థితి ఎలా ఉందంటే కామాక్షీతాయి వద్ద ఉండాల్సిన 25 కె.జిల బంగారం, 500 కె.జి.ల పై చిలుకు వెండి మాయమైనట్లుగా ఉంది. కొన్ని వేల కోట్ల రూపాయల విలువగల బంగారం, , వెండి నగలు మాయం అయ్యాయి. ఆ విషయమై విచారణ జరిపించారా? దాని గూర్చి నిజంగా ఈ రోజు విచారణ జరపవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ కుంభకోణం , ఇంత పెద్ద కుంభ కోణం దేవస్థానంలో జరిగితే, ఈ ఇష్యూలో కేవలం చిన్న చిన్న ఉద్యోగులను, గుమాస్తాలను కారకులుగా చూపి వారిపై ఇచర్యలు తీసుకోవడం, వారిని సస్పెండ్ చేయడం సరైన చర్య, పద్ధతి కాదు. దేవస్థానం ఇ.ఓ. వద్ద అసిస్టెంట్ కమీషనర్, డెప్యూటీ కమీషనరుగానీ, రీజనల్ జాయింట్ కమిషనర్‌లు పీరియాడికల్‌గా చెక్ చేస్తూ, దేవస్థానానికి వచ్చే ఆదాయపు రికార్డులు తయారు చేయవలసి ఉంది. దానిని పై అధికారులు చూసిన రిపోర్టులు ఉండాలి. వాటిని చూస్తే అవి ఎక్కడా కూడా తనిఖీ చేయబడిన దాఖలాలు లేవు. కాబట్టి ఈ విధంగా కోట్లాది రూపాయల విలువ గల దేవస్థానపు అమ్మవారికి సంబంధించిన నగలు, బంగారం, వెండి దుర్వినియోగం చేయడం జరిగింది. దీని మీద ఎక్కడా కూడా సరైన విధంగా విచారణ జరగలేదు.

కాబట్టి ఎంత పెద్ద వారైనా సరే , భాగస్వాములని అనిపించిన వారి మీద విచారణ జరిపి తగు విధంగా చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా నేను మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సంబంధిత నిందితులపై ఏమి చర్యలు తీసుకుంటారో ఇక్కడ చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కొరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, 25 , జనవరిన వార్త పత్రికలో ఈ ఐటెమ్ వచ్చింది. 26 వ తారీకున ఈ నాడు పత్రికలో వచ్చింది. అది తెలుసుకున్న మా అధికారులు, అక్కడ ఉన్న జాయింట్ కమిషనర్‌లు వెళ్లి అక్కడ వెరిఫై చేశారు. అప్పుడు 2003-04-05 సంవత్సరాలకు సంబంధించిన టికెట్ బుక్స్‌ను వెరిఫై చేయడం జరిగింది. 52 డూప్లికేట్ టికెట్ బుక్స్ దొరికిన మాట వాస్తవం . ఒక్కొక్క బుక్‌లో 100 లీవ్స్ ఉంటాయి. ఆ బుక్‌లోని ఒక టికెట్ ఖరీదు మూడు రూపాయలు. ఆ విధంగా డూప్లికేట్ బుక్స్ దొరికాయని తెలియగానే, ఫ్రాడ్ జరిగిందని తెలియగానే వెంటనే కలెక్టరు గారు ఆ విషయ ఏమిటో కనుగొనేందకు, వివరాల సేకరించేందుకు అక్కడ ఎంటర్ అయ్యారు. విజిలెన్సు ఎన్‌ఫోర్‌మెంట్ వారికి రిపోర్టు చేయడం కూడా జరిగింది. అక్కడి అధికారులు, పోలీసులు, పబ్లిక్ అందరూ కలసి ఆ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టు ఇంకా రావలసి ఉంది. ఎప్పుడు ఆ రిపోర్టు వస్తుందో తెలియదు. కాబట్టి మేము, అడిషనల్ సెక్రటరీని అక్కడకు ఈ విషయమై వెరిఫై చేయమని పంపడం జరిగింది.

గౌరవ సభ్యులు చెప్పినట్లు అక్కడ 25 కె.జి.ల బంగారం, 5 కెజి ల వెండి కాదు. కేవలం 11 కె.జిల బంగారం గురించి తేలాల్సి ఉంది. 1100 కెజీల వెండి గూర్చి తేలాలి. అయితే అక్కడ మిసప్రాప్రియేషన్ జరిగినట్లు ఎక్కడా స్పష్టం కాలేదు. అకౌంట్సులో లేవు. పీరియాడికల్ అకౌంట్స్ తేలడం లేదు. వాటిని ఆ అకౌంట్ బుక్స్‌ను వెరిఫై చేసి చూడాల్సి ఉంది. గతంలో అక్కడ పని చేసి ఇ.ఓ ల వద్ద అకౌంట్ ఉన్నట్లు తెలిసింది. అడిషినల్ సెక్రటరీ అక్కడకు వెరిఫికేషన్ నిమిత్తం వెడుతున్నారు. ఇది సామాన్యమైన విషయం కాదు. కాబట్టే అడిషినల్ సెక్రటరీ గారు అక్కడకు వెళ్లడం జరుగుతోంది. సంబంధిత అధికారులు కొందరిని సస్పెండ్ చేయడం జరిగింది. బహుశా, 7 మందిని అనుకుంటాను. ఆ విషయంలోఉన్నట్లుగా భావించిన కొందరు

అధికారులను, అటెండర్సును సస్పెండ్ చేయడం జరిగింది. నిన్నటి రోజు ఎస్.పి.తో కూడా నేను ఈ విషయం మాట్లాడటం జరిగింది. గోపాల రెడ్డి అనే జూనియర్ అసిస్టెంటును అరెస్టు చేయడం జరిగింది. మిగతా క్రిమినల్సును అరెస్టు చేయడం కొరకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అక్కడ దుర్వినియోగం అంటే బంగారం, వెండి దుర్వినియోగం జరిగింది అంటున్న విషయాలపై మాకు ప్రూఫ్ కాలేదు. అలా జరిగినట్లైతే తప్పకుండా సంబంధిత అధికారులపై యాక్షన్ తీసుకుంటాము.

మిష్టర్ స్పీకర్ : శ్రీనివాసులు రెడ్డి గారూ మంత్రి గారు యాక్షను ఏ విధంగా తీసుకుంటామన్న విషయమై ఇనిషియేట్ చేశామని చెప్పారు.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు 50 పుస్తకాలు, 100 పుస్తకాలు అని చెబుతున్నారు. 2005 సంవత్సరం ఆ దేవస్థానానికి చెందిన ఆదాయాన్ని మనం చూసినట్లయితే , గతంలో దేవస్థానం ఆదాయం రూ. 2 లక్షలు దాటలేదు. కానీ ఇప్పుడు, ఈ వార్త వచ్చిన తర్వాత ఆ దేవస్థానం ఆదాయం సుమారు రూ. 3 లక్షలు అడిషినల్‌గా వచ్చింది. మరి మంత్రి గారు 50 పుస్తకాలో, 30 పుస్తకాలో అని చెప్పడం జరిగింది. 11 కేజీల బంగారం అని చెబుతున్నారు. అదంతా ఎక్కడ ఉంది? వారు చెప్పింది అఫిషియల్‌గానా లేక అనఫిషియల్‌గానా? మరి భక్తులు కానుకలుగా అమ్మవారికి ఇచ్చిన నగలు, హారాలు, వస్త్రాలూ ఏమవుతున్నాయి? అక్కడ వాటికి సంబంధించిన రికార్డులు లేకుండా చేసే పరిస్థితి ఇప్పుడు అక్కడ ఉంది. కాబట్టి దానిపైన విచారణ జరపాలి. కాబట్టి దాని మీద హౌస్ కమిటీ ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

వెంటనే అక్కడి అసిస్టెంట్ కమీషనర్‌ను, డెప్యూటీ కమీషనర్‌ను, ఇన్‌స్పెక్ట్ చేయండి. వారిని సెస్పెండ్ చేయండి. ఈ విషయమై సమగ్ర విచారణ జరపవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎవరో చిన్న చిన్న ఉద్యోగులను సెస్పెండ్ చేస్తే కాదు. ఇక్కడ పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు బంగారం, వెండి మిస్ అప్రాప్రియేషన్ , మిస్ యూజ్ జరగలేదు అంటున్నారు. ఇది రెండు విధాలుగా అర్థం వస్తుంది. మేము చాలా ఖచ్చితంగా చెబుతున్నాము. 25 కేజీల బంగారం కామాక్షీతాయికి సమర్పించిన ఆభరణాలు, దేవస్థానంలో లేవు. రికార్డులో ఎంట్రీ కాకుండా అక్కడ ఉన్నటువంటి ఉద్యోగస్తులు , అధికారులు ఆ ఆదాయాన్ని దోచుకుంటున్నారు. 500 కె.జీ.ల మేరకు వెండి దేవస్థానానికి సంబంధించింది ఉంది. అది కనపడటం లేదు. వారు కేవలం 11 కే.జీలు అని చెప్పడం సరైనది కాదు. కాబట్టి మీరు సమగ్రమైన విచారణ జరిపించాలి. దీనిలో పై అధికారులు ఇన్వాల్వ్ అయి ఉన్నారు.. కానీ కింది స్థాయి అధికారులను, అటెండర్సును, గుమాస్తాల పైన చర్యలు తీసుకుంటే కాదు. సమగ్రమైన విచారణ జరిపించండి.

అవసరం అయితే తప్పనిసరిగా హౌస్ కమిటీని వేయాలి. కుంభకోణానికి సంబంధించి అసలు విషయాలు మంత్రి గారి దృష్టికి వచ్చాయో లేదో గానీ, గతంలో 10, 15 సంవత్సరాల క్రితం దేవస్థాన అధికారులు ఆ నాటి ప్రజా ప్రతినిధులకు రైల్ టికెట్సు, విమాన టికెట్స్ కూడా ఇప్పించినట్లు పత్రికలలో ఆర్టికల్ వచ్చింది. ఆ విధంగా నాడు వారు రూ. లక్షలు, కోట్లు దేవస్థానం డబ్బును మరియు నగలు, వెండి వంటి వాటిని దుర్వినియోగం చేశారు. అవన్నీ కూడా బయటకు రావాలి. సంబంధితులపై తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇందుకు బాధ్యులైన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రి గారు ఏమీ ఆందోళన లేకుండా ప్రపశాంతంగా సమాధానం చెబుతున్నారు. సభలో సభ్యులంతా అక్కడ డూప్లికేట్ పుస్తకాలు నదిలో పారేశారని, ఆ విధంగా పారేస్తే అవి నీళ్లలో పాపం భక్తులకు స్నానాలు చేస్తుంటే దొరికాయంకటూ వారు చెప్పారు. వారు చెప్పింది ఒకసారి అర్థం చేసుకోవాలి. నేననేది ఏమిటంటే మీరు కమిటీ వేయండి. నష్టం ఏమి ఉంది? దేముడు రక్షించబడతాడు. దేవుని సొమ్ము ప్రజలకు ఉపయోగ పడుతుంది. ఆ పని చేయండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, నేను చెప్పిన దానిలో అకౌంట్సులో మాకు 11 కే.జీల 757 గ్రాముల బంగారు ఉన్నట్లు ఉందని. అయితే దురదృష్టవశాత్తు అక్కడ పని చేసే ఇ.ఓ లు ఒక చోట నుంచి మరొక చోటకు వెళ్లేప్పుడు ఒకరి నుండి ఇంకొకరికి దానిని హ్యాండోవరు చేసినట్లు లేదు. కాబట్టి అది ఇ.ఓ వద్ద కొంత ఉంది. మరికొంత బంగారం బ్యాంకుల్లో ఉంది. కొంత సేఫ్ గార్డులో ఉంది.

ఉ.11.10

అట్లాగే వెండి కూడా 118 కెజిలు వున్నది. అందువల్ల మిస్అప్రాప్రియేషన్ జరిగింది అనే మాట దృఢంగా లేదు. అకౌంట్సు సరిగ్గా లేవు. అందువల్లనే మా సెక్రటేరియట్ నుంచి సీనియర్ అడిషనల్ సెక్రటరి ఐఎఎస్ ఆఫీసరును అక్కడికి పంపిస్తున్నాను. విజిలెన్సు రిపోర్టు ఎప్పుడు వస్తుందో తెలియదు కాబట్టి పంపిస్తున్నాను. దేవుడికి నోరు లేదనే మాట అందరికి కాని మహాత్యం ఉన్న మాట మనందరం అంగీకరించాలి. సముద్రంలో పోతాయని అటువంటి పుస్తకాలు అక్కడ దొరికాయి కాబట్టి విచారణకు ప్రభుత్వం సిద్దంగా వున్నది. ఇప్పటికే ఆర్‌జెసి ఒక రిపోర్టు పంపించారు. అయితే ఆర్‌జెసి కూడా నిర్వర్తించవలసిన విధులను సరిగా నిర్వర్తించలేదని ఉద్దేశ్యం వుంది కాబట్టి ఇవాళ ఆర్‌జెసిని సస్పెండ్ చేయమని చెప్పడం జరిగింది. అందువల్ల ఈ వాళ హౌస్ కమిటి అవసరం లేదు. మాకు ఎవరిని రక్షించాల్సిన అవసరం లేదు. డబ్బును దుర్వినియోగపర్చాలని అన్నటువంటిది లేదు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది. దేవస్థానాల విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తుంది. కాబట్టి ఎప్పుడు లేని విధంగా ఒక అడిషనల్ సెక్రటరీ సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌ని అక్కడకు విచారణకు పంపించి కేవలం 15,20 రోజుల లోపల రిపోర్టు తెప్పించి అన్ని రకాలైనటువంటి చర్యలు తీసుకోవడం ,నగలు, బంగారం, చీరెలు, దొంగ పుస్తకాలు విషయం ప్రతి ఒక్కటి కూడా వస్తుంది. విచారణ తరువాత ప్రభుత్వం ఖచ్చితంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. అలసత్యం వహించిన ఆఫీసర్లపైన అక్కడ మిస్‌యూజ్ జరిగిన దాంట్లో ప్రభుత్వం దయాదాక్షిణ్యం లేకుండా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటాము. అందువల్ల హౌస్ కమిటి అవసరం లేదు.

MR. SPEAKER: Short Notice Question No.5324-E (209-B) has been postponed at the request of the Member.

మిష్టర్ స్పీకర్: ఇప్పుడు మినిష్టర్ గారు చెప్పారు, ఉన్నతాధికారిని అక్కడికి పంపించడం జరుగుతుందని - that is the government reply.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు ఎవర్ని రక్షించాల్సిన ఉద్దేశ్యం లేదు కాబట్టి సీనియర్ ఐఎఎస్ అధికారిని వేశాము. ఆ అధికారి ఎప్పుడు వచ్చేది, ఎప్పుడు ఎంక్వైరీ చేసేది అవి అన్ని మీకు చెబుతాము. మీకు ఏమైనా సంశయాలు వుంటే చెప్పండి. ఆ కోణంలో కూడా అక్కడ విచారణ జరుగుతుంది. There is no need for the House Committee.

మిష్టర్ స్పీకర్: ప్రభుత్వం ఏమి చెప్పారు, ఒక ఉన్నతాధికారిని పంపించి ఎంక్వైరీ చేస్తామని అన్నారు. మీరు ఉన్న విషయాలు చెప్పారు, మీరు వాస్తవాలు బయటకు రావాలంటే హౌస్ కమిటి మీరు అడుగుతున్నారు. They have made it very clear that they have appointed a senior officer and he would enquire into the issue.

రామనారాయణరెడ్డిగారు, శ్రీనివాసలురెడ్డిగారు మీ ఇష్యూస్ అన్ని కూడా వారు దృష్టిలో ఉంచుకొని ఒక ఉన్నతాధికారి అని చెప్పారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, చాల క్లియర్‌గా చెబుతున్నాను, విజిలెన్సు రిపోరు వచ్చే దానికి ఆలశ్యం అవుతుంది. క్రిమినల్ కేసు వుంది, పోలీస్ ఎంక్వైరీ జరుగుతుంది. వీటి అన్నిటిపై కాకుండా ఒక సీనియర్ ఆఫీసరును అక్కడకు పంపి వారు ఎప్పుడు వచ్చేది మీకు ఇన్‌ఫార్మ్ చేస్తాము, మీ సలహాలు కూడా వాళ్లు స్వీకరిస్తారు. మీరు చేప్పే కోణంలో కూడా వారు ఎంక్వైరీ చేస్తారు, ఒక ఆర్‌జెసిని ఇప్పుడే సస్పెండ్ చేయమని చెప్పాము. ఇంతకంటే నేను చెప్పేది ఏమి వుంది. What can I do more than this?

మిష్టర్ స్పీకర్: సీనియర్ ఆఫీసర్‌ను పంపుతున్నారు, ఒక టైమ్‌బౌండ్ పెట్టి రిపోర్టు తెప్పించండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, 15 రోజు లోపల రిపోర్టు మాకు ఇవ్వాలని ఒక ఆంక్ష కూడా పెట్టడం జరుగుతుంది.

మిష్టర్ స్పీకర్: 15 రోజుల లోపల రిపోర్టు తెప్పిస్తామని చెప్పారు.

## జీరో అవర్

శ్రీ కె.అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, బలహీనవర్గాలపైన ప్రత్యేకంగా కక్ష కట్టి ఈ వర్గాలను అణిచి వేయాలని ఏకైక ధ్యేయంతో ఈ వర్గాల యొక్క సంక్షేమాన్ని విస్మరించింది. షెడ్యూలు కులాల విషయానికి వస్తే ప్రతి సంవత్సరం బడ్జెటు పెంచాలి, వీళ్ల అధికారానికి వచ్చిన తరువాత ప్రతి సంవత్సరం తగ్గిస్తూ బడ్జెటులో పెట్టిన డబ్బులు కూడా రిలీజ్‌లోకి వచ్చేసరికి పూర్తిగా తగ్గే పరిస్థితి వున్నది. రాష్ట్రంలోఉన్నటువంటి షెడ్యూల్డుకులాల విద్యార్థులు చదువు మధ్యలో మానివేసే పరిస్థితి వున్నది. వారికి ఇవ్వవలసిన స్కాలర్‌షిప్పు ఎప్పుడు విడుదల చేస్తారు. ఇవాళ రాష్ట్రం నుంచి ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయింపులు మన రాష్ట్రానికి కేంద్రం నుంచి 175 కోట్ల రూపాయాలు రావలసివుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్ర పోతుంది. కనీసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయకపోవడంవల్ల కేవలం 27 కోట్ల రూపాయలు మాత్రమే మన రాష్ట్రానికి వచ్చాయి. మిగతా డబ్బు అంతా కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు మళ్లీంచింది. ఈరాష్ట్రంలో లక్షా 75 వేల మంది విద్యార్థులు చదువు మానివేసే పరిస్థితి వచ్చింది. ప్రయివేటు కాలేజిలలో వారికి ఫీజ్ రిఎంబర్సుమెంటు చేయకపోతే హాల్ టికెట్టు ఇచ్చే పరిస్థితి లేదు. కావాలని ఉద్దేశ్యంతో షెడ్యుల్డు కులాల వారు, బలహీన వర్గాల వారు, వీరు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నారని ఏకైక ద్యేయంతో కక్షకట్టి ఈ వర్గాలను విస్మరిస్తున్నారు. జిల్లాల్లో ఎస్.సి. సొసైటీలు అన్ని ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయి. సొసైటీలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. గతంలో ఉన్నటువంటి వసూళ్లు అన్ని వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం వున్నది. ఈ రోజు ఎస్.సి.ల మీద చాలా కక్ష కట్టారు, మంత్రిగారు నోట్ చేసుకోవడం కాదు, లక్షా 75 వేల మంది రోడ్డు మీద ఉన్నారు. ఇవాళ వాళ్లు పరిక్ష రాయడానికి అవకాశం లేదు. మీరు వెంటనే డబ్బు విడుదల చేసి విద్యార్థులందరికి న్యాయం చేయమని చెప్పి కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి సమాధానం పంపిస్తాను.
ఉ.11.20

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, తమరిద్వారా గౌరవ హోంమంత్రిగారికి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అశాస్త్రీయంగా కొనసాగుతున్న యాక్సిలరీ ప్రమోషన్స్ నిలుపుదల చేయాలని విన్నవిస్తున్నాను. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. 1994లో ఆనాటి డి.జి.పి. దొరగారు తెలంగాణాలో ఎన్‌కౌంటర్లు జరుగుతున్న క్రమంలో ప్రోత్సాహకాలు ఇచ్చే క్రమంలో యాక్సిలరీ ప్రమోషన్స్ తీసుకురావటం జరిగింది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 95% మంది సిబ్బంది ఇది అశాస్త్రీయమైనది, న్యాయసమ్మతం కాదని వ్యతిరేకించినప్పటికీ దానిని ఆపుచేయాలంటూ కోర్టుకు వెళ్లారు. ఇది అశాస్త్రీయమైనదని హైకోర్ట్‌కు వెళ్లినప్పుడు ఏ ప్రాతిపదికన ఇది చేస్తున్నారని ప్రభుత్వాన్ని మందలించి ఆపుచేయాలనటం జరిగింది. ఇప్పుడు ఆ ఇష్యూ సుప్రీంకోర్ట్‌లో పెండింగ్‌లో ఉన్నది. అయినప్పటికీ ఈ ప్రభుత్వం ఈ మధ్య కాలంలో మరలా ఈ యాక్సిలరీ ప్రమోషన్స్ పేరిట ఈ అశాస్త్రీయమైన అంశాన్ని ముందుకుతీసుకువచ్చింది. రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రాంతాలలో 1991 బ్యాచ్‌వారు ఆల్‌రెడి సి.ఐ.లుగా ప్రమోషన్స్ పొందారు. కోస్తా ప్రాంతంలో ఉన్న 1991 బ్యాచ్‌వారు ఇప్పటికే సి.ఐ.లుగా ప్రమోషన్స్ పొంది 4 సంవత్సరాలు అవుతోంది. కాని తెలంగాణా ప్రాంతంలో 1991 బ్యాచ్‌లో సెలెక్ట్ కాబడ్డ ఎస్.ఐ.లకు ఇప్పటికీ ప్రమోషన్స్ రాలేదు. మిగిలినవారు రేపు డి.ఎస్.పి. ప్రమోషన్స్ పొందినప్పటికీ వీరు ఎస్.ఐ.లుగానే ఉంటారు. వారి ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. ఇది అశాస్త్రీయమైన అంశమని గతంలో హోంమినిస్టర్‌గారికి రిప్రజెంట్ చేశాము. అన్ని పార్టీల నాయకులకు విన్నవిస్తున్నాము. మంత్రిగారు సభకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, వీరి రిప్రజెంట్ విషయం ప్రభుత్వం ముందు ఉన్నది. ఇది చాలా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాము. సభ్యులు ప్రస్తావించిన అంశములు కూడా నోట్ డౌన్ చేసుకున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరిద్వారా ప్రస్తావించే అంశం సాంకేతికి విద్యకు సంబంధించిన అంశము. దీనికి సంబంధించిన అంచనా అశాస్త్రీయంగా లెక్కగట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం ఇంజనీరింగ్ కళాశాలల్లో సుమారు 92,000 సీట్లు ఉంటే అందులో సుమారు 32,000 సీట్లు నిండలేదు. ఎమ్.సెట్ మార్క్‌లను 48 నుండి 40కు తగ్గించారు. ఇంటర్ ఎవరు పాస్ అయినప్పటికీ వారిని రమ్మన్నారు. అయినప్పటికీ నిండలేదు. ఇప్పుడు రూ.8,000 ఫీజును దాదాపు రూ.22,000కు, రూ.22,000 ఫీజును రూ.40,000 పెంచబోతున్నారు. ఫ్రీ సీటు, మేనేజ్‌మెంట్ కోటా సీట్ల ఫీజులను పెంచుతున్నారు. అసలే నిండటంలేదంటే ఈవిధంగా పెంచటం సరికాదు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ కాలేజ్‌లలో కనీస స్టాండర్డ్స్ లేవు. మూలిగే నక్క మీద తాటికాయపడ్డట్లుగా ఉన్నది. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటి విద్యార్థులు ఫీజు రీఇంబర్స్‌మెంట్ అందక ఇబ్బందులకు గురవుతుంటే ప్రభుత్వం ఈ విషయం ఆలోచించటంలేదు. వయా మీడియాగా రూ.35,000 పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ విషయం ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇది సేవాదృక్పధానికి సంబంధించినది. సేవాదృక్పధం ఉండాలి కాని దోచుకునే దృక్పధం ఉండకూడదు. అయిదురెట్లు ఫీజు పెరగుతుంది, న్యాయం కాదు. విద్యార్థులమీద రూ.274 కోట్లు వరకు భారం వేయటం అన్యాయం కాదా? మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్లు గతంతో అనేక రకాలుగా దోపిడీ జరిగింది. మేము ఆరకంగా దోపిడి జరగకూడదంటున్నాము. విద్యార్థులను ఆదుకోమంటున్నాము. ఈ రూ.274 కోట్లు పేద విద్యార్థులు కట్టాలి. దనవంతుల పిల్లలు ఎట్లాగైనా చదువుకుంటారు, పేదల పిల్లలకే ఇబ్బందౌతుంది. వయా మీడియాగా రూ.35,000 చేస్తామంటున్నారు. సగటున చేయాలనే విషయం ఈ సీట్స్‌కు చేయవచ్చా? అన్ని రాజకీయపార్టీలను, విద్యార్థిసంఘాలను విశ్వాసంలోకి తీసుకోండి, చర్చించమనండి. ఇదెట్లా ఉందంటే నూకలు ఒకరు పొట్టు మరొకరు తీసుకువచ్చి ఊదుకుని తిన్నట్లుగా ఉన్నది. ఊదితే పొట్టు గాలికిపోతుంది. ఈవిధంగా చేస్తే ఎట్లా? ప్రభుత్వం విద్యార్థిసంఘాలను, రాజకీయపార్టీలు విశ్వాసంలోకి తీసుకుని పేదవిద్యార్థులను రక్షించమని కోరుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం రియాక్ట్ కావాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరావు: గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను. ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వానికి సంబంధం లేదు. జడ్జెస్ కమిటి ఒకటి ఉన్నది. వారే డెసిషన్ తీసుకుంటారు. గౌరవసభ్యులు చెప్పింది తప్పకుండా మీటింగ్‌లో పెట్టే ఏర్పాటుచేస్తాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ మార్చ్ 17న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నిర్వహిస్తోంది. ఎ.పి. జెన్‌కోలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు వేతన సవరణలో 40% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని సమగ్రంగా అమలుచేయాలని, ఇ.పి.ఎఫ్. సౌకర్యాన్ని కల్పించాలని, కాంట్రాక్ట్ విధానం నిషేధించబడిన 33 విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, ఆర్.టి.పి.పి., వి.టి.పి.ఎస్. 3వ దశకు, కె.టి.పి.ఎస్. 5వ దశకు తక్షణం పోస్ట్‌లు మంజూరుచేయాలని, కె.టి.పి.ఎస్. 5వదశలో 2000 సంవత్సరంలో నియమించబడిన 222 మందిని జె.పి.ఎ.ల సీనియారిటీని వెంటనే ప్రకటించాలని, మూడుసార్లు ఇంటర్వ్యూలు నిర్వహించిన మ్యాన్ మజ్దూరీలకు జె.పి.ఎ.లుగా కన్‌వర్షన్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న డ్రైవర్ పోస్ట్‌లను అర్హులైన ఎమ్.ఎమ్., జె.పి.ఎ.లతో భర్తీచేయాలని, 06-02-96వ తేదీన పర్మనెంట్ అయిన ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేసిన సర్వీస్‌ను కూడా చెల్లింపునకు పరిగణనలోకి తీసుకోవాలని, విద్యుదుత్పత్తిలో గోల్డ్‌మెడల్ సాధించిన కె.టి.పి.ఎస్., ఆర్.టి.పి.పి., వి.టి.పి.ఎస్. ఉద్యోగులకు తక్షణం గిఫ్ట్ ఆర్టికిల్స్ ఇవ్వాలని, ఒ అండ్ ఎమ్ కార్మికులందరికీ క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాలని, సీనియారిటి ఆధారంగా క్వార్టర్స్ మంజూరుచేయాలని, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్‌యందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని సి.పి.ఐ.(ఎమ్) పార్టీ తరపున కోరుతూ తమరిద్వారా ఈ పిటిషన్‌ను పంపిస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరావు: నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి అందచేస్తాను.

جناب محمد معظم خان (SRI MOHD. MOUZAM KHAN)۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر داخلہ کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ آندھراپردیش کولڈن جوبلی جو منائی جارہی ہے۔ آندھراپردیش کی جیل خانوں میں کئی قیدی سزاء بھگت رہیں جسمیں اپاہج بھی شامل ہیں ۔ چیرلاپلی جیل خانے میں دو قیدی ایسے بھی ہیں جن کے دو پیر کٹے ہوئے ہیں اور کئی HIV سے متاثرہ قیدی بھی سزاء بھگت رہے ہیں ۔ آندھراپردیش کولڈن جوبلی کے موقع پر اُن لوگوں کی سزاء کی معیاد کو کم کرتے ہوئے اُن کی رہائی عمل میں لائی جائے۔ اسی طریقہ سے ایک قیدی جسکا نام محمد عبدالقدیر ہے جو قتل کے پاداشت میں سزاء بھگت رہا ہے اور جس کے سزاء کی معیاد بھی مکمل ہوچکی ہے ۔ اس کے باوجود بھی اس کو رہا نہیں کیا جارہا ہے۔ میں ہوم منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ رہا کئے جانے والے ملزمین کی فہرست میں قدیر کا نام بھی شامل کریں اور فی الوقت اس کو دو ماہ کیلئے پیرول پر چھوڑ دیں ۔

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించిన విషయాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తగు విధంగా వ్యవహరిస్తుంది.

ఉ..11.30

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇది హోం డిపార్ట్‌మెంటు మరియు ఎండోమెంట్ డిపార్ట్‌మెంటులకు సంబంధించిన విషయం. ఇటీవలి కాలంలో దేవాలయాల మీద దాడులు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో అనేకమైన దేవాలయాల మీద తీవ్రవాదుల దాడి జరిగే అవకాశముందన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల రక్షణ కల్పిస్తున్నది. దేవాలయాలలో రక్షణ కోసం పనిచేస్తున్న పోలీసుల జీతభత్యాలను దేవాలయాల నుండి పోలీసు శాఖ వారి ముక్కు పిండి వసూలు చేస్తున్నది. ఆ దేవాలయాలకు భక్తుల ద్వారా, హుండీ ద్వారా సమకూరిన నిధుల నుండి పోలీసు శాఖ వసూలు చేస్తున్నది. చాలా దేవాలయాలకు కానుకల రూపంలో అందే డబ్బు ఈ రోజున ధూపదీపనైవేద్యాలకే సరిపోయే పరిస్థితి లేదు. ఈ రకంగా వచ్చిన డబ్బును రక్షణ పేరు మీద పోలీసు శాఖ వసూలు చేయడం చాలా అన్యాయం. దేశంలో, రాష్ట్రంలో తీవ్రవాదం పెరిగితే దానికిదేవాలయాల బాధ్యత లేదు. ఇప్పటికే నిధుల కొరతతో వున్న దేవాలయాలకు ఎంతో నష్టం కలుగుతుంది. దేవాలయాలలో రక్షణ బాధ్యతను ప్రభుత్వమే స్వయంగా తీసుకోవాల్సిన అవసరముంది. రక్షణ కోసం నియమించబడిన పోలీసుల జీతభత్యాలను ప్రభుత్వమే భరించాలి తప్ప దేవాలయాల మీద మోపకూడదు. హుండీ ద్వారా వచ్చిన నిధులను దేవాలయాల నిర్వహణకు, మరమ్మతులకు, హిందూ ధర్మ సంస్కృతికి, వేద పాఠశాలలకు వుపయోగించాలే తప్ప, దేవాలయాలను ధార్మికదృష్టితో, భక్తిశ్రద్ధలతో చూడాలే తప్ప పర్యాటక దృష్టితో చూడకూడదని కోరుతున్నాను. ఈ రోజు ఎండోమెంట్‌కు సంబంధించి తిరుమలలో ఏదైతే రోప్ వే నిర్మాణం చేయాలని ఆలోచిస్తున్నారో దానిని పునరాలోచన చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆగమ శాస్త్రాలకు, పండితుల ఆలోచనలకు వ్యతిరేకంగా వున్న ఈ నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఈ రోజున టూరిజం దృష్టితో దేవాలయాలను చూడకూడదని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, ఇది ఎండోమెంటుకు సంబంధించిన విషయం. ఎండోమెంటు డిపార్ట్‌మెంటుకు, టూరిజం డిపార్ట్‌మెంటుకు మధ్య వున్న ఒప్పందానికి, లేకపోతే మొత్తం గవర్నమెంటుకు సంబంధించిన విషయం. అయినా మా శాఖ తరఫునఆలోచించవలసిందిఏమైనా వుంటే, తీసుకోవలసిన నిర్ణయం ఏమైనా వుంటే తప్పకుండా ఆలోచిస్తాము.

మిస్టర్ స్పీకర్ః మిగతా శాఖలకు సంబంధించిన విషయాలను వారికి పంపుతారు.

శ్రీ పి.శశిధర్ రెడ్డి (మెదక్)ః స్పీకర్ సర్, ఇది మైనారిటీ సంక్షేమానికి సంబంధించిన విషయం...... ముఖ్యమంత్రి గారు సభలో లేరు. అయినా ముగ్గురు సీనియర్ మంత్రులున్నారు. ఇది అన్ని వర్గాలకు సంబంధించిన సామాజిక న్యాయానికి సంబంధించిన విషయం. ముఖ్యంగా ముస్లిం మైనారిటీ సంక్షేమానికి సంబంధించిన విషయం. మైనారిటీ యువకుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యునిగా ఇప్పటి వరకు ముస్లిం మైనారిటీ వర్గాలకు సంబంధించిన వ్యక్తులను నియమించలేదు. ఈ ప్రభుత్వం పూర్తిగా మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి వుంది. కాబట్టి ముస్లిం మైనారిటీలకు అవకాశమివ్వాలి. జనాభాలో దాదాపు పది శాతం వున్న ముస్లిం మైనారిటీ వర్గాల నుండి ఒక వ్యక్తిని నియమించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీచరిత్రలోనే ఒక మైనారిటీకి చెందిన ప్రొఫెసర్‌ను వైస్‌ఛాన్స్‌లర్‌గా నియమించినందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్ర పబిక్ సర్వీస్ కమీషన్‌లో ఖాళీగా వున్న రెండు సభ్యుల పోస్టుల విషయంలో ఒక పోస్టును ముస్లిం మైనారిటీవ్యక్తిద్వారా మరొక పోస్టును ట్రైబల్‌కు చెందిన వ్యక్తి ద్వారా భర్తీ చేయాలని కోరుతున్నాను. ముఖ్య మంత్రి గారు సభలో లేరు. అయినప్పటికీ సీనియర్ మంత్రి రోశయ్య గారున్నారు కాబట్టి వారి ద్వారా ఈ అంశానికి సరియైన సమాధానాన్ని ఆశిస్తున్నాను.

శ్రీ కె.రోశయ్యః సర్, నోట్ చేసుకోవటమైనది. తప్పకుండా తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు)ః అధ్యక్షా, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతలలో ఉపాధ్యాయులు కాని, వైద్య సిబ్బంది కాని అనేక ఇబ్బందులు పడుతూ వారి యొక్క విధులు నిర్వహిస్తున్నారు. ఇటువంటి ప్రాంతాల్లో పని చేసే ఉద్యోగులకు ప్రోత్సాహకంగా బి సి ఎ, ఎస్ సి ఎ అలవెన్సులు గతంలో ప్రభుత్వం చెల్లించేది. ప్రస్తుతం ఈ అలవెన్సులను ప్రభుత్వం చెల్లించటం లేదు. మైదాన ప్రాంతాల ఉద్యోగులకు అయితే ఎస్ సి ఎ చెల్లిస్తున్నారు. మిగతా వెనుకబడిన ప్రాంతాలలో ఉద్యోగులకు ఎస్ సి ఎ ఎందుకు రద్దు చేశారు సార్? ఆ విధమైన అలవెన్సులు లేకపోవటం వల్ల వెనుకబడిన ప్రాంతాలలో విధులు నిర్వహించటానికి ఉద్యోగులు విముఖత చూపుతున్నారు. అందువల్ల ఆ ప్రాంతాలలో ఖాళీగా వున్న పోస్టులు కూడా భర్తీ కావటం లేదు. అందువల్ల అక్కడి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనుక రద్దు చేసిన బి సి ఎ, ఎస్ సి ఎ అలవెన్సులను వెంటనే తిరిగి పునరుద్ధరించాలని మీ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

శ్రీ డి. సాంబయ్య (సంతనూతలపాడు)ః అధ్యక్షా, ఇది పొగాకు పండిస్తున్న రైతుల రుణాల రీ షెడ్యూల్‌కు సంబంధించిన సమస్య. ప్రకాశం జిల్లాలో నా నియోజకవర్గంలో పొగాకు ఎక్కువగా పండిస్తున్నారు. అక్కడ పొగాకు అమ్మకాలు జూన్ వరకు జరుగుతాయి. అయితే నా నియోజకవర్గంలోని 13 గ్రామాల్లోని పొగాకు రైతులు సిండికేట్ ఫార్మర్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ద్వారా రుణ సౌకర్యం పొందివున్నారు. ఈ రుణం ఆరు శాతం రిబేట్‌తో రైతులకు ఇచ్చి ఉన్నారు. ప్రభుత్వం వారు జి.ఒ.ఎం.ఎస్.నెం. 485 తేదీ 12.12.2005న ఒక జి.ఒ ఇచ్చారు. ఆ జిఒ ప్రకారం ఈ రుణాలు మార్చి 31, 2006కి చెల్లించవలసి ఉంది. అయితే, పొగాకు అమ్మకాలు మే, జూన్ నెలల్లో జరుగుతాయి కాబట్టి జూన్ వరకు అంటే మరొక మూడు నెలల వరకు రైతులు రుణాలు చెల్లించే అవకాశం కల్పించే విధంగా జి.ఒ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం. మొత్తం తెలంగాణా అన్ని జిల్లాలలో ఒడగళ్ల వాన వచ్చింది. అయితే, మెదక్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో వడగళ్ల వాన పడి తీవ్రంగా పంటలకు నష్టం వాటిల్లింది. నా నియోజకవర్గంలో మొన్న మంగళవారం నాడు తీవ్రంగా వడగళ్ల వాన పడి దాదాపు అయిదారు గ్రామాలల్నో అదే విధంగా నా పక్కన ఉన్న జీవన్‌రెడ్డి గారి నియోజకవర్గంలో కూడా రాళ్ల వాన పడి మొక్కజొన్న, మిర్చి తదితర పంటలకు తీవ్రంగా నష్టం జరిగింది. ఈ తీవ్ర నష్టం మొక్కజొన్న, మిర్చితోబాటు వరి పంటకు కూడా నష్టం వాటిల్లింది. ఈ విధంగా తెలంగాణా ప్రాంతంలోని జిల్లాలలో వడగళ్ల వాన ఎందుకు వస్తుందో తెలియడం లేదు. ముఖ్యంగా మిరపకు హెక్టారుకు పన్నెండు వందల చొప్పున నష్టపోయిన పంటకు గాను చెల్లిస్తే కాని ఆ రైతులకు లాభం కలిగే పరిస్థితి లేదు. ఒక మహిళ మూడు ఎకరాల మిరప పెడితే మొత్తం మూడెకరాల పంటకు కూడా నష్టం జరిగింది. కాబట్టి హెక్టారుకు రు.1200/- చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని రెవెన్యూ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. అట్లాగే మామిడి తోటలు కూడా తీవ్రంగా నష్టపోయి పిందెలు రాలిపోయాయి. వాటికి కూడా తీవ్రంగా నష్టం వాటిల్లింది. కాబట్టి రెవెన్యూ శాఖామాత్యులు దానికి కూడా నష్టపరిహారం వర్తింపచేయాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: నోట్ చేసుకున్నాను సార్. తప్పకుండా రెవెన్యూ శాఖ మంత్రికి తెలియజేయడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

Smt.CHRISTINE LAZARUS (Nominated): Speaker sir, this is a representation from Deaf Employees' Association for exemption of professional tax. The blind people are already exempted from the payment of professional tax. Sir, the Government of Tamilnadu and Government of Karnataka have already exempted the disabled people from the payment of professional tax.

MR. SPEAKER: You can send it to me.

(Petition was submitted to the Hon'ble Speaker)

## సంతాప ప్రతిపాదన

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కాసుగంటి లక్ష్మీనరసింహా రావు గారి మృతి పట్ల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కాసుగంటి లక్ష్మీనరసింహా రావు గారి మృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కాసుగంట లక్ష్మీనరసింహా రావు గారు 1916 జనవరి 31న కరీంనగర్ జిల్లాలోని మల్యాల మండలం ముత్యంపేటలో జన్మించారు. వీరు జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి 1963వ సంవత్సరాలలో జరిగిన ఉప ఎన్నికలో రాష్ట్ర శాసన సభకు ఎన్నికయ్యారు. 1967వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఏకగ్రీవంగా గెలుపొందారు.
ఉ.11.40

వీరు మల్యాల సమితి అధ్యక్షుడిగా, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌గా మరియు జగిత్యాలలోని కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి ఛైర్మన్‌గా కూడా పని చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2006 సంవత్సరం, మార్చి 13 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు .

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషాల పాటు మౌనం పాటిద్దాం .

(ఈ సందర్భంగా సభ రెండు నిముషాల పాటు మౌనం పాటించింది )

Now, tea break for ten minutes.

**( The House then adjourned at .11.42 a.m. for tea break for ten minutes. )**

★★★

(The House re-assembled at 11.58 AM with Sri B. Vedavyas in the Chair)

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

CHAIRMAN: The paper is deemed to have been laid.

A copy of the Notification issued in G.O. Ms.No. 130 Law (C) Department, dated 18.10.2005 as required under Section 26 of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయాధార సహకార సంఘాల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): Sir, on behalf of Minister for Co-operation, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 2006."

CHAIRMAN: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 2006."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### 2. 2006, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకారసంఘాల (తాత్కాలిక నిబంధనలు) సవరణ బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): Sir, on behalf of Minister for Co-operation, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary provisions) (Amendment) Bill, 2006."

CHAIRMAN: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary provisions) (Amendment) Bill, 2006."

.

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 3. 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి (రెండవ సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): Sir, on behalf of Minister for Commercial Taxes, Prohibition & Excise, Law & Courts, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund (Second Amendment) Bill, 2006."

CHAIRMAN: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund (Second Amendment) Bill, 2006." .

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ రోజు ఫ్రైడే అన్నారు. నాన్ అఫీషియల్ రెజల్యూషన్స్ ఏమి చేశారు? వాటి గురించి ఉదయం క్యాటగారికల్‌గా చెప్పారు. నాన్ అఫీషియల్ రెజల్యూషన్సు ప్రక్కకు పెట్టి ఇది పూర్తి చేస్తారా? నాన్ అఫీషియల్ రెజల్యూషన్సును ఏమి చేస్తారో చెప్పండి. మీరేమి నిర్ణయం తీసుకున్నారో చెప్పండి.

ఛైర్మన్: ఇప్పుడు సబ్జక్ట్సు పెండింగ్ ఉన్నాయి. చంద్రబాబునాయుడుగారు, రవీంద్రారెడ్డిగారు మాట్లాడాలి. నెక్స్ట్ వీక్ తీసుకుందాము.

మ. 12.00

శ్రీ నోముల నర్సింహయ్య: దీనికి సంబంధించి ఏమి చేస్తారు? మొత్తం సెషన్‌లో ఒకటి కూడా రాలేదు. నెక్స్ట్ వీక్ తీసుకుంటారా?

చైర్మ న్: వచ్చే వారం తీసుకుంటాము.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ): అధ్యక్షా, ఈ సభలో ఈ సబ్జెక్ట్‌పై ఇది 16 వ రోజు చర్చ. ఈరోజు అయినా మధ్యాహ్నం 1.30 గంటలకు వైండ్ అప్ చేస్తున్నారా? కంప్లీట్ చేస్తున్నారా? ఎడ్జర్న్ చేస్తున్నారా? మాకేమీ అర్థం కానడం లేదు. మా పార్టీ నుండి యిద్దరమే మాట్లాడాము. ఈ రోజు రిప్లయ్ వుందో, లేదో ఐడియా లేదు. నోముల నర్సింహయ్య గారు చెప్పినప్రకారం కనీసం ఈరోజు సాయంత్రం వరకైనా సెషన్ పెట్టుకొని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాము. మీరు ఏమి ఆలోచిస్తున్నారో తెలియదు. అధ్యక్షా, సభను కంటిన్యూ చేస్తున్నారా?

చైర్మన్: మీరు ఎంత సేపు మాట్లాడతారో టైమ్ చెబితే దాన్ని బట్టి చూస్తాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, సమస్య పరిష్కరించండని అన్నాము. జవాబు కావాలని అన్నాము.

చైర్మన్: మధ్యాహ్నం 1.30 గంటలకు షెడ్యూల్ ప్రకారం క్లోజ్ చేయాలి. మీరు ఎంతసేపు మాట్లాడతారు అనే దాన్ని బట్టి వుంటుంది.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: నిన్న 12 గంటలకే హౌస్ క్లోజ్ చేశారు. ఒక్కొక్కసారి మధ్యాహ్నం 1.15 నిముషాలకే క్లోజ్ చేస్తున్నారు.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): వెల్‌లోకి వచ్చేది మీరే. గొడవ చేసేది మీరే. త్వరగా క్లోజ్ చేసుకొని పోయారు అనేది మీరే..మీరు డిస్టర్బ్ చేస్తూ మమ్మిలను అం టారు.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: మొన్న జరిగిన సంఘటన బెస్ట్ ఎగ్జాంపుల్. నిన్న ఆల్ పార్టీస్ వారము సిఐని, యస్ఐని సస్పెండ్ చేయవలసిందిగా కోరాము.

చైర్మన్: ఆ యిస్యూ అయిపోయింది.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: వినండి సర్. మొన్న సంఘటన జరిగింది. మొన్ననే ముఖ్యమంత్రిగారు యాక్షన్ తీసుకొని వుంటే బాగుండేది. నిన్న ఆల్ పార్టీస్ వారము చెప్పాము. కానీ ఏమీ యాక్షన్ తీసుకోలేదు. నేను 12 గంటలకు యింటికి వెళ్లి న్యూస్ చూస్తే యస్ఐని, సిఐని సస్పెండ్ చేసినట్లుగా స్క్రోలింగ్ న్యూస్ వస్తూ వుంది. హౌస్‌లోనే చెప్పి వుంటే హౌస్ సమయం ఆదా అయి వేరే బిజినెస్ జరిగి వుండేది. కావాలని పంతాలకు, పట్టింపులకు పోయి ఇంటి దగ్గర సొల్యూషన్ చేయడం పద్ధతి కాదు.

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా,

( ఈ దశలో శ్రీ యన్. చంద్రబాబు నాయుడు మైక్ కనెక్షన్ తొలగించడం జరిగింది.)

అధ్యక్షా, పంతాలకు, పట్టింపులకు పోయింది ఎవరు?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: నాకు మైక్ యివ్వరా?

(ఇంటరప్షన్స్ )

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: చంద్రబాబు నాయుడు గారూ, ముందు మీరే మాట్లాడండి. మీరు మాట్లాడిన తరువాత జవాబు చెబుతాను.

శ్రీ ఇ. దయాకరరావు: మొత్తం మీరే మాట్లాడతారా? మాకు అవకాశం వుండదా?

చైర్మన్ : దయాకరరావు గారూ, కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారూ, మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: ఇది ఏమిటి సర్? స్పీకర్ పోడియం ముందుకు పోయి గొడవ చేసేది వారు. మమ్మల్ని ఎందుకు అంటారు?

ఛైర్మన్: దయచేసి కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, తమరు హౌస్‌ను ఆర్డర్‌లో పెడితే నేను మాట్లాడతాను. అధ్యక్షా, ఈ హౌస్‌లో ఎల్లంపల్లి యిస్యూపై 16 వ రోజు చర్చ జరుగుతోంది. ఇక్కడ గమనించ వలసిన విషయం ఒకటి వుంది. ఒకే సబ్జెక్ట్
ఉ 12.10

అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే అర్థం లేకుండా పోతోంది. ఎన్ని పార్టీలు ఉన్నాయో అన్ని పార్టీలు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి ప్రతి రోజు వెల్‌లోకి వచ్చి నానా రభస సృష్టించి అసెంబ్లీ వీలున్నంతవరకు జరగకూడదు అని అనుకుంటున్నారు. నిన్న అయితే చాలా మంది అన్నారు. ఇంత చిన్న విషయానికి హౌస్ అడ్జర్న్ అయిపోవడం, ఇదెక్కడి పద్ధతి అన్నారు. ఇది చాలా చిన్న విషయం. ఉదయం ఎనిమిదిన్నరకు వచ్చారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఉ. 8.30 గంటలకు ఇచ్చారు. అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇస్తే ప్రభుత్వానికి సంబంధించిన వారము ప్రభుత్వంలో ఉన్నవారము అప్పటికే డి.జి.పికి డైరెక్ట్‌గా ఇన్వెస్టిగేషన్ చేసి, ఎంక్వయిరీ చేసి తప్పొప్పులు తెలియజేయమని చెప్పాము. మా హోం మినిస్టరు గారు చాలా క్లియర్‌గా నిర్ద్వంద్వంగా మిగిలిన కమ్యూనిస్ట్ పార్టీలు ఈరోజు స్టేట్‌మెంట్ ఇవ్వాలని అడిగినప్పుడు before the closure of the yesterdays's Session between 12.30 and 1.30 చివరి గంటలో తప్పకుండా స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. ఆ మూడు, నాలుగు గంటల్లో పోయేది ఏమైనా ఉందా? ఒక ఇన్‌స్పెక్టర్ the allegation is - he has exceeded his limit. అంటే, అనవసరంగా ఒక సీనియర్ ప్రొఫెసర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు అన్నది ఎలిగేషన్. అది అవునా కాదా అనేది మేము విచారణ చెయ్యాలి కదా! చంద్రబాబు నాయుడు గారు తొమ్మిదిన్నర సంవత్సరాలు అని నిన్న మొన్న ఇక్కడ మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలు అన్నారు. నాకు అయితే గుర్తు లేదు. నేను తొమ్మిది సంవత్సరాలు అనుకున్నాను. పోనీ, తొమ్మిది, తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన కూడా మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సస్పెండ్ చేయమని అడుగుతూనే సస్పెండ్ చేశారా? ఏ ఒక్కసారైనా చేశారా? గవర్నమెంట్‌లో వారికి ఉన్నంత ఎక్స్‌పీరియన్స్ మాకు లేదు. కాని, వారు ఎక్స్‌పీరియన్స్ ఉన్నప్పుడు వారికి అన్ని విషయాలు తెలుసు. ఇన్వెస్టిగేషన్ చేయడానికి, ఎంక్వయిరీ చేయడానికి వారికన్నా మాకు ఎక్కువ సమయం పడుతుంది కదా! స్టేట్‌మెంట్ ఇస్తానే పన్నెండున్నర నుండి ఒకటిన్నర లోపల before the closure of the yesterday's Session అంటే ఉదయం 8.30 నుండి 12.00 గంటలకు రభస సృష్టించి హౌస్ రెండుసార్లు అడ్జర్న్ చేయించి, మళ్లీ మూడవసారి అడ్జర్న్ చేసినప్పుడు ''adjourned for the day'' అనడం స్పీకర్ గారి తప్పా? అంతకంటే ఎవరు ఏమి చేయగలరు. మాట్లాడాలనుకుంటే చర్చకు అవకాశం ఇవ్వడానికి స్పీకర్ గారు ఉన్నారు. అసలు మాట్లాడడానికే ఇష్టం లేదు. We want to hold the House to ransom. మేము చెప్పినట్లు చేస్తేనే హౌస్ జరుగుతుంది. లేకపోతే లేదు అని చెప్పి అంటే 190 మంది సభ్యులున్న మేము ఏం చెప్పాలి? మేము అంతా వింటూ కూర్చున్నా స్పీకర్ గారు వారి బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించవలసిన అవసరం ఉంది. ఆ విధమైన పరిస్థితులలో హౌస్ అడ్జర్న్ చేయక వేరే మార్గం ఏమిటి? మూడవసారి మా హోంమినిస్టర్ గారు జవాబు చెప్పడానికి లేచే దానికి అవకాశం ఇవ్వరా? హోం మినిస్టర్ గారు జవాబు చెప్పడానికి ఆఖరికి హౌస్ అడ్జర్న్ కాక ముందు రిపోర్ట్ కూడా వచ్చింది, ఆ రిపోర్ట్ ప్రకారం నేను చెబుతానని మినిస్టర్ గారు లేచారు. హోం మినిస్టర్‌గారు లేచినా కూడా జవాబు చెప్పించే పరిస్థితి స్పీకర్ గారు హౌస్‌లో క్రియేట్ చేయలేకపోయారు. దానికి కారణం ఎవరు? కేవలం మేము చెప్పినట్లు జరగాలి, లేకపోతే లేదు అనే పద్ధతిలో ఈ హౌస్ జరగడం చాలా కష్టమైన విషయం. ఉన్న సమయం సక్రమంగా వాడుకోవాలి. ఉన్న సమయాన్ని క్వాలిటీగా వాడుకోవాలి. ఆ విధంగా చేస్తే జరుగుతుంది. మా హోం మినిస్టర్ గారు ఇప్పుడే నాకు చెబుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి ఎల్లంపల్లి గురించి చెప్పమనండి అన్న మాటలు)

"ఈనాడు'' సెట్‌లో నిన్న ప్రతిపక్షాలు ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం చేసిన దానికి డబ్బై శాతం ప్రజలు నిన్న చేసిన పని బాగాలేదని అన్నారు. నిన్న అసెంబ్లీలో సక్రమంగా చర్చించడానికి స్పీకర్ గారు అన్ని రకాల అవకాశాలు ఇచ్చినా మేము చర్చించము, చర్చించడానికి సిద్ధంగా లేమనే పద్ధతి దయచేసి మానుకోండి. అధ్యక్షా, మనకున్న సమయం రోజులో 5 గంటల పాటు చాలా విషయాలు చర్చించవచ్చు. సమయం వచ్చింది కాబట్టి ఇంకో విషయం కూడా నేను ఇక్కడ చెప్పదలచుకున్నాను. వారు చెప్పిన మేరకు మేము జవాబులు చెప్పవలసిన అవసరం ఉందా? వారి ఆలోచనల మేరకు జవాబు చెప్పమంటే, గవర్నమెంట్ ఇచ్చే జవాబు సాటిస్‌ఫ్యాక్టరీగా లేదు కాబట్టి మేము హౌస్ స్టాల్ చేస్తాము, వెల్‌లోకి వస్తాము అంటే డెమోక్రసీలో ఇదేం పద్ధతి ? మీరు చెప్పవలసిన పద్ధతి ఉంటుంది. మీరు అడగవలసిన పద్ధతి ఉంటుంది. గవర్నమెంట్ జవాబు చెప్పవలసిన పద్ధతి ఉంటుంది. కాని, మీరు అనుకున్న విధంగా జవాబు రాకపోతే మేము హౌస్ స్టాల్ చేస్తాము అనే పద్ధతి ఎక్కడైనా ఉంటుందా? వారికైనా మాకైనా అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలు. ప్రజలు చూస్తూ ఉంటారు. మేము చెబుతున్న జవాబులు సక్రమంగా ఉన్నాయా లేదా? వారు అడుగుతున్న విషయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాలు పూర్తిగా ప్రజలు చూస్తున్నారు, గమనిస్తున్నారు. వారు సమయం వచ్చినప్పుడు తగు విధంగా తీర్పు ఇస్తారు. మా మీద నమ్మకం, విశ్వాసం ఉంటే మళ్లీ ఎన్నికలలో మమ్మల్ని ఉంచుతారు. లేదంటే మమ్మల్ని తీసి వేస్తారు. నిన్న ఒక్కరోజే కాదు. మేము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయ్యింది. ఇప్పటికి కూడా వారు అనుకుంటున్నారు. ఆఫీసర్స్ ఫైల్స్ పట్టుకొని వారి దగ్గరకు రావాలని అనుకుంటున్నారు. అధికారంలో ఉన్నది మేమయ్యా. ఇంకా కూడా మీరే అని చెప్పి అనుకుంటే ఎలా? దయచేసి ఈ విషయాలు కొంత ఆలోచన చేసుకొని విజన్ 2020లో లేకుండా ఇప్పటికైనా భూమి మీదకు వచ్చి మీరు ఏదైనా ప్రశ్నలు అడిగితే మేము జవాబులు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU (Tuni): I will take only half - a - minute to clarify the entire thing. ఈరోజు మేము వెల్‌లోకి వచ్చారు, వెల్ లోకి వచ్చారు అని ముఖ్యమంత్రి గారుఅంటున్నారు. బహుశ నాకు తెలిసినంతవరకు ఈ అసెంబ్లీ చరిత్రలో ఒక అపోజిషన్ లీడర్‌గా ఉండి పంచి ఎగగట్టుకుంటూ వెల్ లోకి వచ్చిన సందర్భం లేదు. రాజశేఖర రెడ్డి గారు అపోజిషన్ లీడర్‌గా ఉంటూ వెల్‌లోకి వచ్చిన సందర్భం మా రికార్డులలో ఉంది. No.2, రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు మమ్ములను యాభై రోజుల కంటే ఎక్కువ సమావేశాలు పెట్టమన్నారు. దానిలో వేరే డిస్‌ప్యూట్ లేదు. మేము పెట్టమని చెప్పాము. పెట్టకపోవడానికి రీజన్ కూడా చెప్పాము. కాని, రాజశేఖర రెడ్డి గారు మేము అధికారంలోకి వస్తే 60 రోజులు సమావేశాలు పెడతామని అన్నారు. వారు చెప్పిన ప్రకారం ఫస్ట్ ఇయర్ 51 రోజులు అన్నారు. రికార్డులు చూసుకుంటే 51 రోజులు కూడా పెట్టలేదు. సరే, వారు 51 రోజులు పెట్టామని అంటున్నారు. రెండవ సంవత్సరంలో 52 రోజులు, మూడవ సంవత్సీరరలో 53 రోజులు, నాలుగవ సంవత్సరంలో 54 రోజులు, అయిదవ సంవత్సరంలో 55 రోజులు ఈ విధంగా సంవత్సరానికి ఒక రోజు పెంచి పెడతారు. వారు ఆ మాటలు మాట్లాడుతూ నవ్వుతున్నారు. అంటే, వారు చెప్పిన దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు అన్నది చాలా సుస్పష్టంగా అర్థం అవుతుంది. మీరైతే అరవై రోజులు పెడతామని వాగ్దానం చేసి ప్రతిసంవత్సరం కూడా 51 రోజులు పెడతామని అన్నారు. క్రిందటిసారి బి.ఎ.సిలో చాలా క్లియర్‌గా సంవత్సరానికి ఒకరోజు పెంచుకుంటూ వెళ్తామని చెప్పారు. సంవత్సరానికి ఒక రోజు అంటే అయిదు సంవత్సరాలకు అయిదు రోజులు పెంచుతారా? సంవత్సరానికి అరవై రోజులు పెట్టాలంటే వారు చెప్పినదానికి వారే వ్యతిరేకంగా వెళ్తున్నారు. No.3, మేము యాభై రోజులు పెట్టినా ఎక్కువ గంటలు చర్చలు జరిగాయి. ఆ విషయం వారికి కూడా తెలుసు. వారు సంవత్సరానికి 51 రోజులు పెట్టినా తక్కువ గంటలు చర్చలు జరుగుతున్నాయి. వారు శాసనసభకు న్యాయం చేకూర్చినట్లా? రాజశేఖర రెడ్డి గారు చెప్పిన ప్రకారం ఈరోజు శాసనసభా సమావేశాలు జరగడం లేదు అన్నది వారికి తెలుసు. అందుకే, వారు నవ్వుతూ సమాధానం చెబుతున్నారు. ఎల్లంపల్లి మీద మాకు మాట్లాడడానికి టైం ఇవ్వకుండా, ఏదో వంక మీద సమయం సాగదీయడం మంచిది కాదు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చినతరువాత మా అధికార అంతానికల్లా 60 రోజులు పెడతామని అన్నాము. మేము అధికారంలోకి వచ్చి ఇది మొదటి టర్మ్. కనీసం ఇంకా అయిదు టర్మ్స్ మేము అధికారంలో ఉంటాము. మా 5 టర్మ్స్ అయిపోయేలోగా మేము తప్పకుండా అరవై రోజులు చేస్తాము.

ఓల్డేజ్ పెన్షన్స్ కూడా 75 రూపాయల నుండి 200 రూపాయలు, 225 రూపాయలు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేశాము. చేస్తున్నామా లేదా? పోయిన సంవత్సరం వంద రూపాయలు చేసాము. ఈ సంవత్సరం 105 రూపాయలు చెయ్యాలనుకుంటే అంత కంటే ఎక్కువ కూడా పెంచే అవకాశం ఉంటే ఈ సంవత్సరమే చేద్దామని అనుకుంటున్నాము. మళ్లీ ఎన్నికలకు పోయేసరికి తప్పనిసరిగా మేము చెప్పిన మాట నెరవేరుస్తాము. మాట నిలబెట్టుకునే వంశంలో పుట్టాము. తప్పకుండా ఏ మాత్రం ఇబ్బంది లేకుండా చేస్తాము.
మ. 12.20

## లఘు చర్చ
## శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్‌పై (కొనసాగింపు)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇప్పటికి 16 రోజులు అయింది. కావాలని యిస్యూ డైవర్ట్ చేయాలని చేస్తున్నారు. ఇప్పటికి పది నిముషాలు పోయింది. మేము చాలా స్పష్టంగా అడిగాము. ఈరోజు మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు ఏడ్జర్న్ చేయకుండా , హౌస్ కంటిన్యూ చేసి సమాధానం చెప్పవలసిందిగా కోరాము. వారేమో ' మేము కంటిన్యూ చేయము' అని చెబుతున్నారు. నాయకుడికి ఫాలోయర్స్ అయిన ఎం.ఎల్.ఏలు వుంటారు. నాయకుడు మాట్లాడమన్నదే వారు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ప్రజలు వాచ్ చేస్తున్నారు. వారినే డిసైడ్ చేయనీయండి. ఐ యాం గోయింగ్ టు ది సబ్జెక్ట్. అధికార పక్షంలో ముఖ్యమంత్రి హోదాలో వున్న వ్యక్తికి హుందాతనం అవసరం . హుందాతనం లేనప్పుడు ప్రజలతో ముందుకు పోవడం తప్ప మరొకటి లేదు. ఇది ప్రజలకే వొదిలిపెడుతున్నాను.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, వారు ఈల్డ్ అవుతున్నారు.

( ఇంటరప్షన్స్ )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: ఐ యాం నాట్ ఈల్డింగ్. ఐ యాం సేయింగ్. ఐ యాం నాట్ ఈల్డింగ్.

( ఇంటరప్షన్స్ )

ఇట్ ఈజ్ వెరీ బ్యాడ్. ఐ యాం నాట్ ఈల్డింగ్.

( శ్రీ యన్ . కిరణ్ కుమార్ రెడ్డి నుండి ఇంటరప్షన్స్ )

ఛైర్మన్: దయచేసి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారూ, మాట్లాడండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మొన్న చెప్పిన విషయాలు ఈ రోజు క్లుప్తంగా రిమైండ్ చేస్తాను. క్రోనలాజికల్ ఆర్డర్‌లో వుంటే తప్ప యిస్యూ రిజిస్టర్ కాదు. ఇటీవల కాలంలో యింతపెద్ద శ్కాండల్ ఎక్కడా జరగలేదు. ఇంత పెద్ద శ్కాండల్ జరిగినప్పుడు , మొన్న నేను చెప్పింది రికలెక్ట్ చేయడం చాలా అవసరం . నేను మొత్తం మాట్లాడడం లేదు. అది చెప్పి ముందుకు పోతాను. అధ్యక్షా, నేను డేట్స్‌వారీగా చెప్తాను. సభ్యులు కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. 01.01.05

తేదీనాడు 1 లక్షా 36 వేల ఎకరాలకు డిటెయిల్డ్ ఎస్టిమేట్స్ రు. 935 కో ట్లతో తయారు చేశారు. అదే మాదిరిగా 19.01.05 తేదీనాడు టెండర్ నంబర్ 4 – 2005 తో 2 లక్షల ఎకరాలకు ఆయకట్‌ను పెంచుతూ 01.02.05 తేదీనాడు ఎమెండ్‌మెంట్‌తో నోటిఫికేషన్ యిచ్చారు. అదే మాదిరిగా 15.03.05 నాడు ఐబియం వేల్యూ రు. 1304 కోట్లుగా పెట్టారు. 17.03.05 తేదీనాడు 4.30 గంటలకు హైదరాబాదు నుండి డిఇకి ఫోన్ చేసి బెంచ్ మార్క్ ఐబియం కరెక్టు చేయవలసిందిగా ఫోనులో చెప్పారు. అదే మాదిరిగా 18.03.05 తేదీనాడు రు. 1720 కోట్లు చేశారు. అంటే రెండు రోజుల్లో రు. 1304 కోట్ల నుండి రు. 1720 కోట్లుగా కరెక్ట్ చేస్తూ చెప్పడం జరిగింది. యాక్సెప్టెన్స్ లెటర్ యిచ్చింది 31.03.05 తేదీనాడు. అది కూడా యిక్కడి నుండి సిఇ ఫోన్ చేసి చెప్పారు, అదీ 7.30 గంటలకు. లెటర్ మాత్రం ముందుగానే డేట్ వేసి యిచ్చారు. ఎగ్రిమెంట్ చేసుకున్నది 03.04.05 తేదీ, ఆదివారం నాడు. ఈ గవర్నమెంట్ చాలా సమర్థవంతంగా పని చేస్తోంది. ఆదివారం నాడు అగ్రిమెంట్ చేసుకునేంత సమర్థత వారికి వుంది. అందుకే ఆదివారం నాడు అగ్రిమెంట్ చేసుకున్నారు అధ్యక్షా. అగ్రిమెంట్ చేసుకున్న తరువాత యాక్సెప్టెన్స్ లెటర్ యిచ్చింది 31 వ తేదీన అయితే, స్టాంప్ పేపర్స్ మాత్రం 29 వ తేదీన తీసుకున్నారు. అంటే ముందుగానే కాంట్రాక్టర్‌కు తెలుసు కాబట్టే 29వ తేదీ నాడు స్టాంప్ పేపర్ తీసుకొని , 31 వ తేదీనాడు యాక్సెప్టెన్స్ లెటర్ యివ్వడం జరిగింది. అదే 31వ తేదీనాడు ఎగ్రిమెంట్ చేసుకున్నారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 16.08.05 తేదీనాడు జరిగింది. బ్యాంక్‌గ్యారంటీ ఎప్పుడు యిస్తారు అధ్యక్షా? ఏడున్నర గంటలకు ఫోన్ చేశారు. ఆఫ్టర్ దట్ యాక్సెప్టెన్స్ లెటర్ యిచ్చారు. బ్యాంక్ గ్యారంటీ 31.03.05 తేదీన యిచ్చారు. క్రానలాజికల్‌గా వీటన్నింటిని గురించి ఆలోచిస్తే , ఏవిధంగా అవకతవకలు జరగాలో ఆవిధంగా అన్నీ జరిగాయి. కాంట్రాక్టర్ ఏదయితే చెప్పారో అవన్నీ చేశారు, డేట్స్ బిల్డ్ అప్ చేశారు. ప్రొసీజర్ ఫాలో కాలేదు. మంత్రిగారి సమాధానంలో ఎక్కడా లైన్ ఎస్టిమేట్ అనేపదం వాడలేదు. 1 లక్షా 36 వేల ఎకరాలకు రు. 935 కోట్లు అంచనా వ్యయం . కన్సల్టెంట్‌ను అడిగాము అన్నారు. కానీ కన్సల్టెంట్‌ను అడిగినట్లుగా ఎక్కడా లేదు. రెండవది యస్ఇ పైన యాక్షన్ తీసుకున్నాము అన్నారు, కానీ ఈ యిస్యూకి సంబంధించి యాక్షన్ తీసుకోలేదు. వేరే కేసుకు సంబంధించి యాక్షన్ తీసుకున్నారు, ఈ కేసుకు సంబంధించి కాదు. అధ్యక్షా, కావాలంటే డాక్యుమెంటరీ ఎవిడెన్స్ యిస్తాను. మూడవది, అప్పుడేమో మిస్టేక్ అన్నారు. మిస్టేక్ అని , యస్ఇ మార్చారు అని సమాధానం చెప్పారు. ఆ సమాధానమే స్టేట్‌మెంట్‌లోను యిచ్చారు. స్టేట్‌మెంట్‌లో సిఇ కనుక్కున్నారని, ఎవరో చెప్పారని, 17 సాయంత్రం డిఇకి చెప్పారని అన్నారు . తరువాత యస్ఇకి లెటర్ వ్రాస్తే ఆయనే చేశారని వచ్చింది. ఎంత యిన్‌కన్‌సిస్టెన్స్ వుండాలో అంతా వుంది. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇది కంప్యూ టర్ మిస్టేక్ తప్ప మరొకటి కాదని చెప్పారు. ఒకటి – ఆయకట్ పెరిగింది. రెండు – పైప్ డయా . మూడు– థిక్‌నెస్. ఈ మూడు పెరిగాయని చెప్పారు. కాని ఈ మూడు ఎక్కడా పెరగలేదు. థిక్‌నెస్, డయా అన్నీ పెరిగాయని కాంగ్రెస్ శాసనసభ్యులు హౌస్‌లో చెప్పినప్పుడు నేను సమాచారం తెప్పించాను. పేపర్‌లో కూడా క్లియర్‌గా యిచ్చారు. 16 యంయం థిక్‌నెస్‌తో పైప్స్ రెడీ అవుతున్నాయి. రెండు, సెక్రటరీ గారు ఒక రిపోర్టు యిచ్చారు.ఆ రిపోర్టులో ఆయన చాలా క్లియర్‌గా చెప్పారు. ప్రాథమిక అంచనాలను తయారుచేసినప్పుడు స్టీల్ థిక్‌నెస్, పైప్ డయా, పవర్ స్టేషన్స్ మొదలైనవన్నీ మారాయి తప్ప ఆయకట్ విషయం ఎక్కడా లేదు అని ఆయన చెప్పారు. మీరిచ్చిన రిటెన్ స్టేట్‌మెంట్‌లో సమాధానం కూడా అదే విధంగా వుంది. ఆ రిటెన్ స్టేట్‌మెంట్‌లో చాలా యిన్‌కాన్‌సిస్టెన్సీస్ వున్నాయి. లైన్ ఎస్టిమేట్ గురించి అందులో ఎక్కడా లేదు. ఇప్పుడు లైన్ ఎస్టిమేట్ గురించి చెబుతున్నారు. 01.02.05 తేదీనాడు ఆయకట్ 2 లక్షల ఎకరాలు చేశామని అన్నారు. మూడు, నాలుగు ఎస్టిమేట్స్ వున్నాయి. ఇవి చాలా ముఖ్యం . నాలుగు ఎస్టిమేట్స్‌లో చాలా క్లియర్‌గా వుంది. సిఇ ఒక లెటర్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కొరకు గవర్నమెంట్‌కు వ్రాశారు. 1 లక్షా 36 వేల ఎకరాలు సింగిల్ పైప్ తో రు. 935 కోట్లు అవుతుంది అని గవర్నమెంట్‌కు సిఇ వ్రాయడం జరిగింది. లైన్ ఎస్టిమేట్స్‌తో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కు పోతే ఏమి అంటారు? అది జరగని పని. రెండు లక్షల ఎకరాల ఆయకట్‌కు రు. 1366 కోట్లు కాగా అందులో రు. 22 కోట్లు ల్యాండ్ యాక్విజిషన్‌కు పోతే రు.1344 కోట్లకు రు. 2 లక్షల ఎకరాల ఆయకట్ కొరకు ఎస్టిమేట్స్ తయారు చేశారు. ఎస్టిమేట్స్‌పై సిఇ సంతకం పెట్టారు, అవి వున్నాయి. అవి అయిన తరువాత 2 లక్షల ఎకరాలకు రు. 1757 కోట్లకు తీసుకువచ్చారు. అది అయిన తరువాత దాన్ని జస్టిఫై చేయాలి కాబట్టి రకరకాలుగా చెబుతున్నారు. 2 లక్షల ఎకరాలను 1 లక్షా36 వేల ఎకరాలు చేసి లైన్ ఎస్టిమేట్ పేరు పెట్టి రు. 1366 కోట్లకు ఎస్టిమేట్ చేశారు. సరే, నాలుగవ ఫిగర్

ఎందుకు క్రియేట్ చేశారు? రెండు ఒరిజినల్ ఫిగర్స్. మిగతావి మీ కన్వీనియెన్స్ కోసం చేశారు. లక్షా 36 వేల ఎకరాలకు రు. 1366 కోట్లు ఎక్కడా లేదు. అది కూడా డేట్ చెప్పలేకపోతున్నారు. ఆ విషయం స్పష్టంగా అర్థం అవుతోంది. నేను ఫిగర్స్ అన్నీ చెప్పిన తరువాత రిప్లయ్ ఈరోజే యివ్వమనండి. చాలా దారుణంగా రికార్డ్స్ మార్చి చేశారు తప్ప మీదగ్గర డాక్యుమెంటరీ ఎవిడెన్స్ లేదు. మీరు ఆ విధంగా సపోర్ట్ చేసుకోలేరు. నేను కేవలం మాట్లాడడం కాకుండా, డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో చెబుతున్నాను. ఎస్టిమేట్స్ చాలా స్పష్టంగా వున్నాయి. ఈ ఎస్టిమేట్స్ ప్రకారం 2 లక్షల ఎకరాలకు రు.1366 కోట్లు . అదే రెండు లక్షల ఎకరాల ఆయకట్‌కు రు. 1757 కోట్లతో ఎస్టిమేట్స్ తయారు చేశారు.

మ.12.30

మొదటి దాంట్లో డిటేల్డ్ ఎస్టిమేట్స్ ఉన్నాయి. Abstract ఉంది. రెండవ దాంట్లో టైమ్ కూడా లేదు కాబట్టి only Abstract పెట్టి, డిటేల్డ్ ఎస్టిమేట్స్ కూడా మీరు తయారుచేసుకోకుండా, ఆదరాబాదరగా చేశారు. దాని డిటేల్స్ ఉన్నాయి. ప్లాన్స్ మారలేదు, పైప్ థిక్‌నెస్ మారలేదు, ఆయకట్టు మారలేదు, చెరువులు మారలేదు. మారింది రూ.400 కోట్లు తప్ప ఏమీ మారలేదని మీకు తెలియచేసుకుంటున్నాను.

1-1-2005వ తేదీన సి.ఇ. ఒక లెటర్ వ్రాశాడు. దానిని కూడా మొన్న చదివి వినిపించాను. అందులో మీరు చూస్తే, Submission of estimate for Rs.935 crores for according administrative sanction for lifting of water from SPS Reservoir, Yellampalli, Ramagundam, Karimnagar District with single pipeline connecting enroute existing tanks and formation of new tanks and distributory system of Phase I of Stage II SPSP.

అంటే అధ్యక్షా, చాలా క్లియర్‌గా రూ.935 కోట్లుతో సింగిల్ పైప్‌లైన్‌తో 1.36 లక్షల ఎకరాలకు ఇవ్వాలనుకున్నారు. అదే మాదిరిగా, ఇంకొక ప్రక్కన మీరు చూస్తే, ఏదయితే రెండు లక్షల ఎకరాలకు రూ.1366 కోట్లు ఉందో, ఇప్పుడు వారు చెప్పిన దాని ప్రకారమే 2 లక్షల ఎకరాలకు రూ.1766 కోట్లు ఉందో, అందులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లేవు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌కు రూ.136 కోట్లు అవుతుంది. ఆ విధంగా మనం లెక్క వేసుకుంటే, మొత్తం 1.36 లక్షల ఎకరాలకు రూ.935 కోట్లు కాకుండా, ఆ రూ.136 కోట్లు తీసేస్తే, రూ.800 కోట్లకే రెడీ అవుతుందని చాలా డిటేల్డ్‌గా ఎస్టిమేట్స్ అన్నీ పంపించారు. ఇది ఎప్పుడు పంపించారు? 1-1-2005వ తేదీన గవర్నమెంట్‌కు పంపించారు. ఈ విధంగా గవర్నమెంట్‌కు పంపించినపుడు, అది మీ దగ్గర పెండింగులో ఉంది. ఇది అయిన తరవాత, నేను ఈ రోజు కంపేర్ కూడా చేశాను. రెండు ఎస్టిమేట్లో పైప్‌లైన్ ఏదయితే ఉందో, అవన్నీ మీరు చూస్తే, రూ.173 కోట్లు. Thickness పెరగలేదు. పొడవు పెరగలేదు, లేకపోతే వెడల్పు పెరగలేదు. ఏదీ పెరగకపోయినప్పటికీ, రూ.173 కోట్లు, అంటే same estimates ను మీరు తయారుచేసే పరిస్థితికి వచ్చారు. Electro Mechanical equipment, control system, Hydro Mechanical Equipment కోసం రూ.39 కోట్లు పెంచారు. అదే మాదిరిగా development of existing and new tanks కోసం రూ.78 కోట్లు పెంచారు. 8 కోట్ల రూ.లు ఉంటే దానిని 86 కోట్ల రూ.లు చేశారు మీరు. Same tanks. నేను మొన్న కూడా చెప్పాను --1.36 లక్షల ఎకరాలు చూపించినపుడు పది ట్యాంకులు అవసరమన్నారు, రెండు లక్షల ఎకరాలకు 16 ట్యాంకులు చూపించారు. అదే రెండు లక్షల ఎకరాలకు రూ.1757 కోట్లు చూపిస్తూ, దానికి కూడా 16 ట్యాంకులనే చూపించారు. ఆ విధంగా రూ.80 కోట్లు ఒకే అకౌంట్‌లో పెంచారు. మనం చూస్తే, ఈ మూడు ఐటెమ్స్‌లో ఏ మాత్రం ఫిగర్స్‌లో మార్పు లేకుండా, ప్రొసీజర్‌లో మార్పు లేకుండా, థిక్‌నెస్‌లో మార్పు లేకుండా డిటేల్డ్ ఎస్టిమేట్స్ అక్కడ పెట్టి రూ.330 కోట్లకు మీరు పెంచుకోగలిగారంటే, మీరు దానిని ఎట్లా సమర్థించుకుంటారో చెప్పవలసిన అవసరం ఉందని మీకు తెలియచేసుకుంటున్నాను. రెండు ఎస్టిమేట్స్ మా దగ్గర ఉన్నాయి. మీరు ఈనాడు ఎస్టిమేట్లన్నింటిని తారుమారు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ చెత్త కాగితాలని మాట్లాడుతున్నారు. మీరు ఇన్ని రోజులు తీసుకుని ఎస్టిమేట్లు మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. మీరు ఎన్ని రోజులు తీసుకున్నా మీరు ఏ మాత్రం తప్పించుకోలేరు. ప్రూవ్ చేసే డాక్యుమెంట్స్ మా దగ్గర ఉన్నాయి. దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదు.

మీకు కనుక ఒక క్లారిటీ ఉంటే, మీరు నాలుగు రకాల స్టేట్మెంట్లు హౌజ్‌లో పెట్టి ఉండేవారు కాదు. మంత్రిగారి written statement గాని, మంత్రిగారి ఓరల్ స్టేట్మెంట్ గాని, ముఖ్యమంత్రిగారి written statement గాని, అదే మాదిరిగా సెక్రటరీ స్టేట్మెంట్ గాని, నాలుగు స్టేట్మెంట్లు నాలుగు రకాలుగా ఉన్నాయి. మీరు ఆ నాలుగును చదివి వినిపించండి. ఈ నాలుగులో ఎన్ని contradictions ఉన్నాయో మేము ప్రూవ్ చేస్తాము. అంటే మీరు కావాలని తప్పించుకోవడం కోసం, మీకు ఒక క్లారిటీ లేదు కాబట్టి తప్పు చేసి, ఆ విధంగా తప్పించుకోవాలనే ప్రయత్నంలో ఈ రకంగా స్టేట్మెంట్లు పెట్టారు. అందుకే చాలా స్పష్టంగా చెపుతున్నాను--ఈ రోజు మీరు తప్పు చేశారు, దానిని మేము డాక్యుమెంటరీ ఎవిడెన్స్ సహా మేము ప్రూవ్ చేస్తున్నాము.

అదే విధంగా మీరు చూస్తే, 1.36 లక్షల ఎకరాలకు రూ.1365 కోట్లు అని మీరు రిప్లయ్ ఇచ్చారు. అది 1.36 లక్షలు కాదు. సి.ఇ. సంతకం పెట్టిన దాంట్లో 2 లక్షల ఎకరాలకు రూ.1365 కోట్లు. సి.ఇ. సంతకం పెట్టింది 11-3-2005. నేను అడుగుతున్నాను మీ సి.ఇ. రెండు లక్షల ఎకరాలకు రూ.1365 కోట్లుకు సంతకం పెడితే, అదే రోజు మీ యొక్క ఇ.ఇ. రెండు లక్షల ఎకరాలకు రూ. 1757 కోట్లు చేశారు. అదే డేట్ 11-3-2005. అదే మంత్రిగారు కూడా చెప్పారు. డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో సహా మా దగ్గర ఉంది. ఆ విషయమే చెప్పాను. ఎప్పుడు జరిగింది ఇదంతా? 15వ తేదీన. 15వ తారీఖున మీరు చూస్తే, ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకారం నాలుగు గంటలకు నెట్‌లో పెట్టాలి కాబట్టి ఐబిఎమ్ వాల్యూ రూ.1344 కోట్లుగా పెట్టారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను ఈ మంత్రిగారిని మీ ద్వారా, అదే విధంగా ఇక్కడ ఉన్న సభ్యులందరూ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. 14వ తారీఖు లాస్ట్ డేట్. 15వ తారీఖున మీరు ఐబిఎమ్ పెట్టాలి. 15వ తారీఖు సాయంత్రం నాలుగు గంటలకు మీ ఎస్.ఇ.ఆధ్వర్యంలో రూ.1344 కోట్లు, రెండు లక్షల ఎకరాలకు పెట్టాడు. ఆయన పెట్టినపుడు, మీ సి.ఇ. దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే, మీ గవర్నమెంట్‌లో ఇన్‌ఫర్మేషన్ ఉంటే, సి.ఇ. కి తెలిసి ఉంటే, ఎందుకు రూ.1757 కోట్లు పెట్టలేదు అని అడుగుతున్నాను. దాని గురించి మనమందరం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అందుకనే 15వ తేదీ సాయంత్రం ఆయన పెడితే, 16న మీరు గమ్మున ఉన్నారు, 17వ తేదీన మీరు గమ్మున ఉన్నారు. ఎప్పుడు అధ్యక్షా? 17వ సాయంత్రం కదలిక వచ్చింది. ఎందుకంటే కంట్రాక్టర్లు రూ.1737 కోట్లకు వేశారు. దానిని రూ.1757 కోట్లకు గాని ఇవ్వకపోతే, కంట్రాక్టు రాదనే భయంతో, 20 పర్సెంట్ ఎక్సెస్ వేస్తే టెండరు క్యాన్సిల్ అవుతుందనే భయంతో వాళ్లు మీ మీద ఒత్తిడి తీసుకుని వస్తే, అప్పటికప్పుడు ఈ ఫిగర్‌ను మీరు మార్చి, తరువాత డిటేల్డ్ ఎస్టిమేట్స్‌కు పోయారు తప్ప మీరు ఎక్కడా చేయలేదని మీకు తెలియచేసుకుంటున్నాను. అందుకని ఇక్కడ మీరు చూస్తే, మీ సి.ఇ. ఇక్కడకు ఫోన్ చేశారు. నేను అడుగుతున్నాను ఈ సందర్భంగా, వారు ఇచ్చిన సమాధానంలోనే ఉంది Somebody brought to the notice of the C.E. on 17th. Who is that somebody ? మంత్రిగారు తీసుకుని వచ్చారా? సి.ఎం. పేషీ తీసుకుని వచ్చిందా? ఎవరు తీసుకుని వచ్చారు? కంట్రాక్టర్లు తీసుకుని వచ్చారా? ఎవరికి దీని మీద ఇంటరెస్టు ఉంది? ఒక విషయం ఆలోచిస్తే, ఏదయితే ఈ -ప్రొక్యూర్‌మెంట్ చూస్తే ఒక్క కంట్రాక్టరు క్లోజ్‌గా ఫాలో కావాలి, ఇంజనీర్లు ఫాలో కావాలి, ఇంజనీర్లు ఫాలో అయితే వాళ్లు యాక్ట్ చేయాలి. ముందుగానే ఈ ఫిగర్ తెలిసి ఉంటే, ముందుగానే ఆ ఫిగర్ పెట్టి ఉండాలి. అది చేయకుండా, Somebody brought to the notice of the C.E. Somebody అంటే ఆ కంట్రాక్టర్లు చెప్పిన తరువాతనే మీరు యాక్ట్ చేశారు. లేకపోతే సి.ఎం. పేషీ గాని, మినిస్టర్‌గారు గాని చెప్పి ఉండాలి. అదే మాదిరిగా ఇక్కడ పెట్టింది మీరు చూస్తే, Telephonic instructions from C.E., GLIS, Hanamkonda dated 17-3-05 at 4.30 p.m.

ఈ లెటర్ కూడా మీరు వినాలి. తప్పించుకోలేరు. ఎందుకంటే ఇది manuscript తో ఉంది. ఇందులో సంతకం పెట్టి ఉంది. Manuscript తో ఉంది కాబట్టి మీరు తప్పించుకోవాలన్నా తప్పించుకోలేరు. With reference cited, I have to inform you that notification regarding IBM value for the above work may be cancelled as per the instructions of C.E., GLIS, Hanamkonda as follows.

నేను అడుగుతున్నాను అధ్యక్షా, ఒకవేళ సి.ఇ. ఈ ఫిగర్ తప్పు అని అనుకుంటే, ఆయన దగ్గర రైట్ ఫిగర్ ఉంటే, అతను ఏమి చెప్పాలి? 11వ తేదీన ఇ.ఇ.కి పంపించామన్నారు. ఆ లెటర్ ఉంది. 12వ తేదీన ఎస్.ఇ.కి పంపించామన్నారు మీ స్టేట్‌మెంట్‌లో . 13వ తారీఖున గవర్నమెంట్ దగ్గర సమాచారం ఉందని మీరు కూడా చెప్పారు. అంటే 13వ తారీఖున సమాచారం ఉంటే, 15వ తేదీన పెడితే, ఆ రోజు మాట్లాడరు. 16వ తేదీన మాట్లాడరు. 17వ తేదీన ఫోన్ చేసి చెపుతారు "IBM value is incorrect. Value is uploaded shortly." అని. అంటే మీకెవరికి ఇన్‌ఫర్మేషన్ తెలియదు. ఏ ఫిగర్ చెప్పాలో తెలియదు. మీరు ఒక ఫిగర్ తయారుచేసి, ఆ ఫిగర్‌ను పంపించడం కోసం సమయం తీసుకున్నారు తప్ప ఇంకొకటి కాదు. ఈయన ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాడు As per the above reference for displaying as tender notice, a letter may be addressed to C-1 India Limited, Hyderabad. This is for kind information. 17వ తారీఖున వస్తే, 18-3-2005వ తేదీన లెటర్ పంపిస్తాడు. ఇక్కడ ఉన్న మెంబర్స్ అందరూ ఆలోచించుకోవాలి. నేను ఒక్కటే కోరుతున్నాను. 15వ తేదీన అప్ డేట్ చేయవలసి వస్తే, 17వ తేదీ వరకు ఎవరూ మాట్లాడలేదు. 17వ తారీఖున సి.ఇ. ఫోన్ చేసి చెప్పాడు. సి.ఇ. ఫోన్ చేస్తూ, ఈ ఫిగర్ ఇన్‌కరెక్టు, దీనిని అప్ డేట్ చేయాలి కాబట్టి, దానిని చేయండని చెప్పి ఆయన పంపించాడు. 18వ తారీఖున అప్‌లోడ్ చేయడం జరిగింది.

మ.12.40

దీనిలో కూడా టైపు చేశారు. 17 కొట్టి 18 వేశారు. దానికి కూడా రీజన్ చెబుతాను. 18వ తేది ఎస్ఇ ఒక లెటర్ పంపిస్తే, C-1 India Limited, Hyderabad stating that IBM value is incorrect. Corrected value will be uploaded shortly soonafter the receipt of the same from the Consultant. అదే మీరు రిఫర్ చేశారు ఆన్సర్‌లో. ఈయన ఒక పని చేశాడు. Copy submitted to the C.E., GLIS, Hanamkonda for information. Copy to the Executive Engineer, Division, No.3, LMD with a request to approach the Consultant and get the corrected IBM value for immediately uploading the same in the website. అంటే ఇది ఎప్పుడు జరిగింది? 17 సాయంత్రం నాలుగున్నర గంటలకు ఫోను చేసి చెప్పారు. 18వ తేది లెటర్ పంపించారు. ఒక లెటర్ రాసుకుపోయి, ఎస్ఇ ని సంతకం పెట్టమన్నారు. ఆయన సంతకం పెట్టడానికి రెఫ్యూజ్ చేశాడు. అందుకని 17న కరెక్టు చేసి 18న సంతకం పెట్టించారు. 18న కన్సల్టెంట్‌ని కన్‌సల్ట్ చేసి, ఫిగర్ ఇవ్వమని ఎస్ఇ కి లెటర్ రాశారు. సేమ్ డే 18-2-05. IBM Value is now corrected as 1725.50. అంటే 17వ తేదీ నాలుగున్నర గంటలకు లెటర్ వచ్చిందని చెప్పడం, 18 న లెటర్ ఎస్ఇ కి పంపించడం, 18న C-1 ఇండియా ప్రొక్యూర్‌మెంటుకు లెటర్ పంపించడం, అదే రోజున మళ్లీ కరెక్టు చేసి, మళ్లీ సంతకం పెట్టి లెటర్ ఇచ్చారు.

రిప్లయి చూస్తే, ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ అందరూ చాలా తెలివిగా ఆ రోజే కలిశారు. Advisor to Govt., C.E. to Govt., Executive Engineer to concerned LMD calling for information. ఎవరికి చెబుతారు? 17వ తేది సాయంత్రం ఇక్కడ నుంచి ఫోను చేశారు. 18న లెటర్ ఇస్తారు. 19న ఫిగర్ చెప్పమంటారు. మీ వద్ద ఫిగర్ ఉంటే కన్సల్టెంట్ అవసరం ఏమి వచ్చింది? మినిస్టరు గారు సమాధానం చెప్పారు. ఎస్ఇ ఈ మాదిరిగా చేశారు. కన్‌సల్ట్ చేశారు. కన్‌సల్టెంట్ కరెక్టు ఫిగర్ పెట్టేరన్నారు. మీ వద్ద ఫిగర్ ఉంటే, వాస్తవం ఉంటే కన్‌సల్టెంట్ వద్దకు ఎందుకు పోయారు? ఆ రోజు సిఇ వద్ద గాని, గవర్నమెంటులో కింది నుంచి ఎస్ఇ, ఇఇ వీరి వద్ద ఫిగర్ ఉంటే కన్‌సల్టెంట్ పేరు చెప్పి, కనీసం కన్‌సల్టెంట్‌కు టైము ఇచ్చారా? టైము ఇవ్వకుండా సేమ్‌డే మళ్లీ ఫిగర్ పెట్టారంటే మొత్తం ఫ్యాబ్రికేటెడ్ కాకపోతే, తప్పుడు సమాచారం కాకపోతే మరి ఇంకేదో ఆలోచించవలసిన అవసరం ఉంది.

11-3-05న ఇఇ కి, 12-3-05న ఎస్ఇ పంపించారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. వార్‌ఫుటింగ్ మీద 11న ఇఇ మంచిర్యాల నుంచి, 12న ఎస్ఇ మంచిర్యాల నుంచి పంపిస్తారు. 13న హనుమకొండలో సిఇ కి వస్తుంది. 13న గవర్నమెంటుకు వచ్చింది. ఏ విధంగా సాధ్యం అధ్యక్షా? ఈ విషయంలో ఎస్ఇ ఒక మాట చెప్పారు. మార్చి 12వ తేదీన ఎల్లంపల్లి వన్, స్టేజ్ 2 రూ.1757.17 కోట్లు అంచనా వ్యయంతో సిఇ ప్రతిపాదనలు పంపించాడనడం అసత్యం అని, మార్చి 18న తనతో బలవంతంగా 12వ తేదీ సంతకాలు చేయించారని విశ్వేశ్వరరావు తెలిపారు. మార్చి 12వ తేదీన తన వద్ద రూ.1757.17 కోట్లతో ప్రతిపాదనలు ఉండి ఉంటే, మార్చి 17న ఇంటర్నెట్‌లో అంచనావ్యయం రూ.1340 .50 కోట్లు అని ఎలా పేర్కొంటారని ప్రశ్నించారు. సిఇ తో సంతకం చేయించడమే చాలా పొరబాటన్నాడు. ఎల్లంపల్లి టెండర్ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం శాసన సభకు సమర్పించిన ప్రకటన పై విశ్వేశ్వరరావు ఆన్‌లైన్‌తో మాట్లాడేరు. అదే పనికి అంచనా వ్యయం రూ.1366 కోట్లు ప్రతిపాదనలను తాను సంతకం చేశానని, అయితే వాటిని సిఇ మాయం చేసి ఉండవచ్చని, లేదా కాల్చివేసి ఉండవచ్చని ఆ రోజు చెప్పారు. నేను అడుగుతున్నాను, ఇది వాస్తవం కాదా అని. 18వ తేదీన ..

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

మనస్సాక్షి ఉంది. అందుకని నేను డాక్యుమెంటరీ ఎవిడెన్సు పెట్టాను. నేను ఏదో క్రానలాజికల్‌గా కాకుండా మాట్లాడితే చెప్పవచ్చు, కాని మీ ప్రభుత్వం వద్ద ఎవిడెన్సు ఉంటే, 16 రోజులు కూర్చోవలసిన అవసరం లేదు. ఇప్పటికే ఎవిడెన్సు వచ్చి ఉండాలి. మీకు పరువు ఉండాలంటే ప్రభుత్వం ఫైల్సుతో ముందుకు రావాలి. ఇంకొకటి కాదు. ఈ రోజు ఇన్ని చేశాక 18వ తేదీ వరకూ వీళ్ల వద్ద సమాచారం లేదు. అప్పటి వరకూ రూ.1757.18 లేదు. అక్కడ నుంచి ఫిగర్సు కరెక్టు చేశారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా.

డా. ఎన్. జనార్దన రెడ్డి : పాయింటాఫ్ ఆర్డరు ఏమిటి సార్?

CHAIRMAN : Under what Rule ?

SRI N. KIRAN KUMAR REDDY : I would like to quote Rule 283 of the Rules and Procedures.

<u>IRRELEVANCE AND REPETITIONS:</u>

The Speaker after having called the attention of the House to the conduct of the Member who persist in irrelevance or in tedious repetitions either on his own argument or the argument used by other Members in Debate may direct him to discontinue his speech.

సార్, దేవేందర్ గౌడ్ గారు ఏం మాట్లాడేరు? వారిద్దరిలోనే కాంపిటీషను ఉంటే బయట చూసుకోమనండి. కొత్త పాయింటు కూడా ఏమీ చెప్పలేదు. He has spoken for more than an hour. నిన్న కొంత మాట్లాడేరు. కొత్త పాయింటు ఏమైనా ఉంటే మాట్లాడమనండి. There are other Members also who want to speak.

డా. ఎన్. జనార్దన రెడ్డి : ఏం పాయింటాఫ్ ఆర్డర్ సార్? మీరు రూలింగు ఇవ్వండి. ఏం మాట్లాడతారు? మీ అవినీతి దాగదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మా మిత్రుడికి తెలియదా? మా వద్దకు వచ్చేటప్పుడు రూల్సు చెప్పడం కాదు. వాళ్ల మెంబర్సు కూడా మాట్లాడేరు. కొంతమంది వారికి అసోసియేటెడ్ మెంబర్సుగా ఉన్న వాళ్లు, పార్టీ లీడర్సుగా ఉన్నవాళ్లు కూడా మాట్లాడేరు. అందరూ మాట్లాడింది రిపిటీషను కాదా? వాళ్ల చేత మాట్లాడించింది కొన్ని అంశాల మీద. మా వద్ద ఉన్న సమాచారాన్ని డాక్యుమెంట్సు బేస్ చేసుకుని మాట్లాడుతున్నాము. వాళ్లకు సమాధాం చెప్పడానికి ఏమీ లేక రిపిటీషను పేరుతో అడ్డు చెబుతున్నారు. దాని మీద చర్చ ముందుకు సాగాలని గాని, డాక్యుమెంట్సు పెట్టే ధైర్యం గాని వాళ్లకు లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను. దీనికి అగ్రిమెంటు అయింది. 3-4-05లో అగ్రిమెంటు చేసుకుంటే, దీనికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇచ్చింది 16-8-05న. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షనులో నేను సిఇ లెటర్ గురించి చెప్పాను. From the C.E., GLIS, Hyderabad, Lr.No.C.E./GLIS, Camp II, Dated 11-1-2005. 1-1-05లో ఏ లెటర్ అయితే గవర్నమెంటుకి పంపించారో రూ.935 కోట్లతో రూ.1 లక్షా 34 డీటెయిల్డు ఎస్టిమేషను పంపించారు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షనుకి. అది రిఫరెన్సు పెట్టారు. అంటే ఫిగర్ లేదని మాట్లాడతారు. వీళ్లు రిఫరెన్సులో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇస్తున్నపుడు చాలా స్పష్టంగా ఫిగర్ ఉంది. అదే మాదిరిగా 31-3-05లో యాక్సెప్టెన్స్ లెటర్ ఇచ్చారు. రెండవది, 29-3-05, ఇది క్లియర్‌గా ఉంది అధ్యక్షా. ఈ డేట్‌లో స్టాంపు పేపర్ కొన్నారు. అంటే మీకు రాకమునుపే ముందే తెలుసుకున్నారా?

మ . 12 . 50

అదేవిధంగా బ్యాంకు గ్యారంటి కూడా హైదరాబాదులో ఐబిపిసిఎల్ 29వ తేదీన తీసుకున్నారు . ఆ కంట్రాక్టరు చూస్తే అన్నీ 31 న తీసుకున్నారు . నేను అడుగుతున్నాను . ఆ వర్క్ మీకు రాకపోతే, తెలియకపోతే ముందే బ్యాంకు గ్యారంటీ ఎందుకు తీసుకున్నారు . దీనికి సమాధానం చెబుతారా ? లీస్టు టెండరు మీకు తెలిసి యాక్సెప్టెన్స్ లెటరు ఇవ్వకముందే లోయస్ట్ టెండరు అని మీకు తెలిసి మీరు కంట్రాక్టర్లు చెప్పినట్లు చేస్తున్నారు కాబట్టే కంట్రాక్టర్లు ఏది చెబితే అదే చేయడానికి సిద్ధం అయ్యారు . ఈ ప్రభుత్వం కంట్రాక్టరు చెప్పినట్లు చేస్తున్నారు తప్ప ప్రజల కోసం కాదని స్పష్టంగా అర్థం అవుతున్నది . 4 . 4 . 2005 న సిఇ ఒక లెటరు రాశారు . అందులో చూస్తే Therefore, theS.E, Sripadsagar Project is directed to explain the reasons for his unequivocal, intentional and hasty action in concluding the agreement with the contractor on 3.4.2005, that too, on Sunday. The explanation shall reach this Office by 7.4.2005. సిఇ ఒక రిప్లయి రాస్తే దానికి ఎస్ . ఇ . రిప్లయి ఇస్తూ, With reference to the Memo cited above I have to submit that I have received telephonic message from the CE, Galeru Lift Irrigation Scheme, Hanamkonda on cellphone on 31.3.2005 at about 7.30PM,అంటే 7 . 30 గంటలకు టెలిఫోన్ వచ్చింది కాబట్టి ఈ యాక్సెప్టెన్స్ లెటరు ఇచ్చాను అన్నారు . బ్యాంకు గ్యారంటీ ఉదయం తీసుకున్నారు . వాళ్లకు యాక్సెప్టెన్స్ లెటరు రాకముందే బ్యాంకు గ్యారంటీ తీసుకున్నారు . అంతకుముందు ఎంఎల్‌ఏ కాసుపెంట లింగయ్యగారు 28 . 3 . 2005 న ముఖ్యమంత్రికి, మంత్రికి ఒక లెటరు రాశారు . నేను అడుగుతున్నాను ఈ టెండరు యాక్సెప్టెన్స్ చూస్తే 31న ఇచ్చారు . అని అందులో ఆ శాసనసభ్యుడు స్పష్టంగా ఇందులో రు . 400 కోట్ల అవినీతి జరిగింది, ఏమి యాక్షన్ తీసుకుంటారో వెరిఫై చేయాలని అంటే ముఖ్యమంత్రి పట్టించుకోరు, మంత్రి పట్టించుకోరు . ఈ లెటరు a detailed enquiry needs to take up against the Officers concerned who have increased the IBM value of the Project from Rs.1344.50 crores to Rs.1725.50 crores without the knowledge of the Government. Therefore, I request the Hon'ble Chief Minister, Government of Andhra Pradesh to kindly enquire the above matter and to take stringent action against the Officers who are responsible to the above lapses/ Copy to the Hon'ble Minister for Major

and Medium Irrigation, Government of Andhra Pradesh, Hyderabad for necessary action అని ఆయన లెటరు రాసి మంత్రిగాంకి కాపీ మార్క్ చేశారు. నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రికి, మంత్రికి సంబంధం లేకపోతే ఈ లెటరు వచ్చిన తరువాత ఒక బాధ్యత కలిగిన ఎం. ఎల్. ఏ లెటరు రాస్తే ఎందుకు యాక్షన్ తీసుకోలేదు ? 28వ తేది అది ఐపోయిన తరువాత కాదు. టెండరు యాక్సెప్ట్ చేయకముందే లెటరు పంపారు. హైపవర్ కమిటీకంటే ముందే పంపారు. అందులో ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ సెక్రటరీ సభ్యులుగా ఉండాలి. ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం పని చేయాల్సిన విధానమా ఇది ? లెటరు వస్తే వెరిఫై ఎందుకు చేయలేదు ? ఇంకొక వైపు చూస్తే 48 గంటల కథ, 31, జూలై, 2004 న ఈనాడులో ఒక లెటరు వచ్చింది. ఇందులో మాయాజాలం అని రాస్తే, డాక్యుమెంట్లు ..........

( అంతరాయం )

ఏమి మాట్లాడుతున్నారు ? మీరు చేస్తే రైటా ? మనస్సాక్షితో ఆలోచించండి. ఏదోకొంతమందికి డబ్బులు వస్తున్నాయని మీరు కూడా సంతోషపడితే మంచిది కాదు. ఈ లెటరుపై ముఖ్యమంత్రిగారు స్పందించారు. దింట్లో చాలా డీటెయిల్స్ ఇచ్చారు. రు. 1366 కోట్లు కావాలి ఇది రు. 1755 కోట్లు అయింది. ఇందులో టెండర్లు గోల్‌మాల్ అయింది. దీనిపై యాక్షన్ తీసుకోవాలి. ఈ ఇస్యూలో రు. 380 కోట్లు అధికంగా వేశారు బహుశా పొరబాటు జరిగిందని, కంట్రాక్టరుకు అనుకూలంగా జరిగిన నష్టం పై వత్తిడి తెచ్చారని లెటరు వచ్చిన తరువాత బాధ్యత కలిగిన ప్రభుత్వం ఏ విధంగా యాక్ట్ చేయాలి ? దీనిపై ముఖ్యమంత్రిగారు ఒక రెఫరెన్స్ ఇచ్చారు. అందులో ..........

ఛైర్మన్ : చంద్రబాబు నాయుడుగారూ, మీరు ప్రారంభించి 35 నిముషాలు అయింది.

డా ఎన్. జనార్థన రెడ్డి : ఇంత పెద్దఎత్తున గోల్‌మాల్ నడుస్తుంటే ఏమిటి సార్ ఇ ది ?

ఛైర్మన్ : జనార్థన రెడ్డిగారూ, కూర్చోండి. 35 నిముషాలు అయింది అని చెబుతున్నాను. మీరు ఎందుకు ఆవేశపడతారు ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నేను డీవియేట్ కావడంలేదు. ఇది సభకు, ప్రజలకు తెలియజేయాలి. వేరే సబ్జక్టు మాట్లాడడం లేదు. మీరు ఇష్టం లేదు కూర్చోమంటే కూర్చుంటాను, నాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, గవర్నమెంట్ ఇచ్చిన సమాధానంలో నోట్ ఇచ్చారు. ఇందులో చూస్తే The C.E submitted the estimate for two lakh acres for Rs.1757.18 crores to the Government for approval. The Government was considering the proposal and during the process of examination some adverse coments are published in Telugu daily. The C.M Office called for CE report on these coments. ఇది క్లియర్‌గా ఫాలో కావాలిThe C.M Office called for CE report on these coments. The letter issued by C.M.O. is appended as Exhibit-V. అని చాలా స్పష్టంగా ఇచ్చారు. ఎగ్జిబిట్ ఫైల్ ఏమి ఇచ్చారు ? ఇందులో ఒక రొటీన్ నోట్‌ను 10. 8. 2000 న సిఎం ఆఫీసు నుండి ప్రిన్సిపల్ సెక్రటరీ కి రాశారు. అది ప్రిన్సిపల్ సెక్రటరీకి వెళ్లింది. ఆ నోట్ ఎగ్జిబిట్ చేశారు. అందులో చాలా క్లియర్‌గా, ఎంతో క్యాజుయల్‌గా బీట్ చేశారని అర్థం ఏవుతున్నది. కొత్త సి. నెం. 2220 ఉంట దానిని కొట్టివేసి సి నెం. 6363 అని ఇచ్చారు. 11వ తేది న ప్రారంభం అయింది. సిఇకి పంపి ఇన్ఫర్మేషన్ తెప్పించాలని వారు రాస్తే 10వ తేదీ నుండి ఫైల్ స్టార్టయింది. అంతా ఒక రోజునే పూర్తిచేశారు. ఈ ఫైల్ చూస్తే కూడా 11 వ పేజీ తీసివేశారు, తరువాత 13 పేజీ ఉంది, 12 పేజీ ఏమయిందో తెలియదు, క్రింద చూస్తే రెండవ పేజికి టర్నోవర్ అని రాసి వుంది కాని రెండవ పేజ్ ఏమయిందో తెలియదు. సెక్రటేరియట్ రూల్స్‌ప్రకారం సిఇ ఫైల్‌పై సంతకం పెట్టరు. హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ రిఫరెన్స్‌కు వస్తే కరస్పాండెన్స్‌కు పంపుతారు. దానిని బేస్ చేసుకుని సెక్రటేరియట్‌లో

ఫైలు తయారవుతుంది . 10 . 8 న స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంతకం పెడితే 15 న ప్రిన్సిపల్ సెక్రటరీకి వెళ్లింది . ఇక్కడ వారి ఆఫీసు స్టాంప్ ఉంది . ముగ్గురూ సంతకం 11వ తేదీన పెడతారు . సి ఇ, జివిల్ ఐ, ఎడ్వయిజర్ తెలంగాణా, ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ ముగ్గురు సంతకం పెట్టారు . ఈ గవర్నమెంట్, సిఎం ఆఫీసులో కూర్చుని ముగ్గురితో సంతకాలు పెట్టించారా, ప్రిన్సిపల్ సెక్రటరీ చేశారా ? ఎవరు రన్ చేస్తున్నారు ? ఒక ఎంక్వయిరీకి పంపడానికి కూడా ఒక పద్ధతి ప్రకారం చేయకుండా ఒక రోజులో మూడు సంతకాలు పెట్టించారు అంటే ఎంత దారుణంగా చేశారో అర్థం అవుతుంది . దీనికి సమాధానం ఏమి చెబుతారో మంత్రిగారు ఆలోచించాలి . 10వ తేదీ ప్రిన్సిపల్ సెక్రటరీగారు వచ్చిన తరువాత సిఎం ఈ లెటరు పంపుతారు . 11 మళ్లీ రిప్లయి వస్తుంది . మీరు చూస్తే 31 . 7 . 2005న ఒక లెటరు రాశారు .

మ.1.00

సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్రాశారు. Tender Notice No.4/2004-2005 dated 19.1.2005 covering an ayacut of two lakh acres duly considering the needs of drinking water to the en route villages. Based on tenders already called for and work was under execution of Devadula Project earlier an estimate for Rs. 1344.50 crores prepared and submitted to the C.E, GLIS, Chintagattu Camp, Hanmakonda to approve and communicate the administrative approval from the Government and technical sanction from the C.E., GLIS. But, the same was pending till now. The issue was at C.E's Office only. టెండర్ ఇచ్చింది 3.4.2005న ఇస్తే, 31.7.05న ఈ పేపర్లో వచ్చిన తరువాత స్పష్టంగా వ్రాశారు. The IBM value updated in internet based on the estimate submitted by the Officer Rs. 1344.50 crores to C.E., GLIS. Buit the instructions have been received from the CE stating that the IBM value was not correct and corrected IBM value will be updated. ఇక్కడ వీరు చెప్పిన దానిలో చాలా స్పష్టంగా వ్రాశారు. The IBM value of Rs. 1725.50 crores as suggested was adopted in the internet and the tenders have been processed accordingly. The same was informed to everybody. The Principal Secretary, Adviser, ENC and CE everybody. నేను అడిగేదేమంటే, దీనినిబట్టి చూస్తే, చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారి పేషీ ఏ విధంగా చేశారో, సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీకి, సమాచారం వచ్చినా, సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆయన నోటీస్‌కి తీసుకువచ్చినా మామూలుగా ఎవరైనా సొమోటో పంపించినా, యునానిమస్‌గా లెటర్ పంపించినా మనం చర్య తీసుకుంటాము. అటువంటిది బాధ్యత కలిగిన ఒక ఎస్.ఇ., లెటర్ వ్రాస్తే పేపర్లో వచ్చిన ఆర్టికల్‌ని బేస్ చేసుకొని లెటర్ వ్రాస్తే ఒక్కరి మీద కూడా చర్య తీసుకోలేదు. ఆగష్టు 10న వారు లెటర్ వ్రాశారు. ఎస్.ఇ., 31.7.2005లోగా పంపించారు. ఈ లెటర్‌ని తీసుకోకుండా ఏ విధంగా నిర్ణయం తీసుకున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఏవైతే తేదీలు ఉన్నాయో ఇవి క్రానలాజికల్‌గా చూస్తే బ్యాక్‌డేట్ వేసినట్లు తెలుస్తుంది. రికార్డ్స్‌ని ట్యాంపర్ చేశారు. రికార్డ్స్ సృష్టిస్తున్నారు. ఆ విధంగా ఎప్పటికప్పుడు చేస్తున్నారు. ఫాల్స్ డాక్యుమెంట్ క్రియేట్ చేయడం కోసం ప్రభుత్వం ముందుకు పోతోంది. వీరు ఇచ్చిన నోట్‌లో ఒక మాట చెప్పారు. ఎవరైతే ఎస్.ఇ., తప్పు చేశారని చెప్పారో, ఎరాటిక్‌అని చెప్పారు. అతను పిచ్చివాడని సృష్టించారు. అయితే ఎప్పుడయినా యాక్షన్ తీసుకున్నారా? ఎందుకు చర్య తీసుకోలేదు. ఆయనకు ఒక మెమో ఇవ్వలేదు. నోటీసూ ఇవ్వలేదు. అతని మీద ఎప్పుడూ యాక్షన్ తీసుకోకుండా ఈ రోజు మాట్లాడుతున్నారు. ఇంకొక మాట వీరంతా అతని మీద చర్యలు ఇనీషియేట్ చేశామన్నారు. అది ఎప్పుడు? ఈనాడు సి.యం., ఆఫీస్‌లో చూస్తే, వీరు ఇచ్చిన ఎగ్జిహిబిట్ ప్రకారంగా 26 సెప్టెంబరు, 2005న వేరే మీటింగ్‌కి రెవ్యూకి వెళ్లారు. యల్లంపల్లి మీద కాదు. వేరే ప్రాజెక్ట్ రెవ్యూలో ఆ రెవ్యూలో కొన్ని పాయింట్స్ వస్తే, దాని మీద ఎంక్వయిరీ చేశారు. దానిలో కూడా చాలా స్పష్టంగా మాట్లాడారు. The representative of M/s. Subash Projects Ltd., complained to the Hon'ble Chief Minister that they have not received a copy of the agreement bond pertaining to Stage I, Phase II work so far. The Director, GB was instructed to enquire and submit report. ఇది యల్లంపల్లికి సంబంధించింది కాదు. ప్రాజక్ట్‌కి సంబంధించిన విషయం. ఆ లెటర్‌ని 25.10.05న ఎవరైతే రాజశేఖర గారున్నారో వారు ఎంక్వయిరీ చేశారు. వారు కూడా క్లియర్‌గా ఎక్కడా ఈ వర్క్‌కి సంబంధించి ఆయన వర్క్ చేయలేదన్నారు. రెకమెండేషన్ ఇచ్చారు. అది చూస్తే, వీరు ఇంప్లిమెంట్ చేసింది 26న లెటర్ వస్తే ముఖ్యమంత్రి ఆఫీస్‌లో 22.10.05న ఇంప్లిమెంట్ చేశారు. ఎంత క్యాజువల్‌గా చేశారంటే, నేను ఇచ్చిన లెటర్ కాదు.

వారు ఇచ్చిన కరస్పాండెన్స్ చూస్తే, 22.10.05న ముఖ్యమంత్రిగారి పేషీలో యాక్షన్‌ని ఇనీషియేట్ చేశారు. అదే లెటర్ ఆయనకి ఎప్పుడు వచ్చిందంటే, 25.10.05న వచ్చింది.

ఛైర్మన్ః మీరు ప్రారంభించి 45 నిమిషాలు అయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః 25.10.2005లో సంబంధిత సెక్రటరి, డైరెక్టర్, గోదావరి ఎవరున్నారో వారు 25న పంపిస్తే 22న యాక్ట్ చేశారు. ఎక్కడా డేట్ కొలాబరేట్ కావడం లేదు. ఆ విధంగా వీరు ఒక పద్ధతి ప్రకారంగా ఆక్ట్ చేశారుతప్ప మరొకటి కాదని చాలా స్పష్టంగా అర్థమవుతుంది. వీరు చెప్పిన లెక్క ప్రకారంగా చూస్తే రెండు పైప్‌లైన్స్ ఎస్టిమెట్ వచ్చి రెండు లక్షల ఎకరాలకు రు.992 కోట్లు ఇచ్చారు. సింగిల్ పైప్‌లైన్ వేస్తే ఆటోమ్యాటిక్‌గా అర్థ లెక్క కడితే రు.500 కోట్లు అవుతుంది. కాస్ట్ ఆఫ్ పంప్స్, మోటార్స్, సింగిల్ పైప్‌లైన్స్ రు.150 కోట్లు అవుతుంది. రెండయితే రు.300 కోట్లు అవుతుంది. ట్యాంక్స్ రు.1.36 లక్షలవుతుంది. మొత్తం 2 లక్షలకు రు.86 కోట్లు అనుకున్నా లిబరల్‌గా రు.50 కోట్లు పెట్టినా, రు.50 కోట్లు అవుతుంది. ఈ మూడు తీసుకుంటే రు.700 కోట్లు అవుతుంది. రు. 1688 కోట్లకి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. అందులో తీసివేస్తే, రు.1000 కోట్లు అవుతుంది. ఒక్క విషయం ఆలోచించేదేమంటే, వారు ఇచ్చిన ప్రకారంగా 1.36 లక్షల ఎకరాలకు రు.935 కోట్ల ఎస్టిమేట్ అవుతుంది. లైన్ ఎస్టిమేట్ అంటున్నారు. అది తీసుకున్నా రు.1,366 కోట్లు అయింది.

(శ్రీ పొన్నాల లక్ష్మయ్య తనకు అవకాశం ఇవ్వాలనీ వారు చెబుతోంది తప్పుఅని అనసాగారు )

ఎక్కడయినా డబుల్ అవుతుందా, సింపుల్ క్వశ్చన్ ఆలోచించాలి. ఎక్కడా డబుల్ అయ్యే పరిస్థితి లేదు. దీనినిబట్టే అర్థమవుతుంది. రు.136 కోట్లు పోతే రు.800 కోట్లు లైన్ ఎస్టిమేట్ రు.1,666 కోట్లు అయింది. దీనినిబట్టి చాలా స్పష్టంగా అర్థమవుతోంది. చాలావరకూ ఒక పద్ధతిఅనేది లేకుండా చేశారు. చాలా క్లారిటి ఉంది. వారు సమాధానం చెప్పినప్పుడు రిప్లయి ఇచ్చినప్పుడు ఒకటి ఇచ్చారు. రిప్లయి ఇచ్చింది 18వ తేదీన. ఐబియం వాల్యూ మార్చుమనీ, నెట్‌లో ఎస్.సి పెట్టారని అన్నారు. ఎస్‌సి.,ఇక్కడి నుండి అక్కడ ఫోన్ చేయడం, డి.ఇ.ఇ.కి చెప్పడం, డి.ఇ.ఇ., ఎస్.ఇ.కి చెప్పడం ఎస్.ఇ., పెట్టారని చెప్పారు. 17న ఇంటర్‌నెట్‌లో మార్పులు తెచ్చారు. 17న మార్పులు జరిపిన మాట వారు ఒప్పుకుంటారా? అది వాస్తవం కాదా? సమాధానం చెప్పాలి.

ఛైర్మన్ః 50 నిమిషాలు మాట్లాడారు, పూర్తి చేయండి.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః సభను కంట్రోల్ చేయండి, నేను కంటిన్యూ చేయాలి. లేదా, నన్ను కూర్చోమంటారా?

మ.1.10

(అంతరాయం)

ఛైర్మన్ :- చంద్రబాబునాయుడు గారు దయచేసి పూర్తి చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను మాట్లాడుతుంటే వారు ఆ విధంగా అడ్డు పడుతుంటే ఎట్లా మాట్లాడేది. నాకు కొన్ని డౌట్స్ ఉన్నాయి, వాటిని మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకు రావాలని అనుకొంటున్నాను. 16 రోజుల నుండి ఈ అంశంపై చర్చ జరుగుతోంది. మేము సమాచారాన్ని ఇస్తే, వారు సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఫైల్‌లో వారు ఇనీషియేట్ చేసింది చూస్తే, వారు ఇచ్చిన డాక్యుమెంట్ ఇది. ఎగ్జిబిట్ 6 చూస్తే The phase I of Stage-II of Sripadasagar Project was originally contemplated for 1,36,000 acres for which an estimate was

prepared for Rs.1366 crores. రూ.935 కోట్లకు సంబంధించిన ఎస్టిమేట్స్ మీ దగ్గర లేవా ఆ ఫైల్ నేను ఇచ్చాను. మీరేమి సమాధానం చెపుతారు. వారి పరిస్థితి ఏ విధంగా ఉందంటే, గొడవ చేసి తప్పించుకోవాలని అనుకొంటున్నారు. డాక్యుమెంట్స్ ఉన్నాయి. నేను అడిగిన వాటికి సమాధానం చెప్పాలని అంటున్నాను. ఒరిజినల్గా కాంటెంప్లేట్ చేసింది ఒక లక్షా 36వేలకి రూ. 935 కోట్లు. మైనస్ ఎగ్జిబిట్ చేసింది 136 అంటే రూ.800 కోట్లు. లక్షా 36వేలకు ఒరిజినల్గా కాంట్రిబ్యూట్ చేస్తే, మీరు ఈ రోజు చేసేది రూ. 1366 కోట్లు ...........

(అంతరాయం )

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- ఇది ప్రపంచంలోనే అతి పెద్ద స్కామ్. తప్పు చేసి సిగ్గు లేకుండా ... తప్పు చేశారు.

ఛైర్మన్ :- చంద్రబాబునాయుడు గారు త్వరగా ముగించండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, దయచేసి ట్రెజరీ బెంచెస్ల వారికి చెపుతున్నాను. దయచేసి వారు చెప్పే ప్రతి మాట వినండి. జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. వారు మాట్లాడే సందర్భంలో ఎప్పుడు, ఎక్కడ ఇరగనటువంటి రీతిలో ఇక్కడేదో జరిగిపోయింది అని వారు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. నేను మా వారిని కూర్చోమని చెప్పి కూర్చోపెట్టడానికి చెపుతుంటే, మీరు (తెలుగుదేశం) బదులుగా లేచి అడ్డుకోవడం ఏమి ధర్మం. సభని సజావుగా నడుపుకొందాం. నా మిత్రులను కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు కూర్చొంటారు. మీరు కూడా కొంచెం పద్ధతి నేర్చుకొంటే బాగుంటుంది.

ఛైర్మన్ :- చంద్రబాబునాయుడు గారు 5 నిమిషాల్లో ముగించండి. ఆల్ రెడీ గంట అయిపోయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నేను మ.12.25ని..లకు ప్రారంభించాను. ఇది ముఖ్యమైన సబ్జక్ట్. నాలుగు వందల కోట్ల రూపాయలను 24 గంటల్లో మారిపోయింది. అన్ని ఫోర్జరీ డాక్యుమెంట్స్తో. అందుకనే అన్ని డాక్యుమెంట్స్తో 16 రోజులు డిస్కస్ చేశాము. మెయిన్ అపోజిషన్గా మేము డిస్కషన్ ఇనీషియేట్ చేశాము. మేము చెప్పిన అంశాలపైనా క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇటీవల కాలంలో, అపోజిషన్ పార్టీల వారికి ఈ జి.ఓ.లు అర్థం కానట్లు ఉన్నాయి. 20.3.06 న ఒక మెమో జారీ చేశారు. "Memo No.5217- Reforms/06 Major Irrigation - Prioritized project under E.P.C. system guidelines - Orders issued" అని పెట్టి ఎంత దారుంగా జారీ చేశారంటే, మూడు పాయింట్స్ ఉన్నాయి. అందులో మూడో పాయింట్ చదువుతున్నాను. "Government in the reference second cited have constituted a Committee to evolve suitable guidelines for arranging payment without delay in respect of works under EPC contract system." దీంట్లో గైడ్ లైన్స్ని ఎన్క్లోజర్స్లో పెట్టారు. Administrative approval విషయం ఫైనాన్స్ మినిస్టర్ గారు వినాలి. ఇంత దారుణంగా ఎక్కడైనా చేస్తారా.... వేరే రాష్ట్రంలో చేశారంటే, మీరు చెప్పేది ఒప్పుకొంటాము. ఈ రోజు ఇ.పి.సి సిస్టమ్ అంటే ఇదేదో కొత్తగావచ్చింది కాదు. దీంట్లో ఒక ప్రొసీదరు ఇన్వాల్వు చేయడం కోసం మీరు ఇ.పి.సి.ని ఇన్వాల్వు చేశారు. రొటీన్ టెండరు ప్రాసెస్ ఇది. దీంట్లో మీరు అడ్మినిస్ట్రేటీవ్ అప్రూవల్ పెడతారు. "Increase of EPC agreement-- where tenders are called for without administrative approval, Government will ratify the same, duly according administrative approval for the proposal received." అంటే అడ్మినిస్ట్రేటీవ్ అప్రూవల్ అక్కర లేదు, మీ ఇష్ట ప్రకారం పొమ్మని "in case where the EPC is more than the administrative approval amount, the Government will ratify the same duly according revised administrative approval for the proposal received." అంటే మీ ఉద్దేశ్యం ఎస్టిమేటెడ్ కాస్ట్ వ్యాల్యు కంటే ఎక్కువ ఉన్నా, దానిని మేము దానిని ఇమీడియట్గా ర్యాటిఫై చేస్తాము. క్రింద వారు ఏమి వ్రాసినా ర్యాటిఫై చేస్తామని చెప్పారు. 1725 ఐ.బి.ఎమ్. క్రింద ఎల్లంపల్లికి పెట్టారు. రూ.1685 కోట్లు 16.8.2005న అడ్మినిస్ట్రేటీవ్ సాంక్షన్ వచ్చింది. కొత్తగా చేస్తే 20.3.2000న ఇచ్చారు. దీనిని ర్యాటిఫై చేస్తారు. క్రింది

వారు ఏమిచేస్తే అన్ని ర్యాటిఫై చేయడానికి, ఇవి ఇప్పటివి కావు. పాత వర్క్స్ ర్యాటిఫై చేయడానికి ప్రపంచములో ఎక్కడైనా ఇటువంటి మెమో ఇచ్చి ఉంటారా అని అడుగుతున్నాను. ఈ టెండర్లకి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. అన్ని వాయిలేట్ చేశారు. రూల్స్, ఫైనాన్స్ కోడ్, APW Department Code కానీ, PWD అకౌంట్స్ గానీ, గవర్నమెంట్ ఆర్డర్స్ అన్నింటిని వాయిలేట్ చేసి, సింపుల్‌గా ఒక మెమో ఇచ్చి మొత్తం చేయమన్నారు. టెక్నికల్ సాంక్షన్స్‌లోకూడా మీరు వ్రాసింది "Where tenders were called without technical sanction, the Government will ratify action in calling tenders before according technical sanction for the proposal received." Government will ratify the procedure followed by the competent authority-- అంటే మీరు ఒక ప్రొసీజర్ ఫాలో అవుతారు. అది కూడా ర్యాటిఫై చేస్తామంటే, ఏ ఎస్.సి. ఏది చేసినా, ఏది ఫాలో అయినా ర్యాటిఫై చేశామని చెప్పడం ... రోశయ్య గారు మీరు ఫైనాన్స్ మినిస్టర్ కాబట్టి మీరు ఆలోచించండి. మీరు చదవండి, మీరు తెలిసి చేశారో, తెలియక చేశారో ఇది డిబేట్ జరగాల్సిన అవసరం ఉంది. అగ్రిమెంట్‌లో "Any deviation and any inconsistency from the format prepared by the Department and CE, that are noticed will be examined and action will be initiated" ఇంకొకటి చూస్తే uniform standard format for EPC contract as prepared by the Committee of Engineers headed by E-in-C . అలాగే, "Any inconsistencies in the already concluded agreement may be regularised by the competent authority by concluding necessary supplementary agreement." ఒక అగ్రిమెంట్ అయిన తరువాత కాంపిటెంట్ అథారిటి కూర్చొని సప్లిమెంటరీ అగ్రిమెంట్ వ్రాసుకొంటే మీరు మార్చేస్తామంటే ఇక ఆ అగ్రిమెంట్‌కి వాల్యూ ఏమి ఉంది. ఏమి చేస్తారో ఆలోచించండి. EMD, Bank guaranteeలో...........

ఛైర్మన్ :- మీరు కంప్లీట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు వద్దు, వద్దు అంటే కూర్చొంటాను. ఫ్యాక్ట్స్ ఇవి. మీరు కూర్చోమంటే కూర్చొంటాను. "EMD and Bank Guarantee-- The Government also direct that the agreement concluding authority shall evolve the guarantees and bank guarantee and after accepting the bank guarantee have to communicate the same to PA.O., duly endorsing the acceptance." అంటే మొత్తం అన్ని అయిపోయాయి. బ్యాంకు గ్యారెంటీలు డూప్లికేట్ తప్పులున్నాయి, అదే మాదిరిగా ఇవన్నీ వెరిఫై చేసి కరెక్టు చేయామని ఇప్పుడు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా అధ్యక్షా. ఎంతదారుణం అధ్యక్షా.

మ.1.20

అదే విధంగా as per the rule, EMD is collected at 2.5% of the contract value. However, it is noticed that EMD is being collected at Rs.15 lakhs only. In such cases, the Government direct the shortfall of 2.5% of contract value should be immediately made good. అంటే అధ్యక్షా, ఇది గాని ఉంటే ఆ రోజు ఇ.ఎమ్.డి సరిగా కట్టక పోతే రిజెక్టు కావాలి. అలాంటి దానిని యాక్సెప్ట్ చేసి , దాన్ని ఇక్కడ కరెక్టు చేసి మళ్లీ మామూలుగా పెట్టుకునే పరిస్థితిలో ర్యాటిఫికేషన్ అనే జి.వో., ఒక మెమో ఇష్యూ చేశారు. అంటే ఎంత దారుణం అధ్యక్షా? అదే విధంగా ముఖ్యమంత్రి గారు అయితే రిటెన్షన్ అకౌంట్ 7.5 చేస్తారు. మీరు జిఓ ఇష్యూ చేస్తారు 5 శాతం చేయమని. ఇప్పుడు ఒక మెమో ఇష్యూ చేస్తారు. అదే విధంగా release of retention amount against bank guarantee. వాళ్లు ఆ అమౌంటు రూ. 25 లక్షలో, 50 లక్షలో ఇస్తే దానిని బ్యాంకు గ్యారంటీ తీసుకుని ఆ డబ్బులు రిలీజ్ చేయమని చెప్పారు. అదే విధంగా మెజర్‌మెంట్స్, చెక్ మెజర్‌మెంట్స్ డిపార్ట్‌మెంట్ చేయకుండా , వారు ఏదైతే చేశారో దానికి బిల్ ఇవ్వమనే పరిస్థితికి వచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రిగారు ప్రతి రోజూ మాట్లాడుతున్నారు. ఈ రోజు మీరు చూసినట్లయితే ........

ఛైర్మన్ : కంక్లూడ్ చేయండి.

SRI PONNALA LAKSHMAIAH: It is a reform system. It is in reform process.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : కాంట్రాక్టరుకు దోచిపెట్టే రిఫార్మ్. దోపిడి చేసే విధానం. ప్రపంచంలో ఇలాంటిది ఎక్కడా లేదు. మేము ఛాలెంజ్ చేస్తాం. రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారు. తమాషాలాడుతున్నారు. డిబేట్ చేద్దాం. ప్రజలలోకి పోదాం డిబేట్ చేద్దాం. పోలవరం పోదాం. ఎవరు ఏమి చేశారో అన్నీ నిరూపిస్తాం.

SRI PONNALA LAKSHMAIAH: This is a reform process. As a matter of fact, he has repeated what all he has said the other day. But he has not repeated what I said. That is the problem. మొన్న మాట్లాడినప్పుడు క్రానలాజికల్‌గా మాట్లాడతానని చెప్పారు మన ప్రతిపక్ష నాయకులు. మరి ప్రతిపక్ష నాయకులు ఇందులో అది మరిచిపోయారు. చెప్పిన తర్వాత కూడా మళ్లీ అదే మాట్లాడుతున్నారు. అంటే, తనకు అక్కర వచ్చినవి అన్నీ ఏదో రకంగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు ఇ.పి.సి.తో కొత్తగా మనం ప్రవేశ పెట్టలేదు. అందులో రిఫారమ్స్ ప్రాసెస్ జరుగుతున్నది. రిఫారమ్స్ వచ్చినపుడల్లా వచ్చిన ప్రతి పర్యవసానాన్ని ఇక్కడ చదువుతూ అదేదో కొంపలు మునిగినట్లు ఏదో చేస్తున్నట్లు మాట్లాడుతున్నాడు. రిఫారమ్స్ ప్రాసెస్‌లో వచ్చే సంస్కరణలు చేయవలసిన అవసరం లేదా? ఇవన్నీ డిబేట్ చేయవలసిన అవసరం ఉందా? ఇక్కడ ఇచ్చిన ఒక గంట సమయంలో ఇదేదో తప్పులు జరిగాయని, చిత్రీకరించి, ఈ సభ ద్వారా పత్రికల ద్వారా చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు గానీ సంస్కరణల గురించి మాట్లాడటం లేదు. That is my point, Sir.

డా.నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఈ డిపార్టుమెంటులో ఏదైనా కాంట్రాక్టు పని చేయాలంటే, there are A.P.S.F.Code and C.W.C.Manual. ప్రొసీజర్స్ ఉన్నాయి. బ్యాంకు గ్యారంటీస్ గాని, టెండర్స్ యాక్సెప్టెన్సు గాని ప్రొసీజర్స్ ఉన్నాయి. ఈ రోజు మంత్రి గారు చెబుతున్నారు రిఫారమ్స్ ఏదో ప్రజలకు ఉపయోగపడే విధంగా పబ్లిక్‌ను కాపాడటానికి ఉంటే బాగుండేది. చేసిన పొరబాట్లన్నింటినీ రాటిఫై చేస్తూ, ఈ ప్రభుత్వం ఈ రిఫారమ్సును చేస్తున్నది. ఈ ప్రభుత్వం తప్పుడు పని చేస్తు న్నదని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికి ఎనిమిదిన్నర గంటలు అయితే, మూడు గంటల పైన తెలుగుదేశం పార్టీనే మాట్లాడింది. The Leader of the Opposition has taken more than two hours. మళ్లీ గవర్నమెంటు పైన నింద వేస్తారు, ఇన్ని రోజులు చర్చ జరుపుతున్నారు, 15 రోజులు అయిపోయిందని అంటారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ స్కాం బయటకు తెచ్చింది మేము, డాక్యుమెంట్సు తెచ్చింది మేము. అలాంటప్పుడు విషయాలు చెప్పినపుడు వినే ఓపిక ఉండాలి. సమాచారం మాట్లాడవద్దు అంటే ఎలా? ముఖ్యమంత్రి గారు ఇ.పి.సి. గురించి మాట్లాడేరు. మీరు వినండి. మీరెందుకు బాధ పడతారు? ఒకవేళ ప్రైస్ ఎడ్జస్టుమెంటు బయట ...

(అంతరాయం)

ఒకవేళ టైము అయితే మళ్లీ సోమవారం మాట్లాడవలసి వస్తుంది. ప్రైస్ అడ్జస్టుమెంటు సమాచారం బయట నిద్ర లేచినపుడు బయట ప్రపంచం అందరికీ ఇచ్చే సమాచారం ఏమిటంటే, ఏ మాత్రం ప్రైస్ మారదని. EPC means, as it is adjust అవుతుందని. ప్రైస్ పెరగదని. ఎక్స్‌ప్లనేషన్ క్లాజు లేదని మాట్లాడతారు. ఇక్కడ వీళ్లు ఇచ్చిన మెమోలో క్లాజ్ 13 ఎంత దారుణం అంటే, "Wherever it is said as 'price escalation', it shall be read as 'price adjustment' to take care of increase and decrease of price." ప్రైస్ అడ్జస్టుమెంటు పెట్టారు. నెంబర్ 2. "Price adjustment can only be

allowed for steel, cement and fuel." అధ్యక్షా, ఈ రోజు సిమెంటు ధర ఆకాశాన్ని అంటుతున్నది. మీరు చెప్పిన ప్రకారం స్టీలు, సిమెంటు, ఫ్యూయల్ ధరలు పెంచిన తర్వాత కాంట్రాక్టులో ఏముందో వారికి అర్థం కాదు. Third point is: "Component of per centage of fuel and lubricant will be directed by the Committee to be constituted." ఒక కమిటీ డిసైడ్ చేసి, ఎప్పటికప్పుడు పెంచుతున్నామన్నారు. Fourth point is: "Escalation shall not be allowed where liquidation damages are levied under extension of time granted for reasons attributable to contractor." ఇన్ రీజన్ కూడ గవర్నమెంటు ఫెయ్ల్యూర్ అయిందని చూపించి, ఇంకో క్లాజు పెట్టుకుంటారు. ఈ 3,4 చూసిన తర్వాత నేను అడుగుతున్నాను.

ఇంకొకటి, ఆయకట్టుకు సంబంధించింది. ఇది మరీ విచిత్రమైన క్లాజు. "The specified ayacut as noted in the agreement shall be developed. In case of shortfall the ayacut has to be made good in higher reaches through sprinkle or drip at the cost of agency." అంటే ఏమిటి? పైపులు తీసుకుపోతున్నారు. ఒక కిలోమీటరు చాలా కాస్టు. ఎకరానికి రూ.70, 80 వేలు అవుతున్నది. ఒక లక్ష రూపాయలు ఎకరానికి పెట్టినపుడు రూ.15 లక్షలు స్ప్రింక్లర్ ఇరిగేషను, డ్రిప్ ఇరిగేషను ఇస్తే ఆయకట్టు పైనే డెవలప్ చేసుకోవచ్చు. ఏదైతే ఎస్టిమేట్ చేసిన ఆయకట్టు కాకుండా అక్కడ లోకల్‌గా స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషను పెడితే మీరు డబ్బులు రూ.50 వేలు, 70 వేలు, లక్ష పే చేస్తూ వుంటే ఏ విధంగా సమర్ధనీయం? దానిని ఆలోచించాలి. టైము చాలా ముఖ్యం . దానిని మీరు ఆలోచించాలి.

ఈ రోజు మిమ్మల్ని అడిగేది, ఈ గవర్నమెంటు ఎన్ని వేల కోట్ల రూపాయలు టెండర్సు పెట్టారు? రూ.46 వేల కోట్లు టెండర్సు పిలిచారు. దేవాదుల రెండవ దశ రూ.12 00 కోట్లు ఉంటే అది రూ.1882 కోట్లు అయింది. రూ.682 కోట్లు పెరిగింది. ఎల్లంపల్లి బ్యారేజి రూ.290 కోట్ల నుంచి రూ.408 అయింది. రూ.118 కోట్లు పెరిగింది. వంశధార ఫేజ్ 1, 2 అయితే రూ.124 కోట్ల నుంచి రూ.492 కోట్లు అయింది. రూ.368 కోట్లు పెరిగింది. తాడిపూడి ఎంఐఎస్ రూ.240 కోట్ల నుంచి రూ.302 అయింది. అంటే రూ.62 కోట్లు పెరిగింది. గుండ్లకమ్మ ప్రాజెక్టు రూ. 184 నుంచి రూ.238 కోట్లు అయింది. అంటే రూ.54 పెరిగింది. కల్వకుర్తు ఎల్ఐఎస్ రూ.1500 కోట్ల నుంచి రూ.2,700 కోట్లు అయింది. అంటే రూ.1200 కోట్లు పెరిగింది. అలీసాగర్ ఎల్ఐఎస్ రూ.105 కోట్ల నుంచి రూ.163 కోట్లు అయింది. అంటే రూ.55 కోట్లు పెరిగింది. పోలవరం రూ.7891 కోట్ల నుంచి రూ.16000 కోట్లు అయింది. అంటే రూ.8100 పెరిగింది. నేను ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు 6,7 ప్రాజక్టులు చూస్తే రూ.11537 కోట్లు ఒరిజినల్‌గా చూస్తే రూ.10700 కోట్లు పెరిగాయి. ఆ రూ.10,700 కోట్లు ఇక్కడ కొత్త జీవోలో ఒక క్లాజు పెట్టారు. ఈ రోజు రూ. 46 వేలు కోట్లకు టెండర్సు పిలిచారు. ఇంకా రూ. 20 వేల కోట్లకు టెండర్సు పిలుస్తామంటున్నారు. అంటే రూ. 66 వేల 70 లక్షలకు టెండర్లు పిలుస్తున్నారు. దానికి రెగ్యులేషన్ క్లాజు పెట్టారు. సిమెంటు పెరిగినా, స్టీలు పెరిగినా, ఫ్యూయల్ పెరిగినా టైమోవర్ రన్ బిల్లు అయింది, మీరు డబ్బులు పే చేయాలి. దీనిలో మీరు చూస్తే, Extention of time-- "Government order that the Expert Committee constituted is only competent to grant extension of time up to six months. Beyond six months, the recommendation of the Committee shall be sent to the Government for consideration."

మ.1.30

అంటే మీరు రూల్సు అన్ని పెట్టింది ర్యాటిఫికేషనకు పెడుతున్నారు. 46 వేల కోట్ల రూపాయలు వుంటే 66 వేల కోట్ల రూపాయలకు పిల్చారు, మీకు డబ్బులు వచ్చాయి, కమీషన్‌లు వచ్చాయి, ఏదన్నా కాని ఈ రూల్సు అన్నీ చేసిన తరువాత రాష్ట్రం దివాళ తీయడం ఖాయం, ఇబ్బందుల పాలుకావడం ఖాయం, మామూలుగా ఎవరైనాసరే ఏదైనా వర్క్‌లు వుం టే మేము అప్రిషియేట్ చేస్తాము. ఈ యొక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్సు పూర్తి చేయండి మేము కూడా సహకరిస్తాము. అయితే చేసిన పని చూస్తే ఈ రోజు 10వేల కోట్లరూపాయలు బడ్జెట్‌లో పెట్టి 65 కోట్ల రూపాయలకు మీరు పనులు పిలిస్తే ఎవర్ని మెప్పిస్తారని అడుగుతున్నాను. సమయం అంతా కూడా పెరిగే కొద్ది నెక్సు టైమ్ వాళ్లకి అంతా ఎక్స్‌లేషన్ ఇచ్చి ఎక్కడికి తీసుకుపోతున్నారని

నేను అడుగుతున్నాను. ఈ రోజు కాంట్రాక్టర్ల విషయానికి వస్తే మీరు క్లాస్ వన్ కాంట్రాక్టర్ల అందర్ని షార్టు లిస్టు చేశారు. మీకు కావలసిన 19 మందిని మీరు ఐడింటిఫై చేశారు. ఆ 19 మందికి అన్ని కాంట్రాక్ట్సు ఇచ్చారు. ఎక్కడ కూడా పోటీ లేదు. ఈ 19 మందే పంచుకొనే పరిస్థితికి వచ్చారు. ఒర్జినల్‌గా 9 ఉన్నాయి ఇప్పుడు 19 చేశారు. వాళ్లకే వర్కులు ఇచే పరిస్థితి వచ్చింది. మీరు మొబలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చారు. మొబలైజేషన్ అడ్వాన్సులు అన్ని తీసుకొచ్చి హైద్రాబాదు, బెంగుళూరులో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసే పరిస్థితికి వచ్చారు. కాంట్రాక్టర్లు అంతా సబ్ కాంట్రాక్టర్లను పెట్టుకొన్నారు. ఆ సబ్ కాంట్రాక్టర్లే పనులు చేస్తున్నారు. ఈ కాంట్రాక్టర్లకు 10, 25 శాతం ఇస్తున్నారు. ఒక్క ఎల్లంపల్లిలోనే 400 కోట్ల రూపాయలు మీరు అధికంగా, వాళ్లకి వచ్చే లాభాలు కాకుండా అదనంగా ఇచ్చే పరిస్థితికి వచ్చారు. దీనిని బట్టి చూస్తే ఎంత డబ్బులు దుర్వినియోగం అవుతుందో మీరు అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు కాంట్రాక్టర్లకు విపరీతంగా డబ్బులు వస్తున్నాయి అక్కడ డబ్బులే కాకుండా రియల్ ఎస్టేట్ డబ్బులు వస్తున్నాయి. పబ్లిక్ ఇస్యూకు పోతే వాళ్లకి 5,6 సార్లు పెరిగి అక్కడ డబ్బులు వచ్చే పరిస్థితి వస్తా వున్నది. ఇవి అన్ని కూడా నా దగ్గర డాక్యుమెంట్సు ఎవెడున్సు వున్నదని నేను చెబుతున్నాను. ఈ రోజు మీ మెంబరు చెప్పారు. మొన్న జ్యూబ్లి హిల్సులో టెండర్సులో లక్షా 49 వేల రూపాయలకు ఒక స్క్వేర్ యార్డు కొన్నారు అంటే ఆ డబ్బులు ప్రభుత్వ డబ్బులు తప్ప ఇంకొకటి కాదు చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. నేను ప్రభుత్వాన్ని చాలా స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాను. మీకు మేము సీల్డు కవర్లో ఇస్తున్నాము. నేను అయితే సీల్డు కవర్ ప్రభుత్వానికి ఇవ్వమని కాదు. వాళ్ల ఫైల్సు చూపించమనండి, ఈ సీల్డు కవర్ ఓపెన్ చేయండి . ఫ్లోర్ లీడర్సు అందరం కూర్చొంటాము, అప్పుడు ఇందులో ఏమి వుంది, వాళ్లు ఏమి ఇస్తున్నారు, ఏమి పెట్టారు, ఎన్ని ఫైల్సు, ఎన్ని ఫ్యాబ్రికేట్ చేశారు. పాల్సు ఎన్ని కూడా పెట్టారో అప్పుడు అర్థం అవుతుంది. రెండు ఒకసారి ఓపెన్ చేయాలి తప్ప మీరు ముందుగా ప్రభుత్వానికి పంపించవద్దని మాత్రం మిమ్ములను కోరుతున్నాను. నేను ప్రభుత్వాన్ని ఫైల్సు పెట్టమని అంటున్నాను.

(అంతరాయం)

ఈ రోజు కొంతమంది ఎంఎల్ఏలు గట్టిగా మాట్లాడుతున్నారు. వాస్తవాలు అయితే నేను 2,3 మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి, ఎవరెవరు ఈ టెండర్సుని సపోర్టు చేస్తున్నారు. ఎవరెవరు ఈ టెండర్సులో అక్కడ లోకల్‌గా దౌర్జన్యాలు ఎవరు చేస్తున్నారు. మేజర్ కాంట్రాక్టర్లుగా ఎవరెవరు వున్నారు, సబ్ కాంట్రాక్టర్లు ఎవరెవురు ఉన్నారు. వాళ్ల పేర్లు ఏమిటి? అవి అన్ని ముఖ్యమంత్రిగారికి దయవుంటే ఈ హౌస్‌లో పెట్టమనండి. ఈ హౌస్‌లో ఎంతమంది ఇనేవాల్వు అయ్యారో వాస్తవాలు బయటకు వచ్చినప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలిసి నిర్ణయిస్తారు. అట్లా కాకుండా గట్టిగా ఆర్గ్యుమెంటు చేస్తే లేకపోతే గట్టిగా మాట్లాడితే మీరు చేసిన తప్పులు అవి కప్పిపుచ్చుకుంటాయని అనుకుంటారు మీరు కప్పిపుచ్చుకోలేరు అది వాస్తవం కాదు. నేను ఒకటి అడుగుతున్నాను. బోఫోర్సు 67 కోట్ల రూపాయలు భారతదేశంలో ఇంతవరకు జరిగిన అన్ని స్కామ్‌లు చూసినా ఏ దానికంటే ఇది తక్కువ కాదు. ఇదే కాదు 48 గంటలో 400 కోట్ల రూపాయలు మార్పు చేశారు. ఇంతకు ముందు 700 కోట్ల రూపాయలని లింగయ్యగారు చెప్పారు. ఈ సందర్భంగా మీరు చూస్తే అవినీతి మందం మనం ఇదే హౌస్‌లో మాట్లాడితే అక్కడ పేపర్లో మా వాళ్లు పోయి చూపిస్తే 18 ఎంఎం బదులు 16 ఎంఎం వాళ్లు తయారు చేస్తున్నారని చాలా స్పష్టంగా పేపర్లో వచ్చింది. దీనికి ఏమంటారు మీరు, మీరు మాట్లాడిన మాటాల్లో వాస్తవాలు వుంటే ఫర్వాలేదు కాని ఎందుకంటే మాట్లాడుతున్నారు. కొంతమంది మాట్లాడుతున్నారు సెట్టింపాడులో డబ్బులు అడిగారని అక్కడ కాంట్రాక్టర్ పోలీసు కంప్లైంట్ చేశారు. పోలీసు కంప్లైంటు చేసిన రోజున ఈ హౌస్‌లో మమ్ములను దబాయించి మాట్లాడే పరిస్థితికి వస్తే ముఖ్యమంత్రిగారు కనీసం ఖండించకుండా వారిని ప్రోత్సహించే పరిస్థితికి వస్తే మీరు ప్రజల తరుపునా, కాంట్రాక్టర్ల తరుపునా అవినీతికి పాల్పడుతున్న ఎంఎల్ఏను సమర్థిస్తున్నారో మీరు ఆలోచించవలసిన అవసరం వున్నది. అందుకని గట్టిగా అరుస్తున్నారు, ఎందుకంటే చాలామంది నేను వాళ్ల పేర్లు చెప్పను కాని నాకు అది అవసరం లేదు కాని ఈ రోజు ఈ సభలో తెలియవలిసియున్నది.ప్రజలకు తెలియవలసివున్నది. పైప్‌లైన్ తిక్‌నెస్ కొంచెము దానికి అక్కడ మ్యానుఫ్యాక్చరింగ్ పైపులు చూస్తే చాలా స్పష్టంగా 16 ఎంఎం , దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. 10 కిలోమీటర్లు రేట్లు కూడా తయారు అయినాయి, రేట్లలో

వాళ్లు అయినప్పుడు ఎం.ఎల్.ఏ.కాని ప్రభుత్వం కాని ఇష్టప్రకారం మాట్లాడితే ప్రజలు అప్రిషియేట్ పరిస్థితిలా లేదు. అందుకని మీ తరుపున డిమాండ్ చేస్తున్నాను. Technical reasons estimated for the tender work and also a number of estimates prepared due to unknown variations from time to time... Whatever may be the reasons... మీరు చెబుతున్నారు లైన్ ఎస్టిమేట్ వున్నది. 935 కోట్ల రూపాయలు అది మీరు పెట్టింది. Sir, the Lr. No.CE/GLS/Camp-I, I dt. 1-1-2005. ఈ లెటర్లో మీరు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రిఫర్ చేశారు. కాబట్టి ఆఫైల్ కూడా పెట్టండి. Estimates for Rs.1366 crores for 1.36 lakh acres as mentioned by the Government in its note given in the Assembly on 8-3-2006. Sir, the estimate submitted by SE for 2.00 lakh acres is Rs.1344.50 crores. SE has uploaded this on the basis of estimates only and has openly admitted and appeared in the press. ఏది అయితే 1366 కోట్ల రూపాయలకు లక్షా 36 వేల ఎకరాలకు ఇక్కడ ప్రాసెస్ చేశారు? ఎప్పుడు ప్రాసెస్ చేశారు, ఎందుకు ప్రాసెస్‌చేయవలసి వచ్చింది. ఎవరు ప్రాసెస్ చేశారు. ఫైలు ఇక్కడ పెట్టమనండి, గుర్తు పెట్టుకోండి ఎదో ఫ్యాబ్రికేషన్‌లో ఒక ఫైల్ తీస్తే మొత్తం బయట పడతాయి . ఇన్‌వర్డు రిజిస్ట్రేషన్, ఔట్‌వర్డు రిజిస్ట్రేషన్ వుంది, ఆ రెండు కూడా వెరిఫై చేయవలసిన అవసరం వున్నది.

ను.1.40

ఈ ఫైల్స్ అన్నీ పెట్టమని డిమాండ్ చేస్తున్నాను. ఇంకొకప్రక్క చూస్తే, the estimate submitted by S.E. for 2 lakh acres is Rs.1344.50 crores. S.E. uploaded on the basis of the estimates only and has openly admitted and appeared in the press. ఆ కరస్పాండెన్స్ అంతా ఎప్పుడెప్పుడు చేశారో ఇవ్వాలి. The estimate for Rs.1757.18 crores for 2 lakh acres in the Annexure of this note, note of S.E. and enclosed booklet cost estimate. చాలా స్పష్టంగా రూ.1757 కోట్లకు అబ్‌స్ట్రాక్ట్ పెట్టారు. అది కూడా 2 లక్షల ఎకరాలకు రూ.1366 కోట్లు పెట్టారు తప్ప క్రొత్తగా మీరు ఏమీ పెట్టలేదు. ఆ ఫైల్ కూడా తీసుకురండి, డీటెయిల్డ్ ఎస్టిమేట్ పెట్టండి, అప్పుడు వాస్తవాలు వస్తాయి. ఇంటర్‌నెట్‌లో ఇవన్నీ పెట్టారు. ఇంటర్‌నెట్‌లో ఆడిట్ లాగ్ అనేది ఉంది. ఇ-ప్రొక్యూర్‌మెంట్‌కు ఆడిట్ లాగ్ ఉన్నది. దానికి 42సార్లు యాడ్‌చేశారు. అనేకమంది టెండర్‌లో, ఈ ఇ-ప్రొక్యూర్‌మెంట్‌లో లాగిన్ అయ్యారు. మామూలుగా ఎస్.ఇ.కి పాస్‌వర్డ్ ఉన్నది. ఈనాడు నేను గవర్నమెంట్‌ను డిమాండ్‌చేస్తున్నాను. ఆడిట్‌లాగ్ ఉన్నది.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల): అధ్యక్షా, ................(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను ఎవరి పేరు చెప్పటంలేదు. నెట్టెంపాడు ప్రాజెక్ట్ విషయమే చెప్పాను. అది ముఖ్యమంత్రిగారు ఆలోచించుకోవాలని చెప్పాను తప్ప మరొకటి కాదు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ సైట్‌కు ఆడిట్ లాగ్ ఉన్నది. దానిద్వారా ఎవరెవరు లాగాన్ అయ్యారో తెలుస్తుంది. ఎస్.ఇ., సి.ఇ., ఇ.ఎన్.సి.లకు పాస్‌వర్డ్‌లు ఉన్నాయి. ఆ సైట్‌లో ఎన్నిసార్లు లాగాన్ అయ్యారో ఆ రిపోర్ట్ కూడా పెట్టాలి. ఇంటర్నల్ బెంచ్ మార్క్ విషయానికి వస్తే value uploaded from time to time కూడా పెట్టమంటున్నాము. Technical bid submitted by participant contractors కూడా పెట్టాలి. ట్రాన్స్‌పరెన్సీ పెట్టామని అన్నారు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనే ఒక వినూత్నమైన కార్యక్రమమని మేము ఆనాడు ప్రవేశపెట్టాము. దానిని మీరు ఫాలో అవుతున్నామని చెబుతున్నారుగాని ఏ డాక్యుమెంట్‌ను మీరు ఇ-ప్రొక్యూర్‌మెంట్‌లో ఫైనలైజ్ చేయటంలేదు. అన్ని పేపర్స్ తెప్పించుకుని ఆఫీస్‌లలో కూర్చుని చేస్తున్నారు, ట్రాన్స్‌పరెన్సీ లోపించింది. మీరు చేసిన ప్రొసీజర్ కూడా క్రోనలాజికల్‌గా అయితే చెబుతున్నారుగాని ఎందుకు ఓపెన్‌నెస్, ట్రాన్స్‌పరెన్సీ లేవో చెప్పాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టర్స్ ఏవైతే ఫైనాన్షియల్ బిడ్స్ ఇచ్చారో అవి కూడా పెట్టమనండి. టెండర్స్ ఎవాల్యుయేషన్ రిపోర్ట్, టెక్నికల్ బిడ్, అదేవిధంగా కాంట్రాక్టర్స్ ఎవాల్యుయేషన్ ఏవిధంగా చేశారో అది కూడా పెట్టండి. Financial evaluation of bids report పెట్టండి. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఎప్పుడు ఇచ్చారు, మీవద్ద ఏమేమి ఎస్టిమేట్స్ ఉన్నాయి, దేనిని బేస్ చేసుకుని ఇచ్చారో పెట్టండి. హై పవర్ కమిటి ఉన్నది. ఆ కమిటివారు

ఎప్పుడు కూర్చున్నారు, ఎప్పుడు ఫైనలైజ్ చేశారు? ఆ రిపోర్ట్ కూడా పెట్టండి. అగ్రిమెంట్ కాపీస్ పెట్టండి. బ్యాంక్ గ్యారెంటీస్, మొబిలైజేషన్ అడ్వాన్సెస్ ఎప్పుడు ఇచ్చారో డీటెయిల్స్ పెట్టండి. Copy of the letter to the Hon'ble..........., 28-3-05లో ఎమ్.ఎల్.ఎ. పంపిన లెటర్‌పైన మీరు ఏమి చర్య తీసుకున్నారు? ఆ లెటర్ ఎక్కడ ఉందో కూడా చెకప్ చేయాలని కోరుతున్నాము. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌లో ప్రొసీజర్ ఫాలో అయ్యారా, లేదా? ఈరోజు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కోసం కన్‌సర్న్డ్ మినిస్టర్‌కు, ఫైనాన్స్‌కు లెటర్ పోలేదు. అది కూడా పెట్టాలని కోరుతున్నాను. ప్రీబిడ్ మీటింగ్ మినిట్స్ పెట్టాలని కోరుతున్నాను. మొదటినుండి చివరకు ఎమెండ్‌మెంట్స్ ఎప్పుడెప్పుడు తీసుకువచ్చారు, ఎవరి ప్రోద్బలంతో తీసుకువచ్చారో చెప్పండి.

17వ తేదీనాడు ఇంటర్‌నెట్‌లోని ఇ-ప్రొక్యూర్‌మెంట్ సైట్‌లో ఎందుకు లాగిన్ అయ్యారు? 42సార్లు అమండ్‌మెంట్ తీసుకువచ్చారు, 42 సార్లు ఎందుకు అమండ్‌మెంట్ తీసుకువచ్చారు? ఎందుకు తీసుకువచ్చారో టోటల్‌గా మీరు సభలో పెట్టండి. మేము రికార్డ్స్ పంపించాము. ప్రభుత్వాన్ని కూడా రికార్డ్స్ పెట్టమనండి. మీ సమక్షంలో పెట్టమన్నాము. మీ సమక్షంలో పెట్టినట్లయితే ఎవరు తప్పుచేశారు, ఎవరు ఒప్పుచేశారనే వాస్తవాలు బయటకువస్తాయి. దానిపైన అపోజిషన్ పార్టీస్ ఏమిచేయాలో అది చేస్తాం. ఈనాడు ఆల్ అపోజిషన్ పార్టీస్ వారము ఫైల్స్ పెట్టమని అడిగాము. ఎందుకు పెట్టలేదు? ఆనాడే ఫైల్స్‌పెడితే సమయం కలిసివచ్చేది. కావాలని కాలయాపనచేస్తున్నారు. మీరు తప్పుచేశారు కాబట్టి తప్పించుకోవటానికి ఫైల్స్ పెట్టటంలేదు. ఇప్పటికైనా రికార్డ్స్ అన్నీ పెట్టాలి. ఒకవేళ గవర్నమెంట్ అందుకు ముందుకురాకపోతే మీరు డైరెక్షన్ ఇవ్వండి. మీరు డైరెక్షన్ ఇచ్చి ఫైల్స్ మీ సమక్షంలో పెట్టించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, వారు పేరు చెప్పలేదు కాని నెట్టెంపాడు ప్రాజెక్ట్ నా ఏరియాలో, నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఉంది కాబట్టి ఆరోపణలు వచ్చినప్పుడు నేను చెప్పుకోవలసిన అవసరం ఉన్నది. కేసు బుక్ అయినదని చెబుతున్నారు. అక్కడ ఉన్నటువంటి కాంట్రాక్టర్ కాంట్రాక్టర్ పద్ధతిలోకాకుండా ఒక పెద్ద రాజకీయ నాయకుడు మాదిరిగా, రాష్ట్రాన్ని ఆయన ఏలుతున్నట్లుగా ప్రవర్తిస్తున్నాడు. అక్కడ రైతులతో సమావేశం ఏర్పాటుచేయకుండా, రైతుల భూములు నిర్ణయించకుండా, రైతుల కన్‌సెంట్ లేకుండా కాంట్రాక్టర్‌వద్ద ఉన్నవారు పనులు రాత్రికిరాత్రి మొదలుపెట్టటం జరిగింది. అందువలన అక్కడి రైతులు పనులన్నీ అడ్డుకున్నారు. దానితో రైతులపై దౌర్జన్యం చేశారు. చుట్టూ ఉన్నటువంటి రైతుల భూములలో ఇల్లీగల్‌గా ఇసుకను తీసుకెళ్లటం జరుగుతోంది. 400, 500 లోడ్స్ ఇసుకను టిప్పర్స్‌తో ఎత్తుకుపోవటం జరిగింది. ఆ సందర్భంలో చుట్టుపక్కల పొలాల రైతులు ఇసుకను తీసుకెళ్లినందుకు డబ్బులు అడగటానికి వెళ్లారు. మా పొలాలు, పంటలు, తోటలు అన్యాయంగా త్రవ్వి ఇసుకు తీసుకెళ్లారు కాబట్టి డబ్బు ఇవ్వండని అడగటానికి వెళ్లారు.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా,..................(అంతరాయం)

శ్రీమతి డి.కె. అరుణ: ఈ కేసు ఎందుకు వచ్చిందో చెప్పుకోవాలి కదా? కేసు ఏవిధంగా బుక్‌చేశారు, బుక్‌చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందనేది చెప్పుకోవాలి కదా?

ఛైర్మన్: ముగించండి.

శ్రీమతి డి.కె. అరుణ: నాకు క్లారిఫికేషన్ ఇచ్చుకునే టైమ్ కావాలి. అక్కడ ఉన్న రైతులు ఫోన్ చేశారు. అక్కడ ఉన్న రైతులు స్థానికంగా ఉన్నటువంటి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునికి చెప్పుకోవటం జరిగింది. నేను ఆ టైమ్‌లో అసెంబ్లీలో ఉన్నాను. లోకల్‌గా ఉన్నటువంటి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునివద్దకు వెళ్లి కొందరు మహిళలు, రైతులు చెప్పుకున్నారు. డబ్బులు అడిగితే ప్రొక్లెయినర్ క్రిందవేసి తొక్కుతామన్నారట. ఆ విషయం వారు అక్కడనుండి ఫోన్‌చేసి ఇక్కడ ఉన్నటువంటి మాజి ఎమ్.ఎల్.ఎ.కు చెప్పటం జరిగింది. వారు ఫోన్‌చేసి మీరు వచ్చింది పనిచేయటానికి, ఇక్కడ దౌర్జన్యం చేయటానికి కాదని మాట్లాడితే ఫోన్‌లో

మమ్మల్ని బెదిరించారు, మమ్మల్ని చంపుతామన్నారని కేసులు బుక్‌చేయటం జరిగింది. మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి తెలియచేయాలనుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, రూ.35 కోట్లు సర్. సి.బి.ఐ. ఎంక్వైరీ వేయించండి.

(అంతరాయం)

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, వారిలాగా ఎవరూ సబ్‌కాంట్రాక్ట్‌కు తీసుకోలేదు. జనార్ధనరెడ్డిగారి కొడుకు మధుకాన్ వారినుండి అక్కడ సబ్‌కాంట్రాక్ట్ తీసుకున్నాడు. మేము సబ్‌కాంట్రాక్ట్ తీసుకోలేదు. వారు కల్వకుర్తి ప్రాజెక్ట్‌లో మధుకాన్‌నుండి సబ్‌కాంట్రాక్ట్‌కు తీసుకున్నారు. మరలా ఆయన వేరేవారికి అమ్ముకోవటం జరిగిందని చెప్పటం జరిగింది. అక్కడ కాంట్రాక్టర్లను బెదిరించటం కాదు. నెట్టెంపాడు ప్రాజెక్ట్ కోసం మేము చాలా కష్టపడ్డాము. ఆ ప్రాజెక్ట్ సాధించుకోవటం వెనుక చాలా కృషి ఉంది.
మ.1.50

ఈ ముఖ్యమంత్రిగారు గతంలో సిఎల్‌పి లీడర్‌గా వున్నపుడు మా ప్రాంతానికి వచ్చి ఆ ప్రజలకు వాగ్దానం చేశారు. ఆ ప్రాజెక్టు కోసం హైదరాబాదు దాకా మేము పాద యాత్ర చేసిన సందర్భంలో ఆరోజు అప్పటి ముఖ్యమంత్రి గారు పాద యాత్రలు చేస్తే ఆరోగ్యానికి చాలా మంచిదని మాట్లాడారు. ఆరోజుకు మూడేళ్లు పూర్తయింది కాబట్టి ఈ ప్రాజెక్టును చేపట్టమని, ఎలక్షన్లలో వారిచ్చిన వాగ్దానం నెరవేర్చుకోమని మేము చెప్పడం జరిగింది. ఒక మహిళగా నేను కూడా ఆరోజు రెండు వందల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశాను. అప్పుడు పాదయాత్రలో పాల్గొన్న మా అందరి కాళ్లన్నీ వాచిపోయాయి. దానికి వారు పాదయాత్రలు ఆరోగ్యానికి మంచిదని మాట్లాడడం జరిగింది. కాబట్టి ఈరోజు వీళ్లు కేవలం ఆరోపణలు చేస్తే నేను వెనక్కి పోయేదాన్ని కాదు. ఆ కాంట్రాక్టర్ మీద తప్పకుండా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఆ కాంట్రాక్టర్ మీద ఎన్నో ఆరోపణలున్నాయి . వాటిని సంబంధిత మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాను, కావున ఆ కాంట్రాక్టర్ మీద తగిన చర్యలు తీసుకోవాలని నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి మరొకసారి తీసుకొస్తున్నాను. ఈరోజు వాళ్లు పేపర్లలో వార్తలు వ్రాయించి ఈ విధంగా ఆరోపణలు చేస్తూ మాట్లాడుతున్నారు . ఆ విధంగా మానోళ్లు నొక్కాలని చూస్తున్నారు. వారి ఆరోపణలకు నేను భయపడే ప్రసక్తే లేదు. వారుచెబుతున్న అవాస్తవాలకు నేను బెదిరేది లేదు. మాజీ మంత్రిగా ప్రస్తుత ఎం.ఎల్.ఏ గా వారి ప్రవర్తన ఏవిధంగా వున్నదో ఇక్కడున్న వారందరికీ చాలా చక్కగా తెలుసు. దాని గురించి నేను ఏమీ చెప్పనవసరం లేదు. కావుననేను కోరేదేమంటే పేపర్లలో వచ్చాయని ఆరోపణలు చేయడం తప్పని తెలియజేస్తున్నాను. ఈవిధమైన అవాస్తవమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని కూడా తెలియజేస్తున్నాను. మీరు ఏదైనా మాట్లాడాలనుకుంటే సబ్జెక్ట్ మీద మాట్లాడండి. అంతే తప్ప ఒక సబ్జెక్ట్ మీద మాట్లాడుతూ ఇంకొక సబ్జెక్ట్ కు వెళ్లిపోవడం మంచిది కాదు. దీని మీద మీకు డిబేట్ కావాలంటే చర్చ పెట్టించండి, మాట్లాడుతాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు వారి 9 సంవత్సరాల పరిపాలనా అనుభవంతో వాస్తవాలను మాట్లాడుతారని అనుకున్నాను. కాని వారు వాస్తవాలు వక్రీకరించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం? ఎక్కడైతే హైట్ పెరిగిందో దాని వల్ల పైపు మందం పెరిగే అవకాశం వుంది. ఆవిధంగా పైపు మందం పెరగడం వల్ల అంచనా వ్యయం కూడా పెరిగింది. కొన్ని ప్రాంతాలలో 16 ఎంఎం నుంచి 18 ఎంఎం వరకు మందం పెరిగింది. కొన్ని ప్రాంతాలలో 20 ఎంఎం వరకు, మరికొన్ని ప్రాంతాలలో 22 ఎంఎం వరకు పెరిగిందని నేను కొన్ని వాస్తవాలు చెబుతూ మాట్లాడితే గౌరవ ప్రతిపక్ష నాయకులు స్టీలు మందం 16 ఎంఎం మాత్రమే వుందని, వాస్తవాలు వక్రీకరించి మాట్లాడడం జరిగింది. 16 ఎంఎం అని వారు ఏదైతే కోట్ చేశారో అది ఏ ప్రాంతమో, దాన్ని మీరు పరిశీలించాలని మనవి చేస్తున్నా ను. గోదావరి పరివాహక ప్రాంతానికి సంబంధించి మేడారం ట్యాంకు వరకు అక్కడ 16ఎంఎం మందం , మేడారం ట్యాంకు నుంచి గంగాధర వరకు ఎత్తు పెరగడం వల్ల 16 ఎంఎం నుంచి 18

ఎంఎం, 20 ఎంఎం, 22 ఎంఎం వరకు పెరిగే అవకాశం వున్న విషయాన్ని మీరు పరిశీలించాలి. వాస్తవం ఈవిధంగా వుంటే వాస్తవాలను వక్రీకరించే విధంగా వారు మాట్లాడడం సమంజసం కాదు. మీరు కావాలంటే దాన్ని పరిశీలించండి. 1.36 లక్షల నుంచి రెండు లక్షల ఎకరాలకు పెరగడంతో స్టీలు ఇన్వాల్వ్‌మెంటు కూడా పెరగడం వల్ల లెంగ్త్‌లో దాదాపు 40వేల మెట్రిక్ టన్నుల నుంచి 50వేల మెట్రిక్ టన్నుల వరకు స్టీల్ ఇన్వాల్వ్‌మెంటు పెరగడం వల్ల ప్రాజెక్టు వ్యయం పెరిగింది. కావున వాస్తవాలను వక్రీకరించి మాట్లాడడం ప్రతిపక్ష నాయకులకు సమంజసం కాదని మనవి చేస్తున్నా ను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు పోడియం వద్దకు వచ్చి తమ సభ్యునికి ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఛైర్మన్‌తో వాగ్వాదానికి దిగారు. )

ఈవిధంగా తప్పుడు రికార్డులు సృష్టించుకుని సభను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం దురదృష్టకరం, ఇప్పటికైనా వారు మాట్లాడిన మాటలను సరిచేసుకోవాలని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, ఇది చాలా బాధాకరం . ఈరోజు మీరు ఛైర్‌లో కూర్చున్నపుడు ఈవిధంగా జరిగింది. మొన్న అక్కడ స్పీకర్‌గారు కూర్చున్నపుడు అరుణగారు నాగురించి మాట్లాడితే నేను పర్సనల్‌గా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేదానికి అవకాశం ఇవ్వమని కోరడం జరిగింది. కాని ఆయన నాకు అవకాశం ఇవ్వలేదు. మళ్లీ ఈరోజు కూడా అరుణగారు ఆరోపణలు చేస్తున్నారు. అందుకు నాకు పర్సనల్‌గా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఛైర్ ఎందుకు ఈవిధంగా పక్షపాతంతో ఎందుకు వ్యవహరిస్తున్నది సార్?

ఛైర్మన్ : అలాంటిదేమీ లేదు. మీరు అడగలేదు. కాని జీవన్‌రెడ్డిగారు ముందుగా అడిగారు, కాబట్టి వారికి ఇచ్చిన తర్వాత ఇప్పుడు మీరు అడుగుతున్నారు కాబట్టి మీకు అవకాశం ఇస్తున్నాను.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, నాకు మాట్లాడే హక్కు లేదా? నేను మెంబర్‌గా ఎలెక్ట్ కాలేదా? దయచేసి స్పీకర్‌గారు ఇకముందైనా మాలాంటివారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. సార్, నామీద ఆరోపణలు చేయడానికి ఆమె నోటీసు ఇవ్వలేదు నాకు, పోనీ మీకేమైనా నోటీసు ఇచ్చిందా సార్? నేను గాని, మా లీడర్‌గాని ఆమె పేరు తీసుకుని మాట్లాడలేదు. సార్, నేను స్పష్టంగా ఒకటే చెప్పదలుచుకున్నాను. ఆ కాంట్రాక్టర్స్‌కు సంబంధించినంత వరకు వారి సమస్యల గురించి జిల్లా కలెక్టర్‌కు ఒక పిటిషన్ ఇస్తే, దాని మీద ఎండార్స్ చేయడానికిజిల్లా కలెక్టర్ భయపడతారా సార్? రాష్ట్రంలో కలెక్టర్లు ఇంత దీన స్థితిలో వున్నారంటే ఈరాష్ట్రం ఎట్లా నడుస్తోందో అర్థం చేసుకోండి సార్. ఈరోజు వారు క్లియర్‌గా చెప్పడం జరిగింది. మేము అనగా క్రాంతి కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనే మేము నెట్టెంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన ప్యాకేజీ-101 లో సంగాల రిజర్వాయర్ మీద పనులు చేయుచున్నాము. మేము ఇప్పటి వరకు పి.సి. 200 మిషన్స్, పి.సి. 300 మిషన్స్ మరియు టిప్పర్స్ , ఇతర యంత్ర సామగ్రి వున్నాయి. వారు వచ్చి వాటి పని ఆపుజేశారు. పని చేస్తే వీళ్లు మా తలలు నరికేస్తామని బెదిరిస్తున్నారు. ఇక్కడ మాకు పని చేయవద్దని బెదిరిస్తున్నారు. అందుకోసం ఎవరూ ఇక్కడ మాకు పనులు ఇవ్వమని చెబుతున్నారు. అందువల్ల మేము పని మానుకోవలసి వస్తోంది అని చెప్పుకుంటూ ఒక పిటిషన్ తయారు చేసుకొని కలెక్టర్‌గారి దగ్గరకు పోతే ఆయన ఆ పిటిషన్ తీసుకోలేదు సార్. డిఆర్‌ఓ దగ్గరకు పంపించారు. డిఆర్‌ఓ కూడా వాళ్ల పిటిషన్ మీద డి ఆర్ ఒ ఏ చర్యా తీసుకోకపోతే ఎస్‌పి దగ్గరికి పోతే ఎస్‌పి చేశాడు . సార్, నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఎక్కడ కూడా నాకొడుకు సబ్ కాంట్రాక్టర్‌గా లేడు. ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడా సబ్ కాంట్రాక్ట్ పనులు చేయడం లేదు. రెండో విషయం – ఇక్కడ వున్న ఎంఎల్‌ఏ లలో చాలా మంది సబ్‌కాంట్రాక్టర్లుగా కాదు కాంట్రాక్టర్సుగానే వున్నారు. ఎంఎల్‌ఏ లైన కాంట్రాక్టర్సు అయితే ఒకటిన్నర శాతం, ఎంఎల్‌ఏ లు కాని కాంట్రాక్టర్స్ అయితే వీళ్లకు మూడు శాతం ఇవ్వాలి. దాంతో వీళ్లకు రూ. 35 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసింది సార్ ఈమె.

ఈమె ఈ విధంగా డిమాండ్ చేస్తూ నామీద ఆరోపణలు చేయడమేమిటి సార్?ఈమె ఈ విధంగా డిమాండ్ చేస్తున్నదని చెబితే ఇది ఆమె మీద చేస్తున్న ఆరోపణగా కనబడుతోందా సార్?

కె. రోశయ్య : అధ్యక్షా, సోదరీమణి మాట్లాడుతున్నపుడు జనార్థన్ రెడ్డిగారికుమారుడు కాంట్రాక్ట్ చేస్తున్నాడని అన్న మాట నేను కూడా విన్నాను. అయితే నావరకు నేను అనుకున్నాను జనార్థన్‌రెడ్డిగారంటే నాగం జనార్థన్ రెడ్డి గారా మరొక జనార్థన్ రెడ్డి గారా అన్నది అర్థం కాలా.వారు చెప్పింది బహుశామరొక జనార్థన్‌రెడ్డిగారని అనుకున్నాను.

మ.2.00

అధ్యక్షా, వారి మాటలకు సంబంధించి తమరు రికార్డులు చూడండి. మావాళ్లు మాట్లాడుతుంటే కూర్చోమన్నాం, మర్యాదగా నడుచుకుందామని చెప్పాం . మీరు కూడా మర్యాదగా ఉండాలి కదా ! జనార్థన్‌రెడ్డిగారు మాట్లాడుతున్నపుడు మేమేమైనా అడ్డొచ్చామా? బహుశా వారిని ఉద్దేశించే ఆ సంభాషణ చేశారనే భావన కలిగితే తప్పనిసరిగా తమరి పర్మిషన్ తీసుకుని ఎక్స్ప్లనేషన్ చెప్పుకోవడానికి ఆస్కారం వుంది. అది గౌరవపూర్వకంగా వుండాలి. తమరి అనుమతితో జీవన్‌రెడ్డిగారు రెండు మాటలు మాట్లాడే తరుణంలో మీరు వెయిట్ చేసి మీరు అవకాశం తీసుకుని మాట్లాడడం సబబుగా గౌరవ పూర్వకంగా వుంటుంది. ఆవిధంగా మాట్లాడే హక్కు మీకుంటుంది, అంతేగాని మీరు దౌర్జన్యంగా పోడియం ముందుకు వచ్చి ఛైర్‌ను ఏదో రకంగా మాట్లాడడం భావ్యం కాదు. మావైపు నుంచి మామిత్రులు లేచి మాట్లాడినపుడు ప్రతిపక్ష నాయకులకు ఏమి చెప్పారో మీరు కూడా ఆలోచించండి. ఇది మీ గౌరవాన్ని గాని, సభ గౌరవాన్ని గాని పెంచుతుందేమో ఆలోచించండి(ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) .

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m., on 20th March, 2006

(Then the House was adjourned at 2.01 p.m., to meet again at 8.30 a.m., Monday, the 20th March, 2006)

************